ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

3-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 334, పేజీలు : 10+4 వెల : 6.50


ఆకాశంలో ఢీకొన్న హెలికాప్టర్లు, ముగ్గురు మృతి 5లో

11 రాష్ట్రాల్లో పర్యటనకు వస్తున్న అమిత్‌షా 7లో



## పెద్ద నోట్ల రద్దుపై సుప్రీం వి'భిన్న' తీర్పు

# సబబే.. కాదు!

### బెంచిలోని నలుగురు జడ్జిలు సమర్థించగా, సరికాదన్న ఒక్కరు



### నిర్ణయంలో చట్టపరమైన, రాజ్యాంగ పరమైన లోపాల్లేవు: ధర్మాసనం

### ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ దాఖలైన 58 పిటిషన్లు

### గెజిట్ నోటిఫికేషన్‌తో నోట్ల రద్దు న్యాయం కాదన్న జస్టిస్ నాగరత్న

**న్యూఢిల్లీ, జనవరి 2:** 2016 నవంబరు 8న పెద్దనోట్లను రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ నిర్ణయం చెల్లుతుందని ఐదుగురుసభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సోమవారం ప్రకటించింది. ఇక ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనంలో నలుగురు న్యాయమూర్తులు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తే బెంచ్‌పై ఏకైక మహిళా న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న విభేదించారు. డీమోనిటైజేషన్ నిర్ణయంలో ఎలాంటి చట్టపరమైన, రాజ్యాంగ పరమైన లోపాలు లేవని ధర్మాసనం పేర్కొంది. కాకపోతే రద్దయిన రూ.500, రూ.1000 నోట్లు మార్పిడి చేసుకునేందుకు కల్పించిన 53 రోజుల విండో సహేతుకంగా లేదని సుప్రీంకోర్టు పేర్కొంది.

1978 డీమోనిటైజేషన్ సమయంలో రద్దు చేసిన నోట్ల మార్పిడికి 3 రోజుల సమయం ఇచ్చిన, దాన్ని మరో 5 ≫2



# భారత్ కోసమే బిఆర్ఎస్

## రైతులకు ఉచిత విద్యుత్, దేశమంతా దళిత బంధు

### అధికారంలోకి వస్తే రెండేళ్లలో వెలుగు, జిలుగుల భారత్

### సంక్రాంతి తర్వాత పార్టీ శిక్షణా తరగతులు

### త్వరలో బిఆర్ఎస్‌లోకి ఎపి నుంచి సిట్టింగ్‌ల రాక

### విశాఖ ఉక్కును కేంద్రం అమ్మితే బిఆర్ఎస్ తిరిగి తీసుకొస్తుంది

### పార్టీలో చేరిన కిశోర్‌బాబు, చంద్రశేఖర్, పార్థసారధి

### ఎపి నేతలకు దిశా నిర్దేశం చేసిన సిఎం కెసిఆర్

> బిఆర్ఎస్ ఒక భాషకో, ప్రాంతానికో, వ్యక్తికో కాదు. ఇది ఒక యజ్ఞం. కష్టాలు,నష్టాలు రావచ్చు. ఏ గొప్ప పని ప్రారంభించినా అవహేళనలు ఎదురవుతాయి. మనంమొదలుపెట్టిన తర్వాత హేళన చేయడం ప్రారంభిస్తారు. ఆ తర్వాత మన మీద దాడి చేస్తారు. చివరకు మనకు విజయం చేకూరుతుంది. సంక్రాంతి పండుగ మరుసటి రోజు నుంచి పార్టీ కార్యకలాపాలను విస్తృతి చేస్తాం.
> - సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి2:** బిఆర్ఎస్ అంటే తమాషా కోసమో,దేశంలో ఒక మూల కోసమో,ఒక రాష్ట్రం కోసమో కాదని, బిఆర్ఎస్ ఈజ్ ఫర్ ఇండియా అని ఆ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు స్పష్టం చేశారు. కచ్చితంగా లక్ష కి.మీ. ప్రయాణమైనా తొలి అడుగుతోనే ప్రారంభమవుతుందని, లక్ష్య శుద్ధి, సంకల్ప శుద్ధి ఉంటే సాధించలేనిదంటూ ఏమీ ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలో మానవ జీవితంలో అనేక పర్యాయాలు ఆ ఆవిషయాలు రుజువయ్యాయని వెల్లడించారు. సోమవారం సాయంత్రం ఏపికి చెందిన మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు,మాజీ ఐఎఎస్ తోట చంద్రశేఖర్, మాజీ ఐఆర్ఎస్ చింతల పార్థసారథితో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా సిఎం కెసిఆర్ ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపిపై తీవ్రమైన విమర్శలు సంధించారు. ఇదే సమయంలో ఎపి రాజకీయాలపై ప్రస్తావన చేశారు. మీది ప్రైవేటైజేషన్ విధానమైతే, మాది నేషనలైజేషన్ విధానమని అంటూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేస్తే తాము అధికారంలోకి వచ్చాక మళ్లీ ≫2



తోట చంద్రశేఖర్‌ను బిఆర్ఎస్‌లోకి స్వాగతిస్తున్న సిఎం కెసిఆర్

## పార్టీ ఎపి సారధి తోట చంద్ర శేఖర్

### కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా సంప్రదిస్తున్నారు: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్‌ను నియమిస్తూ బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటన చేశారు. రావెల కిశోర్ జాతీయ స్థాయిలో పని చేయాల్సిన వ్యక్తి అని తెలిపారు. పార్థసారథి సేవలు కూడా ఉపయోగించుకుంటామని తెలిపారు. బిఆర్ఎస్ విస్తరణకోసం మంచి వజ్రాలు దొరికాయని భావిస్తున్నామని, వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంచి పనిని చేసుకుంటున్నామని తెలి ≫2

# దొంగదారిలో నిధులు బదలీ!

### ప్రజాస్వామ్యమా? ఎక్కడున్నావ్! : రేవంత్

### రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతల ఆందోళన

### సర్పంచ్‌లకు మద్దతుగా కదలిన కాంగ్రెస్

### గాంధీ భవన్ వద్ద ఉద్రిక్తత



**హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 12,700 గ్రామపంచాయతీలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగదారిలో ఇతర శాఖలకు బదిలీ చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో ఇందిరాపార్కు ఉద్రిక్తతలకు దారి తీసింది. ఛలో ఇందిరాపార్కుకు పోలీసులు అనుమతి లేకపోవడంతో కాంగ్రెస్ నేతలను పోలీసులకు ఎక్కడికక్కడే హౌజ్ అరెస్టులు చేశారు. తెల్లవారు జామునుంచే పోలీసులు కాంగ్రెస్ నేతల ఇండ్ల వద్ద మోహరించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలను హౌజ్ అరెస్టులుచేశారు. బయటకు రాకుండా అడ్డుకున్నారు. టిపిసిసి అధ్యక్షులు తన నివాసం నుంచి ధర్నాలో పాల్గొనేందుకు ఇందిరాపార్కు బయలుదేరేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి బొల్లారం పోలీసు స్టేషన్‌కు తరలించారు. చాలా మంది కాంగ్రెస్ నేతను అరెస్టు చేశారు. తనను ఎందుకు అరెస్టు చేస్తున్నారని, తన నియోజకవర్గంలో తిరగవద్దా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఇంట్లో నుంచి బయటకు రావడానికి అనుమతి కావాలా అంటూ ప్రశ్నించారు. తన ఇంటికి వచ్చి అడ్డుకోవడం ఏమిటన్నారు. రాష్ట్రంలో నిరసన తెలిపే హక్కు లేదా అంటూ నిలదీశారు. ధర్నాచౌక్ వద్ద ఆందోళన చేస్తే అరెస్టు చేయడం పోలీసు డ్యూటీ కాని, ఇక్కడ నుంచి అక్కడి పోవడానికి ఎందుకు నిబంధనలు అంటూ ప్రశ్నించారు. తాను ఎటువెళ్లినా పోలీసులకు చెప్పి వెళ్లాల అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.

సర్పంచులకు తెలియకుండా రూ.35వేల కోట్లు దారి మళ్లించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎనిమిది సంవత్సరాలు పూర్తయినా అమరవీరుల స్థూపం పూర్తికాలేదన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌ల దుస్థితికి ప్రభుత్వం కారణం అన్నారు.

ఇంటిని, ముఖ్యనాయకుల ఇళ్ల ముందు ≫2



సోమవారం గాంధీభవన్‌వద్ద ఆందోళనల దృశ్యం



సోమవారం అధికారులతో సమీక్ష సమావేశంలో మంత్రి కెటిఆర్

### తెలంగాణకు ఇప్పటిదాకా పెట్టుబడులు

# 3.30 లక్షల కోట్ల డాలర్లు

### ఎనిమిదేళ్లలో 22.5 లక్షల ఉద్యోగాల కల్పన: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి గత ఎనిమిది సంవత్సరాల నుంచి పెట్టుబడులు తీసుకురావడంలో తమ ప్రభుత్వం ఘన విజయాన్ని సాధించిందని ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్లవాత్మక విధానాలు, పారదర్శకత పాలనతో పాటు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా కార్యరూపం దాల్చిన టిఎస్ఐపాస్‌తో పాటు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చినట్లు ప్రకటించారు. ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులతోపాటు భవిష్యత్తులో రానున్న పెట్టుబడులపై మంత్రి పరిశ్రమలు, ఐటి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

2014 నుంచి గత నెల నవంబరు వరకు దాదాపు 3.30లక్షల కోట్లరూపాయల విలువైన పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చినట్లు తెలిపారు. ఈ వివరాలు కేవలం టిఎస్ఐపాస్, ఐటి-ఐటి అనుబంధ రంగాల్లో వచ్చి పెట్టుబడుల వివరాలు మాత్రమే అన్నారు. మైనింగ్,రియల్ఎస్టేట్, లాజిస్టిక్, ఆతిథ్య రంగంతో పాటు ఇతర రంగాలలోకి వచ్చిన పెట్టుబడులన్నింటికి కలిపితే ఈ ≫2

## సిట్ మెమోను కొట్టివేసిన హైకోర్టు

### ఎమ్మెల్యేలకు ఎరకేసులో సర్కారుకు షాక్

### నలుగురి విచారణపై స్టే పొడిగింపు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఎంఎల్ఎలకు ఎర కేసులో సర్కారుకు మరోసారి షాక్ తగిలింది. ఈ కేసులో ఇప్పటికే సిట్ విచారణను కొట్టివేసి సిబిఐకి అప్పగించిన హైకోర్టు తాజాగా సోమవారం నాడు బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్ సహా మరో ముగ్గురిని నిందితులుగా చేరుస్తూ సిట్ దాఖలు చేసిన మెమోను కొట్టివేసింది. ఈ కేసులో ఇంతకు ముందు ఎసిబి కోర్టు ప్రకటించిన నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించడంతో పాటు సిట్‌కు మొట్టికాయలువేసింది. ఫాంహౌస్ కుట్రకేసుగా పిలవబడుతున్న ఎంఎల్ఎల కొనుగోలు ≫7



మైరాన్ మోహిత్

## రాజధానిలో మళ్లీ డ్రగ్స్ కలకలం

### టాలీవుడ్ హీరోయిన్ నేహా దేశ్‌పాండే భర్త మైరాన్ మోహిత్, రోడ్ కాంట్రాక్టర్ కృష్ణ కిశోర్ రెడ్డి అరెస్టు

### బడా డ్రగ్స్ స్మగ్లర్ ఎడ్విన్ సహా అనేక మంది స్మగ్లర్లతో లింకులు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోమారు డ్రగ్స్ హంగామా వెలుగు చూసింది. టాలీవుడ్ హీరోయిన్ నేహా దేశ్‌పాండే భర్త మైరాన్ మోహిత్ (30)తో పాటు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రోడ్ కాంట్రాక్టర్ కృష్ణ కిశోర్ రెడ్డి (59)ను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, రాంగోపాల్‌పేట్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా మోహిత్ వద్ద ఒక గ్రాము కొకైన్, కృష్ణ కిశోర్ రెడ్డి వద్ద రెండు గ్రాముల కొకైన్ లభ్యమయ్యింది. కాగా మోహిత్, కృష్ణ కిశోర్ రెడ్డికి ఇటీవల హైదరాబాద్ పోలీసులకు పట్టుబడి పిడి కింద చంచల్‌గూడ జైల్లో మగ్గుతున్న గోవాకు చెందిన బడా డ్రగ్స్ స్మగ్లర్ ఎడ్విన్‌తో పాటు అనేక మంది స్మగ్లర్లతో సంబంధాలు వున్నట్లు తేలింది. పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులు వేరు వేరు చోట్ల దాడుల్లో దొరికిపోయారు. మొదటి ఘటనలో కొండాపూర్‌లోని ఓ బడా విల్లాలో నివసించే మైరాన్ మోహిత్ ప్రముఖ డిజేగా, ఇంటర్నేషనల్ ఈవెంట్ మేనేజర్‌గా గుర్తింపు పొందాడు. దేశ వ్యాప్తంగా అనేకచోట్ల డిజే పార్టీలు, ఈవెంట్లు నిర్వహించిన మైరాన్‌కు అనేక మంది అభిమానులు కూడా వున్నారు. 2014లో ఇతను 'ది అన్‌స్క్రిప్టెడ్' అనేసంస్థ పేరిట సొంతంగా ఒక డిజే కంపెనీని స్థాపించి డిజే కార్యక్రమాలను నిర్వహించసాగాడు. తన కంపెనీలో అంతర్జాతీయంగా పేరొందిన డిజే ప్లేయర్లను వుండేలా చేసుకుని కార్యక్రమాలను నిర్వహించేవాడు. ఈ క్రమంలో ముంబాయి, హైదరాబాద్, బెంగళూరులు, గోవాలలో ప్రత్యేకంగా డిజేలు నిర్వహించేవాడు. అక్కడి పబ్‌లతో పాటు ప్రత్యేక పార్టీల సందర్భంగా తన పాట కచ్చేరీలను నిర్వహించేవాడు. ఈ క్రమంలో ఇతనికి గోవాతో పాటు ఇతర ప్రాంతాలలో అనేక మంది పబ్‌లు, క్లబ్బుల నిర్వాహకులతో పరిచయం ఏర్పడింది.

ఇదే సమయంలో ఎడ్విన్ సహా 50 మందికి పైగా డ్రగ్స్ స్మగ్లర్లతో పరిచయం ఏర్పడి తరచూ మాదకద్రవ్యాల కొనడం మొదలయ్యింది. ఈ క్రమంలోనే మోహిత్ మాదకద్రవ్యాలకు బానిసగా మారాడు. కొకైన్ సహా పలురకాల మాదకద్రవ్యాలను కొంటూ వాడసాగాడు. టాలీవుడ్ హీరోయిన్ నేహా దేశ్‌పాండేను వివాహంచేసుకున్న మోహిత్ ముంబాయి కేంద్రంగా తన డ్రగ్స్ దందాను సాగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ స్మగ్లింగ్‌లో భాగంగా ఇతను సినీ వర్గాలతో పాటు వ్యాపార వేత్తలతోనూ సంబంధాలు కలిగివున్నట్లు ≫2

## ఉపాధ్యాయులకు నెలాఖరులో పదోన్నతులు

### వేసవి సెలవుల్లో బదలీలు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు జనవరి నెలాఖరులో పదోన్నతులు ఇవ్వనున్నారు. ప్రస్తుతం పదోన్నతులు ఇచ్చి.. వారిని ఎక్కడి వారిని అక్కడే యధావిధిగా కొనసాగించి.. వేసవి సెలవుల్లో వారికి బదలీలు చేపట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం నెలాఖరులో ఇచ్చే పదోన్నతులు పేపర్ పదోన్నతులుగా కొనసాగనున్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రకటన సంక్రాంతి తరువాత వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ సోమవారం ఒక ప్రధాన ఉపాధ్యాయ సంఘం నేతలు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలపడానికి వెళ్లగా.. మీకే శుభాకాంక్షలు.. శుభవార్త అంటూ పదోన్నతులు ఇవ్వనున్నట్టు ఉపాధ్యాయ సంఘం నేతలతో చెప్పారు.

అలాగే కొద్దిరోజులక్రితం మరొక ప్రధాన ఉపాధ్యాయ సంఘం నేతలు విద్యా శాఖ కార్యదర్శిని కలిసిన సందర్భంలో కూడా ఇదే విధంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వనున్నామని చెప్పగా.. ఎలా ఇస్తారు మేడమని ఉపాధ్యాయ సంఘం నేతలు ప్రశ్నించగా.. ప్రస్తుతానికి యాజమాన్యాల వారీగా పదోన్నతులను ఇచ్చివారిని ప్రస్తుతం వారు ఎక్కడ విధులు నిర్వహి ≫7



సోమవారం రాష్ట్రపతిభవన్‌లో జరిగిన 'వీర్‌నారి' కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# సబబే.. కాదు!

>> రోజులకు పెంచినట్లు పేర్కొంది. నోట్ల రద్దును సవాలు చేస్తూ 58 వ్యాజ్యాలు దాఖలు కావడం విశేషం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదంటూ దీన్ని కొట్టివేయాలని పిటిషనర్లు కోరారు. ఇది జరిగిపోయిన నిర్ణయం కనుక, ఈ విషయంలో స్పష్టమైన ఉపశమనం ఇవ్వలేనప్పుడు కోర్టు ఈ వ్యవహారంపై నిర్ణయం తీసుకోరాదని ప్రభుత్వం వాదించింది. గడియారాన్ని వెనక్కి తిప్పడం లేదా పగలగొట్టిన గుడ్డును తిరిగి పూర్వపు స్థితికి తీసుకురావడంలా ఉందని పేర్కొంది. జస్టిస్ ఎస్ ఏ నజీర్ అధ్యక్షతలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం డిసెంబరు 7న వాదనలు పూర్తి చేయగా, శీతాకాల సెలవు విరామం తర్వాత తీర్పు ప్రకటించింది. విమర్శకులు డీమోనిటైజేషన్ 'పెద్దగా సక్సెస్ కాలేదని పేర్కొంటారు. కానీ ఇది చక్కని నిర్ణయమని, నల్లధనం, ఉగ్రవాదులకు నిధులుఅందడం, నల్లధనం, పన్నుల ఎగవేతను నిరోధించడం ఈ నిర్ణయం వెనుక ప్రధానలక్ష్యాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వం నల్లధనాన్ని నియంత్రించేందుకు ప్రత్యామ్నాయాలను పరిశీలించలేదని కేంద్ర మాజీ ఆర్థికమంత్రి చిదంబరం పేర్కొన్నారు. ఆర్థిక విధానపరమైన నిర్ణయాలపై న్యాయవ్యవస్థ సమీక్షను అమలు చేయరాదన్న అభిప్రాయాన్ని ఆర్‌బిఐ తరపు న్యాయవాది కోర్టు ముందు వాదనలు వినిపించారు.

దీనికి కోర్టు స్పందిస్తూ, ఆర్థిక నిర్ణయం అని చెప్పి న్యాయవ్యవస్థ తన చేతులు కట్టుకుని కూర్చోదన్నారు. పార్లమెంటులో ప్లీనరీ బిల్లు ఆమోదించిన తర్వాత చేయాల్సిందిపోయి ఒక గజిట్‌నోటిఫికేషన్‌తో పెద్దనోట్లరద్దును అమలుకు తెచ్చారని జస్టిస్ నాగరత్న పేర్కొ న్నారు. 86శాతం చెలామణిలో ఉన్న కరెన్సీనోట్లు 500, వెయ్యిరూపాయల నోట్లను రద్దుచేయడం విచక్షణతో కూడినదని భావించలేదన్నారు. దీనివల్ల సామాజిక ఆర్థిక పరంగా కొన్ని వర్గాలకు తీరని విఘాతం కలిగిందని ఆమె వాదించారు. ఇక నలుగురు న్యాయమూర్తులు తరఫున జస్టిస్ బిఆర్‌గవాయి తీర్పుచదివారు. బెంచ్‌పై ఇతర న్యాయ మూర్తులు ఎస్ అబ్దుల్ నజీర్, ఎ.ఎస్. బోపన్న, వి.రామసుబ్రమణ్యన్ ఉన్నారు. ఆర్థిక విధివిధానాలపై న్యాయ పరంగా పరిమితమైన సమీక్ష మాత్రమే ఉంటుందని చెప్పారు. నిపుణుల అభిప్రాయాలను కొట్టివేయలేమని, రికార్డులప్రకారంచూస్తే ఎలాంటి తప్పులు లోపాలు కనిపించడంలేదని, ఆర్‌బిఐ ఆరునెలలుముందే సంప్రదించిన తర్వాతమాత్రమే నిర్ణయం ప్రకటించారని ధర్మాసనం వాదించింది. ఆర్‌బిఐ చట్టంప్రకారం ప్రభుత్వానికి అన్ని సిరీస్‌ల నోట్లు రద్దుచేసే అధికారం లేదని, కేవలం ఒకసిరీస్‌ను రద్దుచేసేందుకు మాత్రమే కాదని బెంచ్ వెల్లడించింది. అయితే ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ విడుదలచేసిన తర్వాత మాత్రమే 2016లో పెద్దనోట్లరద్దుచేసిందన్నారు. ఆర్థిక విధివిధానాల్లో కోర్టు పరిధి పరిమితమే అయినప్పటికీ ఈ విధానం సవ్యంగా వెళుతుందా లేదా అనేది పరిశీలించే బాధ్యత న్యాయవ్యవస్థదేనని జస్టిస్ నాగరత్న అన్నారు. ప్రభుత్వంనుంచి కాకుండా ఆర్‌బిఐ సెంట్రల్‌బోర్డునుంచి ఈ పెద్దనోట్ల రద్దుప్రతిపాదన అమలురావాలని ఆమె సూచించారు. పార్లమెంటులో బిల్లు ఆమోదం లేకుండానోట్ల రద్దు ఎలా చేస్తారని, పార్లమెంటు అంటేనే ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమని జస్టిస్ నాగరత్న అన్నారు. పెద్దనోట్లరద్దులో కేంద్ర బ్యాంకు స్వతంత్ర విధానంతో లేదని ఆమె పేర్కొన్నారు. 86శాతం చెలామణిలో ఉన్న నోట్లను రద్దుచేయడంవల్ల ఆర్థిక సంక్షోభాన్ని తీసుకువచ్చిందని, నోట్ల కొరత తీవ్రంగా ఎదురయింద న్నారు. ఆర్‌బిఐ చట్టం కూడా ,చెలామణిలోని అన్నిసిరీస్‌ల నోట్లను రద్దుచేయవచ్చని ఎక్కడా చెప్పలేదన్నారు. అయితే పెద్దనోట్ల రద్దును తాము ప్రశ్నించడంలేదని, అందుకు చేపట్టిన విధానమే లోపభూయిష్టంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

# భారత్ కోసమే బిఆర్‌ఎస్

>> నేషనలైజ్ చేసి ప్రజలకు అందిస్తామన్నారు. బిఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే రెండేళ్లలో 24గంటల విద్యుత్‌ను ఇచ్చి వెలుగు జిలుగుల భారత్ చేస్తామన్నారు. దేశమంతా రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని, బిఆర్‌ఎస్ అధికార మిస్తే దేశ మంతా దళిత బంధు అమలు చేస్తామని పేర్కొన్నారు,, దేశం మొత్తం రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం అసాధ్యమేమీ కాదని, 1.45లక్షల కోట్లతో దేశమంతా రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వొచ్చని తెలిపారు. దేశంలో ఏటా 25లక్షల మందికి చొప్పున దళితబంధు ఇస్తామని, దేశంలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే నిలిపివేస్తామని, మోడీకి ఈ వేదిక మీద నుంచి చెప్తున్నా, విశాఖ ఉక్కును మోడీ అమ్మినా మళ్లీ బిఆర్‌ఎస్ తిరిగి తీసుకుంటుందని,పబ్లిక్ సెక్టార్‌లో పెట్టుకుంటామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

బిఆర్‌ఎస్ ఒక భాషకో,ప్రాంతానికో వ్యక్తికో కాదని, ఇది ఒక యజ్ఞమని,కష్టాలు,నష్టాలు రావచ్చని, ఏ గొప్ప పని ప్రారంభించినా అవహేళనలు ఎదురవుతాయని, మనం ప్రారంభించిన తర్వాత హేళన చేయడం ప్రారంభిస్తారని ఆ తర్వాత మన మీద దాడి చేస్తారని,చివరకు మనకు విజయం చేకూరుతుందన్నారు. మనకు భవిష్యత్తులో శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని, ఎందుకు బిఆర్‌ఎస్ అనేది లెక్చరర్లు చెబుతారన్నారు. సంక్రాంతి పండుగ మరుసటి రోజు నుంచి పార్టీ కార్యకలాపాలను విస్తృతి చేస్తామన్నారు. ఏపీ నుంచి వచ్చిన నేతలందరికీ స్వాగతం చెప్పడంతో పాటు చాలా పెద్ద బాధ్యత పెట్టబోతున్నాని తెలిపారు. ఒకప్పుడు స్వాతంత్ర్యానికి పూర్వం రాజకీయాలంటే త్యాగం, జీవితాలను ఆస్తులను, కుటుంబాలను అవసరమైతే ప్రాణత్యాగం చేసేటటు వంటి రాజకీయాలు ఉండేవని పేర్కొన్నారు.

ఆ తర్వాత స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో నాటి ప్రధాని నెహ్రూ అధ్వర్యంలో,అంబేడ్కర్ మార్గదర్శనంలో రాజ్యాంగాన్ని రూపకల్పన చేసుకుని కార్యకలాపాలు మొదలు పెట్టామన్నాని, చక్కటి ప్రయాణాన్ని మొదలు పెట్టామని కెసిఆర్ గుర్తు చేశారు. వార్షిక ప్రణాళికలు,ఒక విజన్,డైరెక్షన్ ఏ పద్ధతిలో ఈ దేశం ముందుకు పోవాలని చాలా ప్రయత్నాలు జరిగాయి. కొన్ని బాటలు వేయబడ్డాయని. తర్వాత రాజకీయాలు, ప్రజా జీవితంలో అనేక మార్పులు సంభవించాయని తెలిపారు. గత 50 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నాకు అవగాహన కలిగినటు వంటి భారత దేశం ఏ దశకు చేరుకోవాల్సో చేరుకోలేదని, ప్రజల కోరికలు,స్వాతంత్ర్య ఫలాలు సిద్ధంచలేదని తెలిపారు. మన కంటే అమెరికా,చైనా ముందున్న వని పేర్కొన్నారు. అమెరికా భూభాగంలో 29శాతం మాత్రమే వ్యవసాయ భూములు ఉన్నాయని, 16శాతం మాత్రమే సాగు యోగ్యమైన భూమి చైనాలో ఉందని, కానీ మన దేశంలో 50శాతం భూమి సాగుకు అనుకూలంగా ఉందని, 83 కోట్ల ఎకరాల భూమి ఉంటే అందులో దాదాపు 40కోట్ల ఎకరాల భూమి వ్యవసాయానికి అను కూలంగా ఉందని కెసిఆర్ తెలిపారు.

**ఇండియా బెస్ట్ ఫుడ్ చైన్ కలిగి ఉండే కంట్రీగా ఉండాలి**

వ్యవసాయం బాగా,అద్భుతంగా జరగాలంటే సూర్యకాంతి ఉండాలని, అప్పుడే పంటలు పండుతాయన్నారు. సూర్యకాంతి కూడా అపారంగా ఉందని, మన వద్ద మూడు రకాల పర్యావరణ మండలాలు ఉంటాయని, సముద్ర తీర ప్రాంతాల్లో ఉండే వాతావరణం పలు రాష్ట్రాల్లో ఉందని, అతిశీతలంగా ఉండే హిమాలయాలు కూడా ఉన్నాయని, అగ్రో క్లైమాటిక్ కండిషన్‌లో యాపిల్, మామిడి పండుతాయన్నారు. మన దేశంలో ప్రతి ఏడాది ఒక లక్షా 40వేల టిఎంసీల వర్షం కురుస్తోందని, ఇది కేంద్రం చెబుతున్న లెక్క అని, 70వేల టిఎంసీల నీరు పుష్కలంగా ఉందని, పని చేసేటటువంటి మనుషులు ఉన్నారని తెలిపారు. తగిన పద్ధతిలో ముందుకె వెళ్తే ప్రపంచంలోనే ఉండియా బెస్ట్ ఫుడ్ చైన్ కలిగి ఉంటే కంట్రీగా ఉండాలనితెలిపారు. మన రైతులోకమంతా బ్రహ్మాండంగా ఉండాలని,కానీ 13 నెలల పాటు రైతులు ధర్నాలు చేసి,ప్రాణాలు కోల్పోయారని కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయాల విలువైన పామాయిల్, కందిపప్పును దిగుమతి చేసుకుంటున్నామని, ఎందుకు ఈ దేశం వంచించబడుతున్నది ఈ దుస్థితి కొనసాగాల్నా లేదు నివారించబడాల్నా.. ప్రజా జీవితంలో ఉండే ప్రతి వ్యక్తి ఆలోచించాలి.

**మహోజ్వలమైన భారత నిర్మాణం కోసమే బిఆర్‌ఎస్**

మన దేశంలో స్థాపిత విద్యుత్ శక్తి 4 లక్షల మెగావాట్లు, కానీ దేశం ఏనాడూ కూడా రెండు లక్షల 10వేల మెగావాట్లకు మించి వాడలేదన్నారు. నీళ్లుంటాయి కానీ పొలాలకు రావు, కరెంట్ ఉంటది కానీ అందుబాటులోకి రాదు, వనరులు, వసతులు ఉండి కూడా ఈ దేశ ప్రజలు శిక్షించబడాలా? వంచించబడాలా? ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగాలా? ఇందులో ఏదైనా మార్పు రావాల్నా? అది ప్రశ్న మార్పుకోసమే ప్రబలమైన గుణాత్మకమైన మార్పు కచ్చితంగా తీసుకొని రావాలని పేర్కొన్నారు. యావత్ దేశంలో ఉండేటువంటి ఆలోచనాపరులను ఏకం చేసి ఒక మహోజ్వలమైన భారత నిర్మాణం కోసమే బిఆర్‌ఎస్ అని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.



సందర్శకులకోసం ముస్తాబైన హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయం

# 3.30 లక్షల కోట్ల డాలర్లు

>>విలువ మరింత పెరిగే అవకాశం ఉందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే ఆయా రంగాల్లోకి వచ్చిన పెట్టుబడుల వివరాలను కూడా అందిస్తామన్నారు. ఈ మేరకు వివిధ శాఖలో సమ న్వయం చేసుకుని తెలంగాణ రాష్ట్రంలో ఇప్పట ిదాకా వచ్చిన పూర్తి వివరాలతోకూడిన నివేదికను తయారుచేయాలన్నారు. ఈపెట్టుబడులతో ఇరవై రెండున్నర లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కలిగిందన్నారు. కేవలం ఒకటి రెండు రంగాలనే కాకుండా దాదాపు 14రంగాలను ప్రాధాన్యత రంగాలుగా తమ ప్రభుత్వం గుర్తించిన పక్కా ప్రణాళికను రూపొందించి భారీపెట్టుబడులను సాధించిందన్నారు. ఒక్కో రంగానికి ప్రత్యేకంగా అధికారిని నియమించడంతో పాటు ఆయా రంగాల్లో పెట్టుబడులు తీసుకురావడంలో విజయం సాధించిన ప్రతి ఒక్క అధికారికి, వారి టీం స్పిరిట్‌కి మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తొలినాళ్ల నుంచి పారిశ్రామిక రంగంలో పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకు పోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సూచించారని మంత్రి కెటిఆర్ తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించే విధంగా ప్రభుత్వ పాలసీలను రూపొందించడంలో పాటు అవసరమైన పారిశ్రామిక పార్కులు,మౌలిక వసతులు కల్పనను తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా భావించిందన్నారు. ఫలితంగానే తెలంగాణ రాష్ట్రంలోకి భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ పెట్టుబడులతో లక్షలాది మందికి ఉపాధి దక్కడం తనకు అత్యంత సంతృప్తి కలిగిందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎన్నో ఏండ్లుగా అగ్రస్థానంలో ఉన్న దేశంలో ఇతర నగరాలను హైదరాబాద్ దాటిన విషయానిన కెటిఆర్ గుర్తుచేశారు.

భవిష్యత్తులోనూ తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయన్న అశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆ దిశగా అధికారులు ముందుకు పోవాలని అధికారులకు సమీక్షా సమావేశంలో దిశా, నిర్దేశనం చేశారు. దీంతో పాటు ఐటి, పరిశ్రమల శాఖ ఆధ్వ ర్యంలో రానున్న సంవత్సర కాలానికి చేపట్టనున్న వివిధకార్యక్రమాలు, ప్రాజెక్టు ప్రారంభోత్సవాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, టిఎస్ఐఐ సిఎండి వెంకట నర్సింహారెడ్డితో పాటు వివిధ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పరిశ్రమలు, ఐటి శాఖ డైరక్టర్లు పాల్గొన్నారు.

# తోట చంద్ర శేఖర్

>>పారు. ఏపీలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా బిఆర్‌ఎస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని కెసిఆర్ తెలిపారు. వీరి చేరికల సందర్భంగా సోమవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో ప్రసంగించారు. తోట చంద్రశేఖర్ వారి కర్తవ్య నిర్వహణలో పూర్తిగా విజయం సాధించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. వారు విజయం సాధిస్తారని, నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉందని తెలిపారు. సంక్రాంతి మరునాడు నుంచి తట్టుకోలేనంత ఒత్తిడి వస్తుందని,వండర్‌ఫుల్‌గా మనం పురోగమించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆశ్చర్యపరిచే చేరికలు త్వరలోనే ఉంటాయని, ఆదివారంనాడు చాలా సేపు మాట్లాడి ఒక పంథా వేసుకున్నామని, ఆ దిశగా పురోగమించేందుకు జాతీయ స్థాయిలో రావెల కిశోర్ పనిచేస్తారని తెలిపారు. చాలా గొప్పవారు కూడా ఫోన్లు చేశారని, ఏపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఫోన్లు చేస్తున్నారని, మీరు సిట్టింగ్ కదా అని అడిగితే మేం ఫిట్టింగ్ లేమని చెబుతున్నారని పేర్కొన్నారు. ఏపీలో పార్టీ బరువు,బాధ్యత చంద్రశేఖర్‌పై ఉంటుందని, వారికి పరిపాలన అనుభవం ఉందని, అవకాశం కలిగిందన్నారు. ఇక తడాఖా చూపించడమే తరువాయి అని కెసిఆర్ పేర్కొన్నారు.

# డ్రగ్స్ కలకలం

>>పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. నూతన సంవత్సర పార్టీ సందర్భంగా ఆదివారం నగరంలోని ఓ పబ్‌లో మోహిత్ వుండగా పక్కా సమాచారంతో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, రాంగోపాల్‌పేట్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి అతన్ని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మోహిత్ వద్ద ఒక గ్రాము కొకైన్‌తో పాటు ఒక సెల్‌ఫోన్ లభ్యమయ్యింది.

కాగా మరో ఘటనలో నగరంలోని ప్రముఖ రోడ్ కాంట్రాక్టర్ మన్యం కృష్ణ కిశోర్ రెడ్డిని కూడా నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, రాంగోపాల్‌పేట్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. బిటెక్ వరకు చదివిన ఇతను దేశ వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేస్తున్నాడు. స్నేహితులతో కలిసి పబ్‌లు, క్లబ్బులు, గెస్ట్ హౌస్‌లకు వెళ్లడం అలవాటు చేసుకుని అక్కడ మాదకద్రవ్యాలకు బానిసగా మారాడు. ఈ క్రమంలోనే ఇతనికి ఎడ్విన్ సహా అనేక మంది డ్రగ్స్ స్మగ్లర్లతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఇదే సమయంలో బెంగళూరుకు చెందిన మరో డ్రగ్స్ స్మగ్లర్‌తోనూ పరిచయం పెంచుకుని అక్కడి నుంచి ట్రావెల్స్ బస్‌లో కొకైన్‌ను హైదరాబాద్‌కు తెప్పించుకునే వాడు. కాగా ఇతనిపై నిఘా వుంచిన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఆదివారం రాత్రి అతని ఇంటిపై దాడిచేసి అతని వద్ద రెండు గ్రాముల కొకైన్, ఒక సెల్‌ఫోన్‌ను కూడా జప్తు చేశారు. కాగా రెండు ఘటనల్లో పట్టుబడ్డ మోహిత్ కృష్ణ కిశోర్ రెడ్డిని తదుపరి విచారణ కోసం రాంగోపాల్‌పేట్ పోలీసులకు అప్పగించారు.

# నిధులు బదలీ!

>> పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. ప్రజాస్వామ్యమా ఎక్కడున్నావ్? అంటూ ప్రశ్నించారు. దాంతో పాటు హిట్లర్ కెసిఆర్ అనే హ్యాష్ ట్యాగ్‌ను జత చేశారు. కాంగ్రెస్ నేతల అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాని ట్వీట్ చేశారు. కెసిఆర్ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో రాస్తారోకోలు, దిష్టబొమ్మలు దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు.

**బొల్లారం పోలీసుస్టేషన్ ముందు కాంగ్రెస్ నేతల ధర్నా**

సర్పంచ్‌ల నిధుల సమస్యలపై ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించేందుకు సిద్ధమైన రేవంత్‌రెడ్డిని అరెస్టు చేసి బొల్లారం పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీంతో బొల్లారం పోలీసు స్టేషన్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగారు సిఎం డాండాం అంటూ నినాదాలుచేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నా చేస్తుంటే ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా గృహ నిర్భందాలు చేస్తూ అరెస్టులు చేయడం దారుణం అన్నారు. వెంటనే రేవంత్‌రెడ్డి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**సిఐ మాతో అసభ్యంగా మాట్లాడిండు... బంజారా హిల్స్ పోలీసు స్టేషన్ ముందు విజయారెడ్డి ధర్నా**

బంజరాహిల్స్ పోలీసు స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. పోలీసు స్టేషన్‌లో తమతో సిఐ అసభ్యంగా మాట్లాడారని ఖైరతాబాద్ కార్పోరేటర్ విజయారెడ్డి ఆరోపించారు. బంజారాహిల్స్ సిఐ కార్పోరేటర్‌గా తన పట్లనే ఇలా దురుసుగా ప్రవర్తిస్తే, సామాన్య మహిళల పోలీసుస్టేషన్ వస్తే పరిస్థితి ఏమిటనిప్రశ్నించారు. తక్షణమే సిఐ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టిపిసిసి చీఫ్‌ను కలిసేందుకు తమను అరెస్టు చేశారని, ఎందుకు అరెస్టు చేశారని అడిగితే పోలీసుల నుంచి సరైన సమాధానం రాలేదన్నారు.

**గాంధీభవన్ వద్ద ఉద్రిక్తత**

గాంధీభవన్ వద్ద పోలీసులు, కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట జరిగింది. ధర్నాచౌక్ వెళ్లేందుకు కాంగ్రెస్



నేతలు యత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డగించడంతో నేతలు గేటు దూకేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులు వ్యవహరించిన తీరుపై నేతలు మండిపడ్డారు. ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు రోహిన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రగతిభవన్‌ను ముట్టడించారు. ఈ సంద్భంగా పోలీసులు అరెస్టు చేసి పంజాగుట్ట పోలీసుస్టేషన్‌కు తరలించగా, గాంధీభవన్ వద్ద హైదరాబాద్ డిసిసి అధ్యక్షులు సమీరుల్లా ఆధ్వర్యంలో గాంధీభవన్ వద్ద కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ఇందిరాపార్కు వద్ద ధర్నాకు అనుమతి ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు అందరూ తీవ్రంగా విమర్శించారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, సీనియర్ నేతలు జానారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, గీతారెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, షబ్బీర్ అలీ, చిన్నారెడ్డి,సుదర్శన్‌రెడ్డి, బలరాం నాయక్, రేణుకాచౌదరి, సంపత్‌కుమార్, వంశీచందర్‌రెడ్డి, మల్లురవి, పొన్నం ప్రభాకర్, వి.హనుమంతరావు, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సీతక్క, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్‌లు తీవ్రంగా ఖండించారు.

## వారం - వర్జ్యం

**3-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ
ద్వాదశి రా.10-40; కృత్తిక సా.05-49
శేష వర్జ్యం ఉ.07-00
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** విదేశీ ప్రయాణ సూచనలు న్నాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**వృషభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. మొండి బకాయిలు వసూలవుతాయి.

**సింహం:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు. గృహ యోగం.

**కన్య:** ఆలోచనలు ఫలిస్తాయి. ఆకస్మిక ధన యోగం. ప్రముఖులతో పరిచయం.

**తుల:** ప్రారంభించిన పనులు వాయిదా. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.


**ధనుస్సు:** విద్యార్థులకు శుభ యోగం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** దేవాలయాలు సందర్శిస్తారు. శత్రువులు మిత్రులవుతారు. ఖర్చులధికం.

**కుంభం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.98 కోట్లు
మరణాలు-63.71 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 173
మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 14
మృతులు -0

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:02/01/23

DAY - SINGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 372633
2nd Prize Rs.7000/- 45170
3rd Prize Rs.3500/-
00111 04339 20110 25650 43376
43378 43917 52650 66927 90321
4th Prize Rs.200/-
1425 1525 1536 2078 4085 7148 7471
7594 7793 8930
5th Prize Rs.100/-
0437 1954 2221 2895 3814 4329 4552
5269 5665 8866
6th Prize Rs.50/-
0096 2022 3200 4809 6269 7470 9442
0567 2087 3407 5041 6345 7562 9513
0602 2147 3419 5274 6377 7720 9610
0624 2163 3450 5292 6439 7726 9675
0796 2475 3521 5295 6502 7851 9734
1059 2506 3655 5408 6649 7888 9822
1343 2512 3822 5518 6731 8014 9843
1432 2542 3842 5670 6805 8170 9899
1442 2594 3859 5683 6852 8193 9954
1551 2691 3965 5695 7031 8375 9964
1648 2716 3971 5744 7054 8684
1703 2771 4110 5746 7080 9120
1714 2981 4240 5945 7377 9220
1798 3028 4455 6191 7389 9289
1799 3032 4766 6261 7401 9314

DAY - KUIL SERIES Dr No:168
1st Prize Rs.100000/- 829250
2nd Prize Rs.7000/- 41395
3rd Prize Rs.3500/-
10749 34572 37057 43543 43905
44709 46534 62778 79574 84654
4th Prize Rs.200/-
0582 1728 3752 4842 5487 5859 6987
6994 8521 8986
5th Prize Rs.100/-
1140 1336 1820 5015 5502 5686 5697
5917 6340 9840
6th Prize Rs.50/-
0013 0975 2352 3290 4684 6674 8634
0046 1065 2414 3319 4791 6737 8746
0063 1078 2605 3385 4811 6844 8866
0174 1271 2683 3387 4874 6947 8874
0283 1276 2746 3455 5115 7279 8910
0290 1473 2789 3531 5213 7307 8925
0291 1474 2796 3554 5453 7340 9067
0363 1796 2850 3982 5700 7452 9456
0445 1829 2880 4067 5835 7579 9546
0535 1897 3004 4070 5903 7682 9748
0614 2018 3026 4205 6008 7735
0817 2143 3069 4320 6049 7853
0871 2230 3070 4499 6461 7879
0921 2278 3114 4537 6566 8088
0936 2291 3276 4583 6629 8347

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:02/01/23

DAY - ROSA SERIES Dr No:168
1st Prize Rs.100000/- 281112
2nd Prize Rs.7000/- 25000
3rd Prize Rs.3500/-
02237 04846 14216 37716 37911
39708 44307 74690 80697 95862
4th Prize Rs.200/-
1215 1696 4511 5101 5621 6020 6472
7713 8731 9481
5th Prize Rs.100/-
1051 1584 1921 3777 4890 5485 5695
5717 8158 9730
6th Prize Rs.50/-
0211 1923 3463 4695 5797 7389 8903
0286 1933 3667 4807 5939 7396 8960
0523 1940 3714 4850 5996 7475 8994
0539 2078 3870 4873 6015 7916 9172
0661 2248 3943 4915 6283 7949 9331
0688 2413 4074 5056 6284 8106 9448
0720 2414 4081 5148 6600 8192 9453
1152 2431 4108 5291 6674 8387 9743
1174 2496 4332 5302 6695 8582 9808
1512 2511 4404 5469 6721 8672 9914
1528 2603 4501 5533 6908 8708
1563 2661 4531 5535 6986 8821
1572 3019 4563 5624 7280 8832
1759 3036 4664 5647 7329 8863
1814 3369 4675 5765 7353 8864

DAY - DEER SERIES Dr No:168
1st Prize Rs.100000/- 916720
2nd Prize Rs.7000/- 04465
3rd Prize Rs.3500/-
00133 07886 10911 18595 29938
36901 46229 71824 83215 87736
4th Prize Rs.200/-
0295 0792 0954 2774 3323 7721 7923
8699 9016 9842
5th Prize Rs.100/-
1563 2113 3196 3367 3865 4006 5766
6360 7654 8560
6th Prize Rs.50/-
0054 1422 2738 4941 6136 7827 8956
0082 1570 2872 4966 6157 7993 9001
0198 1626 3177 5137 6271 8129 9155
0449 1729 3419 5167 6318 8148 9248
0471 1746 3474 5225 6374 8238 9421
0796 1782 3582 5229 6389 8322 9439
0808 1916 3973 5288 6424 8472 9481
0927 1942 4148 5443 6775 8530 9516
0971 1945 4190 5630 6891 8539 9585
0997 2000 4340 5697 6984 8549 9665
1076 2042 4490 5714 7306 8551
1298 2060 4496 5892 7342 8569
1323 2379 4646 5895 7354 8713
1359 2471 4856 6004 7591 8778
1417 2495 4931 6121 7667 8937

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:02/01/23

DAY - THANGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 156167
2nd Prize Rs.7000/- 25343
3rd Prize Rs.3500/-
05639 29354 38624 40776 49767
68301 76809 89379 89830 97770
4th Prize Rs.200/-
0715 2892 3626 3953 4751 6001 6756
7066 8102 9439
5th Prize Rs.100/-
0659 0689 1653 1983 2216 3435 3636
5905 7721 9855
6th Prize Rs.50/-
0093 1763 3061 4762 5921 7274 9255
0213 1989 3200 4764 5974 7530 9358
0495 2063 3462 4851 5975 7552 9368
0571 2131 3468 4915 6030 8036 9406
0744 2187 3603 5152 6114 8213 9429
0767 2198 3638 5173 6224 8242 9535
1123 2315 3641 5228 6229 8294 9576
1156 2440 3671 5398 6358 8312 9589
1158 2480 3690 5447 6536 8402 9639
1185 2517 3943 5498 6587 8668 9752
1340 2567 4245 5563 6619 8815
1392 2579 4268 5576 6654 9177
1622 2623 4597 5656 6723 9178
1644 2844 4609 5708 6982 9228
1749 2851 4659 5804 7259 9229

DAY - VAIRAM SERIES Dr No:27
1st Prize Rs.50000/- 523425
2nd Prize Rs.7000/- 01758
3rd Prize Rs.3500/-
13258 14704 17849 18218 22513
37503 55966 66573 77410 97237
4th Prize Rs.200/-
2599 3703 4629 4636 6922 7040 8364
8698 9074 9637
5th Prize Rs.100/-
0368 0703 3194 5248 6562 6587 7540
7603 9050 9271
6th Prize Rs.50/-
0034 1375 3458 4683 5958 7463 9170
0094 1412 3490 4702 5960 7555 9183
0174 1837 3506 4730 6009 7557 9219
0211 2072 3513 4848 6022 7728 9258
0412 2091 3540 4925 6107 7746 9312
0414 2346 3581 5029 6150 7814 9354
0463 2400 3593 5053 6406 7869 9373
0729 2577 3653 5148 6451 7924 9439
0835 2664 3826 5229 6565 7938 9641
0889 2723 4171 5326 6640 8052 9736
0993 2755 4222 5343 6733 8189
1025 2967 4364 5370 6767 8266
1167 2980 4418 5449 6862 8575
1311 3088 4425 5628 7036 8790
1333 3184 4545 5703 7255 8996

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:02/01/23

DAY - NALLANERAM SERIES Dr No:168
1st Prize Rs.50000/- 276245
2nd Prize Rs.7000/- 38076
3rd Prize Rs.3500/-
21904 33013 51699 59172 59244
59710 60737 64154 65184 84599
4th Prize Rs.200/-
1615 1998 2347 2408 2944 4250 4503
5075 8462 8772
5th Prize Rs.100/-
1914 3909 4707 7703 8089 8139 8617
9066 9075 9672
6th Prize Rs.50/-
0023 1842 3419 4417 5394 7625 9207
0030 1951 3428 4460 5457 7802 9411
0038 2258 3586 4479 5638 7835 9469
0049 2259 3625 4491 5806 7853 9556
0086 2702 3765 4497 5845 7941 9587
0349 2712 3810 4509 6155 8013 9601
0357 2787 3820 4727 6465 8077 9805
0739 2870 3854 4756 6644 8186 9853
0755 2896 4027 4769 6817 8369 9900
0876 2910 4040 4804 7056 8417 9996
0900 2940 4078 4807 7113 8463
0949 3039 4118 4906 7145 8580
0986 3082 4155 4915 7149 8680
1420 3165 4233 5042 7187 8962
1831 3324 4370 5218 7377 9194

DAY - MANI SERIES Dr No:27
1st Prize Rs.50000/- 341985
2nd Prize Rs.7000/- 30327
3rd Prize Rs.3500/-
00480 06609 33808 48226 52017
55331 78011 78618 79380 92458
4th Prize Rs.200/-
0412 2028 3387 5362 5470 5948 6056
6305 8054 9082
5th Prize Rs.100/-
0209 3501 4006 6668 6930 7792 8052
8587 9716 9814
6th Prize Rs.50/-
0100 1896 3717 4478 5824 7178 8912
0142 1915 3809 4499 5940 7380 8949
0457 1950 3923 4512 6113 7402 9138
0788 2365 3977 4660 6157 7562 9419
0856 2408 3985 4778 6311 7642 9441
0885 2410 3986 4893 6477 7770 9470
1082 2597 4013 4920 6485 7771 9481
1126 2768 4040 5090 6515 7876 9514
1400 2791 4188 5118 6682 7931 9591
1414 2854 4201 5190 6685 8024 9908
1690 3046 4316 5203 6757 8370
1706 3125 4392 5236 6809 8396
1722 3166 4415 5322 6864 8817
1725 3270 4458 5347 7058 8823
1763 3397 4461 5563 7069 8873

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:02/01/23

DAY - KUMARAN SERIES Dr No:168
1st Prize Rs.50000/- 435707
2nd Prize Rs.7000/- 28219
3rd Prize Rs.3500/-
09720 26395 28618 42867 50465
53724 54790 62984 63044 94949
4th Prize Rs.200/-
1553 1587 2827 4720 4886 5801 6327
7127 7834 9808
5th Prize Rs.100/-
0268 0432 2134 3216 5319 5901 6304
7614 8876 9268
6th Prize Rs.50/-
0137 1421 3456 5265 6619 7818 9356
0227 1639 3765 5417 6669 7850 9444
0313 1699 3771 5431 6724 7866 9540
0323 1746 3831 5477 6816 7895 9655
0384 1963 3852 5730 6923 7899 9668
0424 1988 3967 5841 6975 8031 9779
0551 2108 4277 5866 7221 8205 9858
0852 2512 4376 5910 7339 8433 9888
0954 2531 4491 5930 7449 8578 9933
1155 2721 4605 5971 7451 8585 9984
1210 2903 4727 6090 7629 8694
1246 3020 4731 6108 7678 8762
1270 3222 4835 6262 7741 9045
1341 3293 5092 6437 7752 9066
1411 3404 5194 6508 7781 9169

DAY - VISHNU SERIES Dr No:168
1st Prize Rs.50000/- 665389
2nd Prize Rs.7000/- 53147
3rd Prize Rs.3500/-
11469 12084 22962 26482 43060
50658 56669 64687 81275 93422
4th Prize Rs.200/-
0608 0773 3740 4989 5390 5818 6929
7180 7632 8846
5th Prize Rs.100/-
0441 1188 1599 1811 2512 4164 5731
5893 8432 8852
6th Prize Rs.50/-
0066 1060 2414 3977 5737 7013 8783
0123 1103 2799 4111 5753 7226 8844
0138 1131 2813 4306 5761 7229 8984
0196 1242 2837 4360 5966 7476 9125
0442 1370 2931 4517 5975 7564 9290
0492 1433 2941 4542 6111 7690 9452
0523 1580 3002 4583 6312 7765 9527
0633 1677 3061 4717 6486 8057 9540
0636 1815 3069 4822 6581 8216 9559
0654 1863 3079 4900 6692 8314 9849
0673 1956 3180 5054 6777 8341
0692 1978 3347 5136 6895 8553
0729 2073 3435 5234 6909 8574
0733 2193 3702 5396 6939 8603
0787 2282 3773 5433 6994 8630

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:02/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:168
1st Prize Rs.50000/- 564218
2nd Prize Rs.7000/- 75341
3rd Prize Rs.3500/-
18200 29254 31363 42662 53452
53568 64715 75803 86715 97304
4th Prize Rs.200/-
0896 1234 2354 3176 5788 6479 6644
6937 7619 8154
5th Prize Rs.100/-
0939 2938 3868 4676 5188 5858 6926
7156 7502 9099
6th Prize Rs.50/-
0001 1643 3428 5081 6224 7606 9131
0051 2012 3539 5118 6397 7800 9162
0195 2053 3690 5166 6474 7838 9287
0211 2167 3691 5192 6615 8060 9302
0317 2431 3722 5298 6654 8140 9424
0342 2489 3741 5367 6790 8213 9440
0357 2520 3861 5372 6960 8221 9739
0385 2580 3927 5396 7007 8449 9742
0545 2890 4166 5699 7120 8525 9935
0667 3093 4349 5740 7264 8528 9961
0834 3214 4371 5785 7347 8714
1094 3282 4391 5795 7363 8990
1119 3327 4449 5915 7421 9008
1202 3371 4459 6128 7428 9089
1337 3407 4630 6203 7586 9116

DAY - LION SERIES Dr No:27
1st Prize Rs.50000/- 952240
2nd Prize Rs.7000/- 17129
3rd Prize Rs.3500/-
17646 28927 39354 41664 52334
63150 63590 74311 85471 96558
4th Prize Rs.200/-
0627 1074 2633 3294 3520 5061 6398
7885 8275 8625
5th Prize Rs.100/-
2631 4347 4682 4736 4778 5222 5990
5995 6016 8757
6th Prize Rs.50/-
0353 1520 3342 5271 6836 7970 8987
0453 1541 3393 5481 7007 7977 9110
0714 1647 3418 5698 7029 8017 9115
0719 1699 3803 5848 7108 8174 9391
0744 2216 3942 5887 7151 8210 9528
0778 2289 4115 5931 7174 8256 9570
0823 2481 4276 6092 7241 8334 9580
1135 2490 4358 6302 7308 8510 9766
1163 2579 4373 6333 7422 8556 9953
1272 2637 4389 6342 7458 8663 9954
1291 2882 4421 6441 7482 8673
1367 2908 4512 6675 7549 8765
1389 3023 4693 6682 7561 8836
1398 3028 4856 6731 7756 8884
1471 3122 4925 6766 7874 8892

# మళ్లీ రాజకీయాల్లోకి రాను.. జోక్యం చేసుకోను



## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

న్యూఢిల్లీ, జనవరి 2: తాను చాలా ముందుగా రిటైరైపోయానేమోనని అనిపిస్తోందని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. అయినప్పటికీ, రాజకీయాల్లో తనకెలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. తాను మళ్లీ రాజకీయాల్లోకి రానని, వాటిలో జోక్యం చేసుకోనని తేల్చి చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో బూతు రాజకీయాలుపెరిగిపోవడంపై వెంకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాన్ని దిగజారుడు తనానికి పరాకాష్టగా ఆయన అభివర్ణించారు. దీన్ని ప్రజలు గమనించాలన్నారు. ఇలాంటి భాష మాట్లాడే వారిని మళ్లీ గెలవనివ్వకుండా ప్రజలే తీర్పు చెప్పాలని ఆయన 'ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే' ప్రోగ్రాంలో ఆకాక్షించారు. ప్రస్తుతం రాజకీయాలు పూర్తిగా మారిపోయాయని అన్నారు. కేరక్టర్, కేలిబర్, కెపాసిటీ, కాండక్ట్ అనే నాలుగో సి'లు రాజకీయాల్లో ఉండాలని తాను తరచూ చెబుతుంటానని వెంకయ్య తెలిపారు. కానీ ఇప్పుడు క్యాస్ట్, కమ్యూనిటీ, క్యాష్, క్రిమినాలిటీ అనే నాలుగు 'సి)లు రాజకీయాల్లోకి వచ్చాయన్నారు. మొత్తం రాజకీయాలను ఇవే ప్రభావం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఉత్తరాధి రాష్ట్రాల్లో కులం పేరు చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు. కానీ అలాంటి ప్రభుత్వాలు ఎక్కువ కాలం నిలబడలేదని అన్నారు. ఇలాంటి రాజకీయం చేసేవాళ్లను ప్రజలు బ్యాలెట్ పేపరుతో ఓడించాలని, అప్పుడే వాళ్లు కళ్లు తెరుస్తారని అభిప్రాయపడ్డారు. ఇక తనకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులపై ఏ మాత్రం ఆసక్తి లేదని వెంకయ్య స్పష్టం చేశారు. మోడీ నాయకత్వం అంటే తనకు బాగా ఇష్టమని, ఆ నాయకత్వం దేశానికి అవసరమని అన్నారు. గోవాలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎల్కె అద్వానీని కాదని తాను మోడీని ప్రతిపాదిస్తే చాలా మంది ఆశ్చర్యపోయారన్నారు. దేశంలో సంస్కరణలు తేవాలన్నది తన ఆలోచన అని, మోడీ వాటిని తెస్తున్నారని అన్నారు.

# భూలోక వైకుంఠం

## ఉత్తరద్వారంలో దర్శనమిచ్చిన భద్రాచల రామయ్య

## కనులారా వీక్షించి తరించిన భక్తజనం



భద్రాచలం, ప్రభాతవార్త : దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాద్రి శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా వైకుంఠ ఏకాదశి సోమవారం వేకువజామున భద్రాద్రి రాముడు ఉత్తరద్వారంలో దర్శనమిచ్చారు. ఈ ఘట్టానికి మిథిలా స్టేడియం ఎదురుగా ఉన్న ఉత్తరద్వారం వేదికైంది. గరుఢ వాహనంపై శ్రీరామచంద్రుడు, గజ వాహనంపై సీతామహాలక్ష్మి అమ్మవారు, హనుమత్‌వాహనంపై లక్ష్మణ స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మహోత్సవం భూలోకంలో వైకుంఠాన్ని తలపించింది. భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవాయిద్యాలు, వేదఘోష నడుమ తెరుచుకున్న వైకుంఠ ద్వారం భక్తులందరిని కనువిందు చేశాయి. స్వామి వారిని ఉదయం 05.01 గంటల నుండి 05.20 గంటల వరకు ఆరాధన శ్రీరామ షడక్షరి మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామాచర్చన నిర్వహించి, 05.30 గంటల నుండి 05.40 గంటల వరకు స్థానాచార్యులే ద్వార దర్శన ప్రాశస్త్యాన్ని వివరించారు. తరువాత 108 వత్తులతో హారతినిస్తూ శరణాగతి గద్య విన్నపం చేసిన అనంతరం 6 గంటలకు అదిగో కోదండపాణి కీర్తనతో వైకుంఠ ద్వారం నుండి శ్రీస్వామివారి ఉత్తపన జరిపి ఆ తరువాత భక్తులకు స్వామి వారి మూలవరుల దర్శనం కల్పించారు. ఈ ఉత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్, ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీ, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్, దగ్గరుండి భక్తులకు ఆధ్యాత్మిక చెంతనలో దర్శనం చేసుకొనుటకు అవసరమైన వాతావరణం కల్పించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని భక్తులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీచైర్‌పర్సన్ కోరం కనకయ్య, భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధు, ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య దంపతులు ఉత్తరద్వార ఘటాన్ని తిలకించారు.

# కొలీజియంతో సామాజిక న్యాయం జరగడం లేదు

● కేంద్ర న్యాయ శాఖ వెల్లడి



న్యూఢిల్లీ, జనవరి 2: కొలీజియం వ్యవస్థ వచ్చి మూడు దశాబ్దాలైనా, జడ్జీల నియామకాల్లో సామాజి న్యాయం లోపించిందని కేంద్ర న్యాయ శాఖ పేర్కొంది. గత అయిదేళ్లలో హైకోర్టులో నియమి తులైన న్యాయమూర్తుల్లో ఒబిసిలు కేవలం 15 శాతం మాత్రమే ఉన్నారని తెలిపింది. జడ్జిల నియామక బాధ్యతను కొలీజియం వ్యవస్థ స్వీకరించి దాదాపు 30 ఏళ్లు అవుతోంది. సమ్మిళితంగా, అందరికి ప్రాతినిధ్యం వహించేలా, సామాజిక వైవిధ్యత ఉండేలా ఉన్నత న్యాయవ్యవస్థను రూపొం దించాలన్న ఆకాంక్ష నెరవేరలేదు అని బిజెపి సీనియర్ నేత సుశీల్ మోదీ నేతృత్వంలోని సిబ్బంది, ప్రజాఫిర్యాదులు, న్యాయ వ్యవహారాలకు సంబంధించిన పార్లమెంటరీ కమిటీకి సమర్పించిన నివేదికలో న్యాయశాఖ స్పష్టం చేసింది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు ఇతర వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళల నుంచి అర్హులైన అభ్యర్థులను సిఫార్సు చేయాల్సిన బాధ్యత కొలీజియం వ్యవస్థదేనని తెలిపింది. 2018 నుంచి 2022 డిసెంబరు 19 వరకు హైకోర్టుల్లో 537 న్యాయమూర్తుల నియామకం జరిగిందని, ఇందులో ఎస్టీలు 1.3 శాతం, ఎస్సీలు 2.8 శాతం, ఒబిసిలు 11శాతం, మైనారిటీల నుంచి 2.6 శాతం ఉన్నారని తన నివేదికలో పేర్కొంది.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
**AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD**

**OA No. 937 of 2022**

Between :
YES Bank Ltd., ...Applicant
And
Mrs. D Sulochana & Anr ...Defendant/s

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. **Mrs. D Sulochana, W/o. Sudhakar Reddy** R/o. H No. 1-97, Near Gandhi Statue, Kandukur, Pulimamidi, Ranga Reddy Dist - 501359
2. **Mr. D Sudhakar Reddy, S/o. Yadagiri Reddy** R/o. H No. 1-97, Near Gandhi Statue, Kandukur Pulimamidi, Ranga Reddy Dist - 501359 ...Defendant/s

Please take the summons in the above **O.A. No. 937/2022** filed by the applicant for recovery of money of **Rs.42,74,765.85/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily news paper and posted the matter to **16/02/2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for the attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **16/02/2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this day 29th of December, 2022.**
**(By order of the Court)**
**Signature of the Officer Authorised to issue Summons**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
**AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD**

**OA No. 936 of 2022**

Between :
YES Bank Ltd., ...Applicant
And
M/s. Dr. Lakshmaiah IAS Study Circle & Anr ...Defendant/s

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. **M/s. Dr. Lakshmaiah IAS Study Circle,** Rep. by its Managing Partner Mrs. P Padmaja Rani Office at 1-10-233/B, Sub-registrar Road, Ashok Nagar, Hyderabad - 500020.
2. **Mrs. P Padmaja Rani. W/o. Venkata Lakshmaiah,** R/o. H No.1-1-782/2/AB, Flat No.103, Vaishnavi Estates, Gandhi Nagar, Hyderabad - 500020. ...Defendant/s

Please take the summons in the above **O.A. No. 936/2022** filed by the applicant for recovery of money of **Rs.29,54,034.25/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily news paper and posted the matter to **16/02/2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for the attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **16/02/2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this day 29th of December, 2022.**
**(By order of the Court)**
**Signature of the Officer Authorised to issue Summons**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
**AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD**

**OA No. 917 of 2022**

Between :
YES Bank Ltd., ...Applicant
And
Mr. Mohammed Fareeduddin
(Rep. by its Prop. Of M/s. S R Foods) ...Defendant/s

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
**Mr. Mohammed Fareeduddin,** (Rep. by its Prop. Of M/s. S R Foods), Office at 24-91-56/1, Laxminarayana Nagar, IDA Uppal, Ranga Reddy District - 500039, **Also at: Mr. Mohammed Fareeduddin,** C/o. H No. 3-4-47/4, Rajendra Nagar, Ramanthapur, Hyderabad - 500013. ...Defendant/s

Please take the summons in the above **O.A. No. 917/2022** filed by the applicant for recovery of money of **Rs.31,31,393.44/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily news paper and posted the matter to **15/02/2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for the attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **15/02/2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this day 26th of December, 2022.**
**(By order of the Court)**
**Signature of the Officer Authorised to issue Summons**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
**AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD**

**OA No. 913 of 2022**

Between :
YES Bank Ltd., ...Applicant
And
Mr. Mandala Sahodar Reddy ...Defendant/s

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
**Mr. Mandala Sahodar Reddy, S/o. M Raji Reddy** R/o. H. No. 1-1/3, Old Ramanthapur, Cordinal Gracious High School, Amberpet, Hyderabad - 500023 **Also at: Mr. Mandala Sahodar Reddy** C/o. H No.3-4-121/NR, Ramanthapur, Opp: Hyderabad Public School, Amberpet, Hyderabad - 500013 ...Defendant/s

Please take the summons in the above **O.A. No. 913/2022** filed by the applicant for recovery of money of **Rs.29,11,793.53/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily news paper and posted the matter to **15/02/2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for the attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **15/02/2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this day 26th of December, 2022.**
**(By order of the Court)**
**Signature of the Officer Authorised to issue Summons**


## 36 మంది ఎస్టీ హాస్టల్ అధికారుల

# డిప్యుటేషన్లు రద్దు

## పదవులను వదలని అధికారులు

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త : గిరిజన సంక్షేమ శాఖకు చెందిన పలువురు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల డిప్యూటేషన్లను రద్దు చేస్తూ అధికారులు నిర్ణయించారు. రాష్ట్రంలోని భద్రాచలం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ హాస్టళ్లలో పనిచేస్తున్న 36 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల డిప్యూటేషన్లు రద్దు చేస్తున్నట్లు ఐటీడీఏ పిఎం గౌతమ్ పోట్రు ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అయితే సంబంధిత అధికారులకు దీనికి సంబంధించి ఉత్తర్వులు పంపినా వార తమ మదర్ విభాగానికి వెళ్లేందుకు సముఖత కనపరచడం లేదు. కాగా ఆశ్రమ పాఠశాలలుగా మారిన హాస్టళ్లలో హెచ్ఎంలు ఎఫ్ఏసీగా చార్జి తీసుకోవాలని, ఉత్తర్వులు వచ్చిన వెంటనే అసలు పోస్టు ఉన్న చోట హాస్టల్ వెల్ఫేర్ అధికారులు రిపోర్టు చేయాలని వాటిలో పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకూ డిప్యూటేషన్లపై పని చేసిన హాస్టల్ వెల్ఫేర్ అధికారులు చార్జ్ అప్పగించకుండా, హాస్టళ్లకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్నట్లు సమాచారం.

## తొలితరం ఉద్యమ నేత శ్రీధర్‌రెడ్డి కన్నుమూత, సిఎం కెసిఆర్ సంతాపం



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2: తొలితరం తెలంగాణ ఉద్యమ కారుడు, ఉస్మానియా యూనివర్సిటీ నాటి విద్యార్థి సంఘం నేత, ఎం.శ్రీధర్‌రెడ్డి కన్నుమూశారు. శ్రీధర్‌రెడ్డి మరణం పట్ల బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం ప్రకటించారు. తొలి, మలి దశల్లో తెలంగాణ ఉద్యమానికి శ్రీధర్‌రెడ్డి చేసిన కృషిని సిఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. నాటి 1969 ఉద్యమంలో క్రియాశీలకంగా, కీలక పాత్రను పోషించారని, తాను నమ్మిన విలువల కోసం శ్రీధర్‌రెడ్డి కట్టుబడి, రాజీపడకుండా పనిచేశారని సిఎం అన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తమిళనాడు ఉద్యోగుల డిఎ 4 శాతం పెంపు

చెన్నై, జనవరి 2: నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీపి కబురు చెప్పారు. కరువు భత్యాన్ని నాలుగు శాతం పెంచుతున్నట్లు ప్రకటించారు. తమిళనాడులోని ప్రభుత్వ ఉద్యోగులు ప్రస్తుతం 34 శాతం డిఎను పొందుతున్నారు. స్టాలిన్ నిర్ణయంతో డిఎ 38 శాతానికి పెరగనున్నది. పెంచిన భత్యాన్ని ఈ ఏడాది జనవరి 1నుంచి అమలు చేస్తామని స్టాలిన్ తెలిపారు.
ప్రభుత్వ నిర్ణయంతో తమిళనాడులోని దాదాపు 16 లక్షలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛన్‌దారులు లబ్ధి పొందనున్నారు. డిఎ పెంపుతో ఆ రాష్ట్ర ఖజానాపై ప్రతియేటా రూ.2359 కోట్ల అదనపు భారం పడనున్నది. ఉద్యోగుల వేతనాలు రూ.628 నుంచి రూ.11 వేల వరకు పెరగనున్నాయి. మరోవైపు పార్ట్‌టైమ్ టీచర్ల డిమాండ్ల పరిశీలనకు ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు స్టాలిన్ ప్రకటించారు. ఈ కమిటీలో ఆర్థికశాఖ కార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, ప్రాథమిక విద్యాశాఖ కమిషనర్ సభ్యులుగా ఉంటారు.

## అనుమతి లేకుండా భార్య నగలు తీసుకోకూడదు

స్పష్టం చేసిన న్యాయస్థానం



న్యూఢిల్లీ, జనవరి 2: భార్య నగల చోరీ కేసులో భర్తకు మధ్యంతర ఉపశమనం కల్పించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. ఓ కేసు విచారణ సందర్భంగా భార్య నగలను ఆమె వ్యక్తి గత ఆస్తిగా కోర్టు పేర్కొంది. భర్త అయినా సరే ముందస్తు అనుమతి లేకుండా నగలను తీసుకోవడం తప్పేనని స్పష్టం చేసింది. జస్టిస్ అమిత్ మహాజన్ సారథ్యంలోని డివిజన్ బెంచి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో భర్త తన భార్యను అత్తింటి నుంచి వెళ్లగొట్టడం, అపహరించిన నగలను తీసుకువెళ్లడం చేయరాదని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. విచారణ ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్న ఈ కేసులో నిందితుడు అధికారులకు సహకరించడం కానీ, అపహరణకు గురైన నగలను తిరిగి స్వాధీనం చేయడం కానీ జరగలేదన్నది తమ దృష్టిలో ఉన్నట్లు న్యాయమూర్తి తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో భర్తకు ముందస్తు బెయిలు మంజూరు చేసి, పిటిషన్‌ను రద్దు చేయలేమని తెలిపారు. ఈ కేసులో అరెస్టు నివారణకు ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనరు కోర్టును కోరారు.

# 19 నుంచి 40వ రాజీవ్‌గాంధీ క్రికెట్ ఛాంపియన్‌షిప్

హైరాబాద్ (సైఫాబాద్), జనవరి 2, ప్రభాతవార్త: 40వ రాజీవ్‌గాంధీ ఆల్ ఇండియా అండర్-19 (డే అండ్ నైట్) 20-20 లీగ్ క్రికెట్ చాంపియన్ షిప్-2023 ఈ నెల19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్నామని రాజ్యసభ మాజీ సభ్యుడు, ఎఐసిసి కార్యదర్శి వి.హనుమంత రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్‌లోని ఫతేమైదాన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 19న ప్రారంభ మ్యాచ్ అంబర్‌పేటలోని వాటర్‌వర్క్స్ క్రీడామైదానంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారిక్ అన్వర్ ప్రారంభిస్తారని చెప్పారు. నగరంలోని వాటర్ వర్క్స్ గ్రౌండ్, విజయానంద్ గ్రౌండ్, ఎల్బి స్టేడియంలో దేశ, విదేశాల నుంచి వచ్చే 14 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయన్నారు. శ్రీలంక, బంగ్లాదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, హర్యానా, ఢిల్లీ, బీహార్, విదర్భ, చెన్నై, మహారాష్ట్ర, సిఎఫ్ఐ, హైదరాబాద్ జట్లు పాల్గొంటున్నాయని, ఈ చాంపియన్‌షిప్‌ను విజయవంతం చేయాలని క్రీడాభిమానులకు ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాజీవ్‌గాంధీ పేరిట ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అవినాష్, శ్రీకాంత్‌గౌడ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పి.నారాయణస్వామి, సద్గురు, రజినీకాంత్, మహేందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వి.హనుమంతరావు తదితరులు

# సిగ్గుచేటు.. సమాజం ఎటు పోతోంది

## ఢిల్లీ ఘటనపై ఆవేదన వ్యక్తం చేసిన సిఎం కేజ్రీవాల్



న్యూఢిల్లీ, జనవరి 2: దేశ రాజధాని ఢిల్లీలో 20 ఏళ్ల యువతిని కారుతో ఈడ్చుకెళ్లిన ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఈ విషయంపై స్పందించారు. ఇది అత్యంత కిరాతకమైన చర్య అని వ్యాఖ్యానించారు. నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దారుణాలు చూసినప్పుడు సమాజం ఎటుపోతుందో అర్థం కావడం లేదని కేజ్రీవాల్ ఆవేదన వ్యక్తం చేశారు. యువతికి ఇలా జరగడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. తాగిన మత్తులో యువతిని కారుతో ఢీకొట్టి మృతదేహాన్ని, కిలోమీటర్ల దూరం ఈడ్చుకెళ్లిన ఈ ఘటనలో అయిదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు కేజ్రీవాల్ గుర్తు చేశారు. వారి వారి ఇళ్ల నుంచే అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.
యువతి మృతదేహానికి పోస్టుమార్టం జరుగుతోందన్నారు. తెల్లవారురూమున స్కూటీపై వెళుతున్న యువతిని తప్పతాగి కారులో వెళుతున్న యువకులు ఢీకొట్టారు. ఆమె కారు చక్రాల మధ్య ఇరుక్కున్న విషయాన్ని గుర్తించకుండా వాహనాన్ని కిలోమీటర్ల మేర తిప్పారు. ఈ కిరాతక ఘటనలో యువతి దుస్తులు చిరిగిపోయాయి. ఆమె మృతదేహం రోడ్డుపై నగ్నంగా లభ్యమవడం ఢిల్లీలో కలకలం రేపింది. అనంతరం పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-14

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2: రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 14 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,371పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 6408మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,77,619మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,184మంది కోలుకోగా (99.50శాతం)ఆదివారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 62కు చేరింది.


**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT2)**
1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001

**Case No. OA. 276/2021**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**KOTAK MAHINDRA BANK**
**VS**
**M/s. Cubatic Infra & Power Private Limited and Another**

To,
1. **Cubatic Infra & Power Private Limited.,** Rep by Sri Thiparthi Sathi Babu, O/o. Plot No. 17, 2nd Floor, Dwaraka Hieghts, Jubilee Enclave, Madhapur, Hyderabad - 500081.
2) **Sri Sri Thiparthi Sathi Babu,** S/o. Sri Suryanarayana Aged abour 60 years, Occ: Business, R/o. Plot No. 149, Eswar Villas, Nizampet Road, Kukatpally, Hyderabad - 500072.

**SUMMONS/SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION**

Whereas OA/276/2021 was listed before Hon'ble Presiding Officer/Registrar on **07/09/2022. (Date of Filing/Last date of Hearing).**

Whereas this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 23,27,853.01/- (Rupees Twenty Three Lakhs Twenty Seven Thousand Eight Hundred and Fifty Three and Paise one only)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer on **07-02-2023 at 10.30 A.M.** failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this date **31-12-2022..**

**Signature of the Officer Authorised to issue summons**


# కమాండ్ కంట్రోల్‌లో నూతన సంవత్సర వేడుకలు




నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సోమవారం కమాండ్ కంట్రోల్‌లో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల్ ఆనంద్

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: సిటీ పోలీసు విభాగం ఆధ్వర్యంలో సోమవారం నాడు బంజారా హిల్స్‌లో గల కమాండ్ కంట్రోల్‌లో నూతన సంవత్సర వేడు కలు ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా కొత్వాల్ ఆనంద్ కేక్ కట్ చేశారు. సిటీ పోలీసు విభాగం మినిస్టీరియల్ స్టాఫ్‌తో పాటు ఐటి సెల్, సిటీ పోలీసు అధికారుల సంఘం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించాయి. ఈ సందర్భంగా కొత్వాల్ ఆనంద్ మాట్లాడుతూ పోలీసులు నిత్యం విధుల్లో వుంటూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయ వద్దని కోరారు.
ఇందు కోసం అందుబాటులో వున్న వసతులను వాడుకోవాలని ఆయన కోరారు. ఈ ఏడాది కూడా సిటీ పోలీసు విభాగం మరింత మెరుగైన ఫలితాలు అందుకునేలా అందరు కలిసి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా విభాగం జాయింట్ సిపి రమేష్, ఎస్‌బి చీఫ్ విశ్వప్రసాద్ సహా ఇతర అ ధికారులు పాల్గొన్నారు.


**hmda** **హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
స్వర్ణజయంతి కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్ - 500 038

**బహిరంగ ప్రకటన ప్లానింగ్ విభాగము No.056759/LT/MED/FLT/U6/HMDA/2022**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, శ్రీ యామ అనూప్‌కుమార్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట మండలం, మురహరిపల్లి గ్రామములోని సర్వే నెం.లు 36/2/AA/AA, 36/2/A/AA, 36/2/A/E, 36/2/AA/E లలో 28326.89 చ.మీల విస్తీర్ణం గల భూములకు సంబంధించి గతంలో ఆమోదింపబడిన డ్రాఫ్ట్ లే అవుట్‌కు అదనపు చేర్పులు/మార్పులకు చెంది ఫైల్ నెం. 015488/MED/LT/U6/HMDA/20092018 ద్వారా దరఖాస్తును ఫైల్ చేసియున్నారు. కావున, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట మండలం, మురహరిపల్లి గ్రామము యందలి సర్వే నెం.లు 36/2/AA/AA, 36/2/A/AA, 36/2/A/E, 36/2/AA/E లలో గల 28326.89 చ.మీ. విస్తీర్ణం గల భూముల విషయంలో గతంలో ఆమోదింపబడిన డ్రాఫ్ట్ లే అవుట్ యందు గల సంప్, సెప్టిక్ ట్యాంకుల తరలింపు మరియు ఖాళీ ప్రదేశంలో మార్పులకు సంబంధించి ప్లాట్ల యజమానులు/ కొనుగోలుదారులు/ ఒప్పందదారులకు ఏవైనా అభ్యంతరాలు/సలహాలు ఉన్నట్లయితే, వాటిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోగా వ్రాతపూర్వకంగా ఈ కార్యాలయానికి తెలుపుకొనవలెను. ఒకవేళ నిర్దేశిత సమయంలోగా అభ్యంతరాలు/సలహాలు స్వీకరింపబడని పక్షంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట మండలం, మురహరిపల్లి గ్రామంలోని సర్వే నెం.లు 36/2/AA/AA, 36/2/A/AA, 36/2/A/E, 36/2/AA/E లలో గతంలో ఆమోదింపబడిన డ్రాఫ్ట్ లే అవుట్‌లో ఆమోదింపబడిన 28326.89 చ.మీ. భూముల విషయంలో ఈ కార్యాలయంలో లభ్యంగా గల పత్రాలను పరిశీలించడం జరుగుతుంది.

DIPR No.10876-PP/CL/Advt/1/2022-23 తేది: 02.01.2023 సం/- మెట్రోపాలిటన్ కమిషనర్ తరపున.

వార్త

ప్రముఖ రాజకీయ పక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.

-డి. టోక్వివిల్లి

# మద్యాన్ని పారద్రోలే మార్గమేలేదా?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహారిస్తున్నతీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎన్ని లక్షల కుటుంబాలు మద్యం రక్కసి కోరల్లో చిక్కుకొని చితికి పోతున్నాయో పాలకులకు తెలియందికాదు. కోట్లాది మంది ప్రజల ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుం దనే విషయం తెలియనివారు లేరు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. దేశంలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలకు అన్నిటికంటేముఖ్యంగా ప్రమాదాలకు మద్యం ప్రధాన కారణాల్లో ఒకటి అనేది వాస్తవం. వాస్తవంగా మానవజాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృత సందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాల నేదే. కానీ యేడాదికియేడాది మహాత్ముని వర్ధంతులు, జయంతులు క్రమం తప్పకుండా ఎంతో అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహించి పెంచి పోషిస్తున్నారంటే ఏమనుకోవాలి. మద్యం తాగండి, తాగించండి, ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు.సంపాదనకు ఎన్నో మార్గాలు ఉంటాయి. వ్యక్తు లకు కానీ, సంస్థలకు కానీ అందులో ప్రజలచేత ఎన్నుకో బడిన ప్రజాప్రభుత్వాలపై మరెంతో బాధ్యత ఉంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం, వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యానికి ప్రజాధనాన్ని నీళ్లల్లా ఖర్చుపెడుతూ మరొక పక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునేవిధంగా పాలకులే వ్యవహారిస్తుంటే ఎవరిని నిందించాలి. మహిళ లపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు, తదితర నేరాల్లో తొంభైశాతంపైగా మద్యం మత్తులో ఉన్నవారే అనే విషయం ప్రజలకు తెలియందికాదు. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులోకానీ, అంతకుముందు ఆ తర్వాత జరిగిన, జరుగుతున్న అత్యాచారాల్లో, హత్యల్లో కూడా నిందితులు మత్తులో తూగుతున్నవారే. ఇక ప్రమాదాల విషయాన్ని చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్నెంపున్నెం ఎరుగని అమాయకులను బలితీసుకుంటున్నారు. లక్షలాది కుటుం బాల్లో చిచ్చుపెడుతున్నారు. హైదరాబాద్ నగరంలో ఆంగ్ల సంవత్సరాది రోజు వేడుకల్లో భాగంగా జరిగిన ప్రమా దాల్లో ఇద్దరు అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపో యాయి. మద్యంమత్తులో కారు అతివేగంగా నడుపుతూ అదుపుతప్పి పాదచారులపైకి దూసుకువెళ్లింది. డివైడర్‌ని ఢీకొట్టి పల్టీలు కొట్టిన సంఘటనలో ఇద్దరుపాదచారులు చనిపోయారు. ఇక ఢిల్లీలో కొత్త సంవత్సరం వేళ జరిగిన సంఘటన అందరి హృదయాలను ద్రవించివేస్తున్నది. తప్పతాగిన కొందరు ఇష్టారాజ్యంగా కారును నడుపుతూ స్కూటీపై వెళ్తున్న ఒక యువతిని ఢీకొట్టారు. ఆమె కారు కింది భాగంలో ఇరుక్కుపోయింది. కనీసం ఏం జరిగిందో చూసే పరిస్థితిలో వారు లేరు. అలాగే దాదాపు నాలుగు కిలోమీటర్లు కారు కిందనే ఆ యువతిని ఈడ్చుకుంటూ పోయారు. తీవ్రమైన గాయాలతో మధ్యలోనే ఆమె ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. యువతి శరీరాన్ని ఈడ్చుకువెళ్తున్న దృశ్యాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అప్రమత్త మైన పోలీసు యంత్రాంగం ఐదుగురిని అరెస్టు చేశారు. డిసెంబరు 31తేదీ రాత్రంతా మద్యం తాగి కారు నడి పారనే సమాచారం తమకు ఉందని పోలీసువర్గాలు వివ రించాయి. మృతిచెందిన యువతికి నలుగురు చెల్లెల్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారని, తండ్రి మరణించారని, ఆ ఇంటికి ఆమెనే ఆధారమని పోలీసువర్గాలు చెబుతున్నా యి. అంతేకాదు ఆ యువతిని తమకారు ఢీకొన్న విష యం మాత్రమే తమకు తెలుసునని,కానీ ఆమె కారుకింద ఇరుక్కుపోయిందనే విషయం తమకు తెలియదని నింది తులు చెప్పున్నట్లు పోలీసువర్గాలు వివరిస్తున్నాయి.దేశంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతూనే ఉన్నాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతంకాకుండా పటిష్ట మైనచర్యలు తీసుకుంటామని పాలకులు ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నారు. ప్రమాదాల్లో శాశ్వతంగా అంగ వికలురై కుటుంబ సభ్యులకు భారమై,దుర్భరంగా జీవితం సాగిస్తున్న లక్షలాది మంది అభాగ్యులు ఎందరోఉన్నారు. రోడ్ల అభివృద్ధి చెందే కొద్దీ ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. వాస్తవంగా చూస్తే రోడ్లతోపాటు అత్యా ధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో కూడిన వాహనాలుకూడా కేవలం మద్యం తాగి నడపడం వల్ల మృత్యుకూపాలుగా మారుతున్నాయి.ఇన్ని అనర్థాలకు మూలమైన ఈ మద్యా న్ని పారద్రోలేందుకు పాలకులకు మనసు ఒప్పుకోకపోవ డం దురదృష్టకరం.మద్యపాన నిషేధం అమలు, ఆచరణ లో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో నిషేధించకుండా కేవలం కొన్నిరాష్ట్రాల్లోనే నిషే ధిస్తే ఆశించిన ప్రయోజనాలు చేకూరవనేది ఒక వాదన. అదివాస్తవమే కావచ్చు.అక్కడి నుంచి మద్యం వ్యాపా రులు నిషేధించిన రాష్ట్రాలకు మద్యాన్ని తరలించవచ్చు. మొన్న మద్యనిషేధం అమలులో ఉన్న బీహార్‌లో కూడా కల్తీ మద్యం తాగి ఇరవై మందికిపైగా ప్రాణాలు కోల్పో యారు. కానీ ఈ మద్యనిషేధం అనేది ఎక్కడో ఒక దగ్గర మొదలు కావాలి. దశలవారీగా తగ్గిస్తామని హామీ లిచ్చిన పెద్దలే యేడాదికేడాది మద్యపానాన్ని పెంచిపోషి స్తూ ప్రధాన ఆదాయవనరుగా మార్చుకోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం.

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

రాజకీయవేత్త అంటే ఉపన్యాసాలు పేదవారికి, ఉపకారాలు తనవారికి చేసేవాడు.



యస్వీజోగారావు

## ప్రజావాక్కు



### రాజకీయ ప్రలోభాలు

**పార్టీ సిద్ధాంతాలను** అనుసరించి ఒక పార్టీ నుంచి ఎన్నికై, ఆ తర్వాత మరో పార్టీలో చేరడం ప్రజాతీర్పును కాలరాసినట్లే అవుతుంది. అదిఅనైతికం, అప్రజాస్వామ్యం. ఒకవేళ పార్టీ మారా ల్సిన పరిస్థితి వస్తే తాను గెలిచిన పార్టీకి, శాసనసభత్వానికి రాజీనామా చేయడం కనీస ధర్మం. ప్రజలు ఎంతో విశ్వాసం తో ఓటు వేస్తారు. వారిని కాదని ప్రలోభాలకు లొంగిపోయి, పార్టీలు మార్చడం ప్రజలను మోసం చేసినట్లే అవుతుంది. ఇది ఏ ఒక్క పార్టీని వేలెత్తి చూపడం కాదు. ప్రస్తుతం మనదేశం లోని రాజకీయ పార్టీలు ఇదే పద్ధతిని అనుసరించడంతో దేశం లోఅయోమయ పరిస్థితినెలకొంది. కాళ్లు నొప్పులుపుట్టే విధంగా ఊరూరు తిరిగి, వేల రూపాయలను పెట్టి ఓటర్లను కొనడం కన్నా, స్టార్ హోటల్లో కూర్చొని గెలిచిన అభ్యర్థికి లక్షలు పోసి తనవైపునకు తిప్పుకోవడం సులభమైనపని. అందుకే కొందరు ఈ పద్ధతిని ఎంచుకొంటున్నారు. అడ్డంగా దొరికిపోయినవాళ్లు దొంగలు. చాకచక్యంతో వ్యవహరించి దొరకనివాళ్లు దొరలు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఇలా ఎందుకు జరుగుతోంది?

**ఉత్తర** భారతదేశంలోని చాలా రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉంది. కొన్నిరాష్ట్రాలలో అయితే రెండోసారి, మూడోసారి, ఏడో సారి ఇలా వరుసగా గెలుస్తూవస్తోంది. అక్కడి బిజెపి ప్రభుత్వా లు పాలనలో వైఫల్యం చెందుతున్నా ఎన్ని తప్పులు చేస్తున్నా తమను ఎన్ని తిప్పలు పెడుతున్నా ప్రజలు భరిస్తున్నారు. బిజెపికి తప్ప మరో పార్టీకి అవకాశం ఇవ్వడం లేదు. బిజెపినే నమ్ముకుంటున్నారు. పాలకులుగా మళ్లీ మళ్లీ వారినే ఎన్నుకుం టున్నారు. ఇందుకు గల కారణాలేమిటో ప్రతిపక్ష పార్టీల వారు ఆలోచించుకోవాలి. ముందుందు ఇలాజరగకుండాజాగ్రత్త పడాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

**ప్రభుత్వాలు** మారినా, పథకాలు మారినా ప్రభుత్వ ఆస్పత్రుల తీరు మారడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్యపరికరాల కొరత, వైద్యుల్లో సమయ పాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, దేశాలు అవలంబి స్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకు రావాలి.

-ఎస్.రామారావు, శ్రీకాకుళం జిల్లా

### ఎవరిని మభ్యపెడుతున్నారు?

రాజధాని కాకపోతే విశాఖను రాష్ట్రంగా ప్రకటించాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు అంటున్నారు. మరి మూడు రాజధానుల తీర్మానాన్నిఎందుకు ఉపసంహరించుకున్నారు? అందుకు మంత్రి గా ధర్మాన కూడా బాధ్యులేకదా? అభివృద్ధి చేసిన హైదరాబాద్ వదులుకున్నాం అన్ని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అది మీ నిర్వాకం కాదా? సుదీర్ఘకాలం మంత్రిగా ఉండి మీరు శ్రీకా కుళం జిల్లాకు ఒకపరిశ్రమనైనా ఎందుకు తీసుకు రాలేకపోతు న్నారు? విశాఖరాజధాని అయితేనరసన్నపేటకు ఒరిగేదేముంది? అమరావతి రాజధానిగా వద్దు అనుకుంటే అక్కడే ఎందుకు అ సెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారు? అక్కడు సచివాలయం, హైకోర్టు ఎందుకు కొనసాగుతున్నాయి? కర్నూలు న్యాయరాజ ధాని అనికర్నూలు ప్రజలను రెచ్చగొట్టి అభాసు పాలయ్యారు! ఇలాంటి దివాలాకోరు ఆలోచనలతో ప్రజలను మభ్యపెట్టాలను కుంటే భంగపాటు తప్పదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ముష్కరమూకలపై ఉక్కుపాదం మోపాలి

**మూడుదశాబ్దాల** పాటు ఉగ్రవాదుల ఆగడాలతో రావణకాష్టంలా రగిలిన కశ్మీర్ లోయలో ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతు న్నాయి. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బలగాలను వెనక్కి రప్పిస్తూ త్వరలోనే అక్కడ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి సన్నాహా లు చేస్తోంది. ఈ నేపథ్యంలో కశ్మీరీ పండిట్ వర్గానికి చెందిన ప్రభుత్వఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని కొన్ని ఉగ్రవాద సంస్థ లు దాడులు చేస్తుండడం తిరిగి పాత పరిస్థితులు పునరావృతం అవుతున్నట్లు అనిపిస్తోంది. 56మంది ఉద్యోగులపేర్లతో ఈ ఉగ్ర వాదసంస్థలు ఒకహిట్‌లిస్ట్‌ను విడుదల చేయగా కాశ్మీరీ పండిట్ల కుటుంబాలలో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### శంఖుస్థాపనలతో ప్రజాధనం వృధా!

**రాష్ట్ర** ముఖ్యమంత్రి ఎన్నికలు దగ్గర పడుతుండడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జనాన్ని తరలించి, భారీ సభలు నిర్వ హించి మరీ శంఖుస్థాపనలు చేస్తున్నారు. అయితే గత మూడు న్నరసంవత్సరాలుగా శంఖుస్థాపనలు చేసిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా పురుడుపోసుకున్న దాఖలాలు లేవు. గత ప్రభుత్వంలో మొదలు పెట్టి తుదిదశకు వచ్చిన వాటిలో కొన్నింటిని మాత్రమే పూర్తిచేసి అదీతమ ఘనకార్యంగా ప్రచారం చేసుకుంటున్నారు. పూర్తి చేయవలసినవి చాలా ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. ఇక బడ్జెట్ కేటాయింపులు లేకుండా శంఖుస్థాపనలుచేయ డం కేవలం అప్పులు తెచ్చుకోవడానికే అంటే అతిశయోక్తికాదు.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రచార ఆర్భాటాలకే ప్రభుత్వ పథకాలు పరిమితమా?

*భారతదేశంలో 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ ఉత్పత్తిలో మిల్లెట్లకు ప్రపంచ కేంద్రంగా మారడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లలో అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికిపైగా సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగిన చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతుకు సరైన విత్తనం ఇవ్వడం లేదు. రైతులకు విత్తనం అందుబాటులో లేక సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు. మిల్లెట్స్ సంవత్సరం 2023 సురక్షితమైన, స్థిరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు దిశగా సామూహిక ఉద్యమాన్ని ప్రారంభించాలని పౌర సమాజం అలాగే ప్రభుత్వం ఆకాంక్షించాలి.*

**డా.ముచ్చుకోట సురేష్‌బాబు**

ప్రపంచవ్యాప్తంగా 70 కంటే ఎక్కువ దేశాల మద్దతుతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించడానికి ప్రధాన మంత్రి దార్శనికత, చొరవ దారి తీసిందని జబ్బలు చరుచుకుంటు న్నారు. సుస్థిర వ్యవసాయంలో మిల్లెట్ల ముఖ్యమైన పాత్ర, స్మార్ట్ సూపర్‌ఫుడ్‌గా, దాని ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడంలో ఇది సహాయపడుతుందని కేంద్ర ప్రభు త్వం భావిస్తున్నది. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ 2023ని ప్రారంభించేందుకు ఐక్యరాజ్యసమితి, ఆహార, వ్యవసాయ సంస్థను అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరంగా గుర్తించడంలో సభ్య దేశాలు అందించిన మద్దతుకు కేంద్ర ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. మిల్లెట్‌లు మానవులు పండించే తొలి పంటలలో ఒకటి. పోషకాల ముఖ్యమైన మూలం అని తెలియచేసిన ప్రధాన మంత్రి, భవి ష్యత్తు కోసం దీనిని ఆహార ఎంపికగా మార్చాలని నొక్కి చెప్పారు. ఆహార భద్రతకు సంబంధించిన సవాళ్లను ప్రధానమంత్రి ప్రస్తా విస్తూ, శతాబ్దానికి ఒకసారి వచ్చే మహమ్మారి అలాగే ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుతున్న సంఘర్షణలను ప్రస్తావించారు. వాతా వరణ మార్పు ఆహార లభ్యత ఎలా ప్రభావితం చేస్తుందో ఆయన స్పష్టం చేశారు. తృణధాన్యాలు ప్రపంచ ఉద్యమం ఆహార భద్రత దిశలో ఒక ముఖ్యమైన ముందడుగు అని గుర్తుచేస్తూ, చిరుధాన్యా లు సులభంగా పెరగగలవని, వాతావరణాన్ని కరవును తట్టుకోగల వని ప్రధాని మంత్రి తెలియచేశారు. మిల్లెట్లు సమతుల్య పోషకా హారం అందిస్తాయని, సహజ వ్యవసాయ విధానాలకు అనుగు ణంగా తక్కువ నీరు అవసరమని అన్నారు. మిల్లెట్స్ పండించడం రైతులకు, సమాజానికి అలాగే వాతావరణానికి ఎంతో మేలు చేకూరుస్తుంది. వాస్తవానికి తృణధాన్యాల వినియోగం గత పది సంవత్సరాలుగా దారుణంగా పడిపోయింది. ఒకప్పుడు దక్షిణాది రాష్ట్రాలు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో రాగులు, కొర్రలు, సజ్జలు, జొన్నలు ఆహారంగా ఉండేవి. పది సంవత్సరాల కిందట 8.6 లక్షల హెక్టార్లలో తృణధాన్యాలు పండించేవారు. ఇప్పుడు కేవలం 1.86 లక్షల హెక్టార్లకు పరి మితమయింది. ఫార్మర్స్ ఇంట్రెస్ట్ గ్రూప్ అలాగే రాష్ట్రాల మిల్లెట్ బోర్డులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమ యింది. దేశంలో రెండు విడతలుగా 25 కోట్ల సాయిల్ హెల్త్ కార్డ్స్ ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా రైతులకు ఎంత మేరకు ఉపయోగపడుతుందో తెలుస్తూనే ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క భూసార పరీక్ష చేపట్టని రాష్ట్రాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో సేంద్రియ కర్బనం పూర్తిగా తగ్గింది. పర్యావరణ వ్యవస్థ అనగా భౌతికవ్యవస్థలు లేదా జీవ క్రియలకు అస్థిరత, అసమానత, హాని లేదా అసౌకర్యం కలిగించే విధంగా కలుషితాలను పర్యావరణంలోకి విడుదల చేయడాన్ని కాలుష్యం అంటారు. జాతీయ మట్టి సర్వే- భూ వినియోగ ప్రణాళిక సంస్థ స్థానిక సాగు భూములు, తీరుతెన్నులు, వాతా వరణ పరిస్థితులను బట్టి ఏయే పంటలు సాగు చేసుకుంటే ఫలి తం బాగుంటుందని సూచనలు ఇస్తున్నారు. ఈ మధ్యవారు ప్రచు రించిన నివేదికలో తెలుగురాష్ట్రాల్లో భూముల్లో సేంద్రియ కర్బనం



అడుగంటిందని, ఇప్పటికైనా ప్రభుత్వం, రైతులు జాగ్రత్తపడి సేంద్రియ కర్బనాన్ని కనీసం 0.7 కైనా పెంచుకోకపోతే భూములు సాగు యోగ్యం కాకుండా పోతాయని హెచ్చరించారు. భూమిని నమ్ముకోవడం అంటే, పంట భూములు, ప్రకృతి, సేంద్రియ వ్యవ సాయం చేస్తూ సేంద్రియ కర్బనాన్ని పెంపొందించుకోవడం. భూమి ఆరోగ్యానికి సేంద్రియ కర్బనం ఒక ముఖ్య సూచిక. మన భూము ల్లో 0.5 శాతం కన్నా సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడం కష్టసాధ్యమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే రసాయనిక ఎరువులకు పూర్తిగా స్వస్తి పలికి ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ఆచరిస్తున్న కొందరు రైతులుమాత్రం 2.0 శాతం వరకు పెంచుకోవడం సాధ్యమేనని నిరూపిస్తున్నారు. తక్కువ ఖర్చుతో, స్వల్పకాలంలోనే సేంద్రియ కర్బనాన్ని పెంచుకునే అనేక మార్గాలు న్నాయని సూచిస్తున్నారు. శ్రమ తక్కువ ఫలితం ఎక్కువగా ఉండా లని రైతులు భయంకరమైన గడ్డి మందుల వినియోగం చేపడుతు న్నారు. కలుపు మొక్కల నివారణకు కూలీలు దొరకడం కష్ట సాధ్యం. అలాగే దొరికినా ఎక్కువ కూలీ అడగడంతో గిట్టుబాటు కాక సంవత్సరం వరకు కలుపు రాకుండా ఉండడానికి గడ్డి, తుంగ, పార్థీనియం, పూలగడ్డి, గారభ తదితర నివారణకు ప్రత్యామ్నాయం లేక భూమి నిస్సారమైపోతుంది. వ్యవసాయం ఏక పంటగా మారితే మన ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆహార వైవిధ్యాన్ని పెంచడానికి తృణధాన్యాలు మంచి మార్గమని సూచిం చినా ప్రయోజనం లేదు. రైతులకు ప్రోత్సాహకాలు అలాగే మంచి విత్తనం, కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. గ్రామాల్లో పాడి తక్కువై, జొన్న, సజ్జ, రాగి, కొర్ర పంట తక్కువైంది. మానవులు పండించిన తొలి పంటలలో మిల్లెట్‌లకు అద్భుతమైన చరిత్ర ఉంది. గతంలో అవి ఒక ముఖ్య మైన ఆహార వనరుగా ఉండేవి. అయితే వాటిని భవిష్యత్తు కోసం ఆహార ఎంపికగా మార్చడం ఈ కాలపు అవసరం. ఈ శతాబ్దానికి సంభవించిన మహమ్మారి సంఘర్షణ పరిస్థితులను అనుసరించి ఆహార భద్రత ఇప్పటికీ ఆందోళన కలిగిస్తుంది. వాతావరణ మార్పు, ఆహార లభ్యత కూడా ప్రభావితం చేస్తుంది. అటువంటి సమయంలో మిల్లెట్లకు సంబంధించిన ప్రపంచ ఉద్యమం ఒక ముఖ్యమైన దశ. ఎందుకంటే తృణధాన్యాలు పెరగడం సులభం. వాతావరణాన్ని తట్టుకోగలవు. కరవును తట్టుకోగలవు. చిరుధాన్యా లు వినియోగదారునికి, సాగుదారునికి, వాతావరణానికి మేలు చేస్తాయి. ప్రజలకు, వినియోగదారులకు సమతుల్య పోషణ అందిస్తాయి. ఈ పంటల సాగు ద్వారా రైతులకు భూమి సారవం తమవుతుంది. అలాగే పర్యావరణానికి ప్రయోజనం చేకూరుస్తా యి. ఎందుకంటే వాటికి తక్కువ నీరు అవసరం. సహజ వ్యవ సాయ విధానాలకు అనుకూలంగా ఉంటుంది. వ్యవసాయం ఏక పంటగా మారితే, అది మన ఆరోగ్యం, భూముల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. భారతదేశంలో 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ ఉత్పత్తిలో మిల్లెట్లకు ప్రపంచ కేంద్రంగా మారడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లలో అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికిపైగా సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగిన చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతుకు సరైన విత్తనం ఇవ్వడం లేదు. రైతులకు విత్తనం అందుబాటులో లేక సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నా రు. రైతు భరోసా కేంద్రాల్లో, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొర కడం లేదు. మిల్లెట్స్ సంవత్సరం 2023 సురక్షితమైన, స్థిరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు దిశగా సామూహిక ఉద్యమాన్ని ప్రారం భించాలని పౌర సమాజం అలాగే ప్రభుత్వం ఆకాంక్షించాలి. ●

# కృష్ణా ప్రాజెక్టులపై చిన్నచూపు!

**జె.వానుము**

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై మరోసారి రాజకీయ దుమారం రేగుతున్నది. ప్రధానంగా కృష్ణా నదీ ప్రాంతంలో ఎపి చేపడుతున్న పలు ప్రాజెక్టుల నేపథ్యంలో ఇప్పుడు మళ్లీ చర్చకు ఆస్కారం కలిగింది. తెలుగు రాష్ట్రాల మధ్య ఈ పంచాయతీలు ముదురుతున్నాయి. తొలి నాళ్లలో తెలుగురాష్ట్రాల్లో సిఎంల మధ్య సంబంధాలు బాగానే నడిచినా, కొంతకాలంగా సఖ్యత ఆనవాళ్లు కనిపించడం లేదు. ఇదిలావుండగా రాష్ట్రాల మధ్య వివాదాలను, తగాదాలను పరి ష్కరించడంలో కేంద్రప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తు న్నది. కావాలనే రెండు రాష్ట్రాల జుట్లు ముడేసి రాజకీయ చద రంగం ఆడుతున్నది. తద్వారా రాష్ట్రాల సాగునీటి ప్రయోజనా లను దెబ్బతీస్తున్నది. ప్రధానంగా తెలంగాణ సాగునీటి అవస రాలు నెరవేర్చడం లేదు. కృష్ణా జలాల వివాదం పరిష్కారానికి బ్రిజేష్‌కుమార్ కమిషన్ వేసి 15ఏళు. అయినా నేటికీ కొలిక్కి రాలేదు. ఆ కమిషన్‌ను పరిష్కారం చేయనివ్వకుండా కేంద్రప్రభు త్వం అడ్డుపడుతున్నది. స్వార్థరాజకీయాల కోసం తాత్సారం చేస్తున్నది. అపెక్స్ బోర్డులో కేంద్ర సాగునీటి శాఖమంత్రితోపాటు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ, సభ్యులూ ఉండి ఒత్తిడి చేస్తున్నా, పరిష్కారాన్ని చూపడంలోకేంద్రం చొరవ అంతంతే. మరోవైపున రాష్ట్రంలోని బిజెపి తన బాధ్యతను మరిచింది. కేంద్రంపై ఒత్తిడి చేయకుండా దుందుడుకు విమర్శలుచేస్తున్నది. నాలుగేళ్లుగా కృష్ణా జలాల పంపిణీ ఆంధ్రా, తెలంగాణకు కేటాయించడానికి నిర్ణయించిన విషయం కూడా పెండింగ్‌లోనే ఉన్నది. కృష్ణా బేసిన్‌లో మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలు పూర్తిగా ఉన్నా యి. బచావత్ ట్రిబ్యునల్ 1976, మేలో చేసిన అవార్డ్ ప్రకారం తెలంగాణకు 299 టిఎంసిలు, ఆంధ్రాకు 512 టిఎంసిలు కేటాయించారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కనీసం తెలంగాణకు



300 టిఎంసిలైనా అవార్డ్ చేయాల్సి ఉంది. ఏళ్లుగా తీర్పు ఇవ్వక పోవడంతో మహబూబ్‌నగర్‌లో నాలుగు ప్రాజెక్టులు కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్‌తోపాటు పాలమూరు ఎత్తి పోతల, ఆర్డీఎస్ విస్తరణ, ఆలంపూర్ లిఫ్టు, పులిచింతల, ఎడమ కాలువ, నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ ప్రాజెక్టుల నిర్మాణాలు మొదలెట్టారు. వీటికి ఎలాంటి ఆటంకాలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం రీడిజైన్ పేరుతో కాళేశ్వరం, సీతారామసాగర్, పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టులను చేపట్టింది. కాగా సర్కారు దృష్టి గత మూడేళ్లుగా కాళేశ్వరంపైనే ఉంచి పనులు సాగిస్తున్నది. పాల మూరు ఎత్తిపోతలకు రూ.85వేల కోట్లు వ్యయం చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.6వేలకోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. దీనికితోడు డిండి ప్రాజెక్టు రూ.5,600కోట్లతో శ్రీకారంచుట్టారు. శ్రీశైలం సొరంగమార్గం ద్వారా నల్గొండకు నీరివ్వాల్సి ఉండగా, 43 కిలోమీటర్ల టన్నెల్‌కుగాను 10 కిలోమీటర్ల మేర పనులు ఇంకా పూర్తికాలేదు. ఏళ్లుగా కాలయాపన చేస్తూ అలాగే ఉంచే శారు. సొరంగమార్గం పూర్తయితే గ్రావిటి ద్వారా నల్గొండ జిల్లాకు 5.5లక్షల ఎకరాలకు నీరిచ్చేఅవకాశం ఉంది. టన్నెల్‌ను పూర్తిగా తవ్వకపోవడంతో ప్రభుత్వం రూ.10వేల కోట్లు అదనపు భారాన్ని మోయాల్సి వస్తున్నది. దీంతో సొరంగాన్ని త్వరితగతిన పూర్తిచేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రైతు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పూర్తయిన ప్రాజెక్టుల బ్రాంచ్‌కెనాళ్లు, ఫీల్డ్ కెనాళ్లు తవ్వని నేపథ్యంలో పూర్తి ఆయ కట్టు సాగులోకి రావడంలేదు. తద్వారా వేల కోట్ల పెట్టుబడితో ప్రాజెక్టులు కట్టినా ప్రజాప్రయోజనాలు నెరవేరడంలేదు. ఏళ్లతర బడి పెండింగ్‌లో పెట్టడం మూలంగా రాష్ట్రాల మధ్య తగాదాలు పెరుగుతున్నాయి. ఒకవైపు మెట్ట ప్రాంతాల రైతులు, ప్రజలు నీరువస్తుందనే ఆశతో ఎదురుచూస్తూ నిరాశకు గురై వలసలు పోతున్న దుస్థితి. రుణగ్రస్తులైన రైతులు ఆత్మహత్యలకు పాల్ప డుతున్న పరిస్థితి. కృష్ణానదిపై చేపట్టిన ప్రాజెక్టులు, లిఫ్టులు సత్వరమే పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# బలహీనవర్గాల విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే

**తండ సదానందం**

విద్య ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను చదును చేయాలని సమాజ పరివర్తనే లక్ష్యంగా, విద్య ద్వారానే బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమని తలచి, 18వ శతాబ్దపు మధ్య యుగపుకాలంలోనే విద్యాప్రాముఖ్యతను గ్రహించి విద్యాభివృద్ధికోసం, సమాజం మార్పుకోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు మహాత్మాజ్యోతిబాపూలే, సావిత్రి బాయి పూలే దంపతులు. ఆ రోజుల్లో విద్య నుంచి దూరం పెట్ట బడిన వారు శూద్రులు, దళితులు, స్త్రీలు. వీరికి సంబంధించిన విద్యపై ఎన్నో కఠినమైన ఆంక్షలు విధించడం జరిగింది. స్త్రీల విద్యపై నిషేధం, బాల్యవివాహాలు, అంటరానితనం, మూఢనమ్మ కాల వంటి సామాజిక రుగ్మతలపై ప్రజలను చైతన్యపరచడానికి, ఆ క్రమంలో బ్రాహ్మణీయ ఆధిపత్యకులాల దౌర్జన్యానికి వ్యతిరేకం గా ధైర్యంగా ప్రాణాలను పణంగాపెట్టి నిలబడి, బలహీనవర్గాలకు ముఖ్యంగా స్త్రీలకు విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే. భర్త మహాత్మ జ్యోతిబాపూలే నుండి విద్య నేర్చుకుని ఎన్నో ఆటంకాలు, అవరోధాలు హత్యాప్రయత్నాలు చేసినప్పటికీ వెనుకడుగు వేయ కుండా స్త్రీల విద్య అభివృద్ధికి కృషిచేసిన దారిదీపం, విద్యాక్రాంతి రేఖ సావిత్రిబాయి పూలే. సావిత్రిబాయి పూలే 1831 జనవరి మూడో తేదీన దక్షిణ మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయా గావ్ నీ అనే చిన్న పల్లెటూరిలో కండోజినేవారే పాటిల్, లక్ష్మీబాయి పుణ్యదంపతులకు మాలికులంలో జన్మించారు. వారి తండ్రి కండోజి చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన తగాదాలను పరిష్కరిస్తూ కష్టాల్లో ఉన్న నిరుపేదలకు, నిస్సహాయులకు సహాయం చేస్తూ, ప్రజలందరిచే గౌరవింపబడేవారు. నిర్భాగ్యులకు, నిస్సాయులకు సావిత్రిబాయి పూలే ఇల్లు ఆశ్రయం కల్పించేది. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్న చందంగా సావిత్రిబాయి చిన్నప్పటి నుంచి అల్లరి, చలాకీగా ఉంటూ బాల్యం నుండే సమాజసేవ, నాయకత్వ లక్షణాలు తండ్రి నుండి అలవర్చుకుంది. చిన్నప్పటి నుండి తల్లి దండ్రులకు వారి పనులలో సహాయం చేస్తూ ధైర్యంగా, నిర్భయం గా ఉండేది. క్రీస్తు శకం 1840లో 9 సంవత్సరాల సావిత్రిబాయి పూలే వివాహం 13 సంవత్సరాల జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది. సావిత్రిబాయి మనస్తత్వం, స్నేహశీలి, కలుపుగోలు మనిషి కావడం చేత అత్తవారింట అందరి మనసులను దోచు కుంది. జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలేలు స్నేహితులుగా పెరి గారు. ఇద్దరు కూడా ఒకరి అడుగుజాడల్లో ఒకరు నడుస్తూ కష్ట నష్టాలలో పలుపంచుకుంటూ ఆదర్శ భార్యభర్తలుగా నిలిచారు. బాధితులకు పీడితులకు సహాయంగా ఉంటూ ప్రజలను చైతన్య వంతులను చేసేవారు. అందరికీ చదువును అందించే దిశలో ముం దుండేవారు. ఆనాడు సమాజంలోని దళితులు, పీడితుల జీవితా లలో వెలుగు నింపేందుకు అవసరమైన చదువును అందించే ఉద్య మం మొదలుపెట్టారు. అపారమైన మేధస్సు, పనిచేసే స్వభావం కలిగిన జ్యోతిబా పూలే పుస్తకాలు చదువుకోవడం అలవాటు చేసు కున్నాడు. అప్పుడే స్త్రీలకు చదువు తప్పనిసరి అన్న విషయాన్ని గుర్తించాడు. ఆయన ఆలోచనలన్నీ స్త్రీలచదువు పట్ల కొనసాగాయి. ఆక్రమంలోనేసావిత్రి ని కూడా చదివించా లని అనుకున్నారు. చదువుకోవాలని ఆమెతో ప్రస్తావించ గా మొదట ఆమె నిరాకరించినప్పటికీ మనిషి చదువులేక పోతే అసంపూర్ణంగా ఉంటాడన్న విష యాన్ని గుర్తించిం ది. ప్రతి ఆడపిల్లకు చదువు అవసరం. ఆ రోజుల్లో చదువు కోడం సాధ్యమయ్యే దికాదు. ఎన్నో



నేడు సావిత్రిబాయి పూలే జయంతి

తర్జనభర్జనల అనంతరం ఆమె ఇంట్లోనే చదువుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. స్త్రీ విద్యా అవశ్యకతను అనుభవపూర్వ కంగా గుర్తించిన పూలే 1848లో స్త్రీల కోసం పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. స్త్రీ విద్య పాపం అనుకునే బ్రాహ్మ ణీయ భావజాలంపై పోరాటం మొదలుపెట్టారు. ఆరోజుల్లో స్త్రీలజీవితం కష్టాల కడలి. స్త్రీల పట్ల నీచమైన అభిప్రాయాలను కలిగి ఉండేవారు. సకల అరిష్టాలకు స్త్రీ మూలం అని నమ్మేవారు. ఇలా స్త్రీల పట్ల నీచమైన అభిప్రాయాలను కలిగి ఉండటాన్ని సావిత్రిబాయి పూలే గ్రహించింది. బ్రాహ్మణీయ అగ్రకుల ఆధి పత్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటానికి విద్యను ఆయు ధంగా చేసుకుంది. జ్యోతిబాపూలే తోడుగా స్త్రీవిద్య కోసం, స్త్రీ సంక్షేమం కోసం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం అడుగు ముందుకు వేసింది. చదువు నేర్చుకునే క్రమంలో ఆమె ఎన్నో పుస్తకాలు చదివి ఎంత దారుణ స్థితిలో ఉందో అర్థం చేసుకుంది. సమాజంలోని వివక్షతలకు చలించిపోయిన సావిత్రిబాయి మనసులో సమాజం కోసం ఏదో ఒకటి చేయాలన్న కోరిక దృఢంగా బలపడసాగింది. ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలి అనుకుంది. స్త్రీలకు విద్యా గ్రంథాన్ని పూయాలనుకుంది. 1848లో ఒక పాఠశాల స్థాపించాక, 1851లో పూణెలో అమ్మాయిల కోసం మరో స్కూలు ప్రారంభిం చారు. అనతికాలంలోనే పాఠశాలలన్నీ ప్రగతి పథంలోకి రావడం వల్ల ప్రజలు నెమ్మదినెమ్మదిగా పిల్లలను పాఠశాలకు పంపించడం మొదలు పెట్టారు. ఇలా మెల్లమెల్లగా పూలేదంపతులు 18 స్కూళ్ల ను ప్రారంభించారు. సావిత్రిబాయి పూలే చేస్తున్నటువంటి బృహ త్తర కార్యాన్ని ప్రశంసించాల్సిందిపోయి, సహించలేక బాలికలకు చదువా? కింది కులాల వారు చదువుకుంటే ఆర్థికవ్యవస్థ తారు మారు అవుతాయని, వాళ్లు జ్ఞానవంతులవుతారని భయం. ఎన్నో బాధలను, కష్టనష్టాలను ఎదుర్కొంటూ పూలే దంపతులు స్కూళ్ల ను కొనసాగించారు. ఆత్మహత్య చేసుకోబోతున్న కాశీభాయి అనే వితంతు మహిళను కాపాడి పురిటి నొప్పుల్లోనే యశ్వంతరావు అనే కుమారుడ్ని దత్తత తీసుకొని పెంచి పెద్దచేశారు. 1876-77లో మహారాష్ట్రలో భయంకరమైన కరవువచ్చి తిండిలేక ప్రజ లంతా ఆకలితో చస్తున్న సందర్భంలో సత్యశోధక్, సమాజ్ అనే సంస్థ ద్వారా అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. సావిత్రిబాయి పూలేఒక మంచి ఉపాధ్యాయులు మాత్రమేకాకుండా, సమాజ సేవిక మాత్రమే కాదు మంచి కవియిత్రి కూడా. ఆమె రచించిన మొత్తం ఆరుపుస్తకాలు అందులో రెండు కావ్య సంగ్ర హాలు. ఆమె రచించినటువంటి కావ్య పుష్పాలు అనే సంపుటి చాలా గొప్పది. కులం, మతం పేరుతో సాగించే దురాచారాలు, దళితులపై, మహిళలపై జరిపిన అవమానాలు, అత్యాచారాల నుండి పీడితులను విముక్తి చేయడం కొరకు ప్రజలకు విద్యాబోధన ప్రారంభించారు. తన సొంత జీవితాన్ని పట్టించుకోకుండా సమాజం పట్ల బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించిన వారు సావిత్రిబాయి పూలే దంపతులు. 1897లో పూణెలో ప్లేగ్‌వ్యాధి ప్రబలంగా వచ్చింది. జీవితాంతం ఇతరుల బాగుకోసం అలుపెరుగక పోరాడిన సావిత్రిబాయి పూలే ప్లేగ్ వ్యాధి సోకి మృత్యువుతో పోరాడలేక 1897 మార్చి 10వ తేదీన తుదిశ్వాస విడిచింది. ●

# కొత్త యేడాది అంత ఈజీ కాదంటున్న ఐఎంఎఫ్ ఎండి

**న్యూఢిల్లీ, జనవరి 2:** 2023 ప్రపంచ దేశాలకు టఫ్‌గానే నడుస్తుందని తెలుస్తోంది. గ్లోబల్ ఎకానమీకి గ్రోత్ ఇంజిన్లుగా ఉన్న అమెరికా, యూరప్, చైనాలకు ఇది కఠినమైన యేడాదిగా ఉండబోతోందని ఐఎంఎఫ్ ప్రతినిధి వెల్లడించారు. ఇది మనం విడిచిపెట్టిన 2022 కంటే కఠినంగా ఉంటుందని ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా 'ఫేస్ ది నేషన్' పేరుతో నిర్వహించిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ప్రపంచంలో మూడు పెద్ద ఆర్థిక వ్యవస్థలైన యుఎస్, యూరోపియన్ యూనియన్, చైనాలు ఏకకాలంలో మందగమనాన్ని చూడడం తీవ్రతకు అద్దంపడుతోందని క్రిస్టాలినా వెల్లడించారు. అందుకే అక్టోబరు నెలలో 2023 ప్రపంచ ఆర్థిక వృద్ధిపై అంచనాలను తగ్గించింది. ధరల ఒత్తిడి నుంచి రష్యా దండయాత్ర వరకు ఉన్న అనేక అంతర్జాతీయ కారణాలు ఆర్థిక వ్యవస్థలను కిందకు లాగుతూనే ఉన్నాయి. గతంలో చైనా అనుసరించిన జీరో కొవిడ్ పాలసీ వల్ల చాలా పరిశ్రమలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. దీనికి తోడు ఉత్పత్తి మందగించడంతో అంతర్జాతీయంగా ఆ ప్రభావం పడింది. ఈ షాక్ నుంచి దిగ్గజ కంపెనీలు కోలుకోకముందే కరోనా కొత్త వేరియంట్ చైనాను అల్లాడిస్తోంది. రోజూ లక్షల్లో ప్రజలు వైరస్ బారినపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. వేల సంఖ్యలో ప్రజలు మరణిస్తున్నారనే వార్తలు మళ్లీ ప్రపంచంలోని ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. యుఎస్ మార్కెట్ ప్రస్తుతం స్టేబుల్‌గా ఉందని, మాంద్యాన్ని నివారించవచ్చని ఆమె అన్నారు. దీనికి తోడు అక్కడ లేబర్ మార్కెట్ కూడా బలంగా ఉన్నట్లు చెప్పారు. ఫెడ్ చర్యలు చేపట్టినప్పటికీ 2022లో అమెరికాలో ద్రవ్యోల్బణం రేటు అమాంతం పెరిగింది. నిర్దేశిత లక్ష్యానికి మూడు రెట్లు రేటు చేరుకోవడం ఆందోళనకు దారితీసింది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి ఫెడ్ వడ్డీరేట్లను ఎక్కువ కాలం కఠినంగా ఉంచవలసి ఉంటుందని జార్జివా చెప్పారు. 1980 తర్వాత ఇంత దూకుడుగా రేట్లను పెంచడం ఇప్పుడు కొనసాగుతోంది. వడ్డీరేటు ఏకంగా మార్చిలో సున్నా నుంచి 4.50 శాతానికి పెంచడం జరిగింది.



## విదేశీయులకు షాక్ ఇచ్చిన కెనడా నివాస స్థలాల కొనుగోలుకు రెండేళ్లపాటు నిషేధం

**కెనడా, జనవరి 2:** కెనడాలో ఉండే విదేశీయులకు ఆ దేశ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. తమ దేశంలో విదేశీయులు నివాస స్థలాలు కొనుగోలు చేయకుండా రెండేళ్లపాటు నిషేధం విధించింది. ఈ నిబంధన జనవరి 1, 2023 నుంచి అమల్లోకి వచ్చింది. కెనడాలో స్థానికులకు ఇల్లు దొరకడం లేదు. దీంతో విదేశీయులు ఇళ్లు కొనకుండా ఉండేందుకు రెండేళ్లపాటు నిషేధం విధించారు. ఈ నిషేధం కేవలం గృహాలకు మాత్రం వస్తుందని తెలిపింది. వేసవి కాటేజీని వంటి వినోద ఆస్తులకు ఈ నిషేధం వర్తించదని స్పష్టం చేసింది. 2021 ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాన మంత్రి జస్టిస్ ట్రూడో ఈ తాత్కాలిక రెండేళ్ల నిషేధాన్ని ప్రతిపాదించారు. కెనడియన్లకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగినప్పుడు ట్రూడో ఈ హామీ ఇచ్చారు. 'కెనడాలో రియల్ ఎస్టేట్, గృహాల నిర్మాణం, అమ్మకం సంపన్న సంస్థలు, విదేశీ పెట్టుబడిదారులకు లాభదాయకంగా ఉంది' అని లిబరల్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించింది. కెనడియన్లకు ఇళ్లు దొరకాలంటే తాత్కాలిక నిషేధం విధిస్తామని హామీ ఇచ్చింది. 2021 ఎన్నికల విజయం తర్వాత ఆ పార్టీ నుంచి ప్రధానిగా ఎన్నికైన ట్రూడో విదేశీయులు ఇల్లు కొనడాన్ని నిషేధించారు. కెనడాలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు బ్యాంకు ఆఫ్ కెనడా వడ్డీరేట్లను పెంచింది. దీంతో అక్కడ రియల్ ఎస్టేట్ బిజినెస్ కాస్త తగ్గింది. కెనడియన్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రకారం, సగటు ఇంటి ధరలు 2022 ప్రారంభంలో 8,00,000కెనడా డాలర్ కంటే ఎక్కువ గరిష్ట స్థాయి నుంచి గత నెలలో కేవలం 6,30,000 కెనడా డాలర్‌కి పడిపోయాయి. జాతీయ గణాంక ఏజెన్సీ ప్రకారం కెనడాలో గృహ యాజమాన్యంలో ఐదు శాతం కంటే తక్కువ ఉన్న విదేశీ కొనుగోలుదారులపై నిషేధం విధించడం వల్ల గృహాల ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. కెనడా మార్ట్‌గేజ్ అండ్ హౌసింగ్ కార్పొరేషన్, నేషనల్ హౌసింగ్ ఏజెన్సీ జూన్ నివేదికలో 2030 నాటికి దాదాపు 19 మిలియన్ హౌసింగ్ యూనిట్లు అవసరమవుతాయని పేర్కొంది.

# రెండు కోట్ల కుటుంబాలే లక్ష్యంగా 'దీదీ రక్షా కవచం' వినూత్న కార్యక్రమం

## ప్రారంభించిన బెంగాల్ సిఎం మమతాబెనర్జీ



**కోల్‌కతా, జనవరి 2:** పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా టిఎంసి అధ్యక్షురాలు, ముఖ్యమంత్రి మమతాబెనర్జీ సోమవారం ఓ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు నెలల కాలంలో రాష్ట్రంలోని రెండు కోట్ల కుటుంబాలకు చేరేలా 'దీదీ రక్షా కవచం' పేరిట వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ప్రతి కుటుంబానికి చేరేలా దాదాపు 3.5 లక్షల మంది వలంటీర్లు కార్య క్షేత్రంలోకి దిగనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మాట్లాడుతూ.. ఇంటివద్దకే ప్రభుత్వం పేరిట ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలను ఎలాగైతే చేరవేయగలిగామో అలాగే ప్రస్తుతం పార్టీ స్థాయిలో కూడా రాష్ట్రంలోని ప్రతి గడపను తట్టేలా ఓ కొత్త కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ క్రమంలో భాగంగా పార్టీ వలంటీర్లు ప్రభుత్వం చేపడుతున్న 15 ప్రధాన పథకాలను, వాటి ప్రయోజనాలను ప్రజలకు చేర్చేందుకు శ్రమిస్తారని ఆమె అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కేటాయింపులకు సంబంధించి పంచాయతీ స్థాయిలో చోటుచేసుకున్న అక్రమాలపై ఇటీవల నిరసనలు తదితర కుంభకోణాలతో ప్రభుత్వం సతమతమవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఓ కార్యక్రమం చేపట్టారు. అయితే పంచాయతీ స్థాయిలో అవినీతి అంశాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ పంచాయతీలకు నేరుగా కేంద్రం నుంచి నిధులు అందుతాయన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానిది కేవలం ప్రేక్షక పాత్రే అని, అయితే ఆ నిధుల విషయంలో ప్రభుత్వానికి పర్యవేక్షణ ఉంటుందని, ఏదైనా అవినీతి ఆరోపణలు వస్తే వాటిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా టిఎస్‌సి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ.. స్థానిక స్థాయిలో ఓ శిక్షణా శిబిరం ఏర్పాటుచేస్తామని, అలాగే మొబైల్ అప్లికేషన్ అభివృద్ధి పరిచామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఈ నెల 11వ తేదీకన్నా ముందే ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా టిఎంసి నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధ్యక్షురాలు మమతాబెనర్జీ మాట్లాడుతూ బిజెపితో తానెప్పుడూ నేరుగా సంబంధాలు నెరపలేదన్నారు. ప్రజల మధ్య విభేదాలు తలెత్తేలా బిజెపి సిద్ధాంతం, భావజాలం ఉంటుందని, పైగా ఆ పార్టీ నాయకులు దేశ చరిత్రను, సంస్కృతి సంప్రదాయాలు, చివరకు భౌగోలికంగాను మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఈ యేడాది జనవరి 1వ తేదీకి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ (టిఎంసి) ఆవిర్భవించి పాతికేళ్లు పూర్తయ్యాయని పార్టీ అధ్యక్షురాలు మమతాబెనర్జీ అన్నారు. తమ పార్టీ సర్వతా దేశ ఐక్యతకు, సమాఖ్య విధానం బలోపేతానికి కృషి చేసిందన్నారు. రాష్ట్రంలో బిజెపి, వామపక్షాల మధ్య అవినాభావ సంబంధం, అవగాహన ఉందని ఆమె ఆరోపించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ కూడా విధ్వంసకర విధానాలను అవలంబించలేదన్నారు. ఇకపోతే.. మమతాబెనర్జీ తన రాజకీయ పోరాటాలు గుర్తు చేసుకుంటూ.. తాను కాంగ్రెస్ పార్టీని వీడి 1998లో ఎందుకు తృణమూల్ కాంగ్రెస్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందో చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అప్పుడు పుచ్చకాయ మాదిరిగా లోపల ఎరుపుదనం, పైన మాత్రం ఆకుపచ్చదనంలా ఉండేదని ఆమె వ్యాఖ్యానించారు.

## 66.53కోట్ల వైరస్ కేసుల్లో 63.71 కోట్లమంది రికవరీ

### ప్రపంచంలో 66.98 లక్షల మంది మృతి

**జెనీవా, జనవరి 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ విజృంభిస్తున్నాయి. చిన్న చిన్నదేశాలకు వ్యాక్సిన్ సరఫరా అరకొరగానే ఉండటంతో ఈదేశాల్లోనే కేసులు కొత్తకేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 66.53కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 66.98 లక్షలమంది చనిపోయారు. మరో 40,732 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.71 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.15కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 24.30 కోట్లమందికి కరోనాసోకి 19.82 లక్షలమందిచనిపోయారు. మరో 7508 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.73 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.15కోట్లమందికికరోనాసోకి వారిలో 15.79 లక్షలమంది చనిపోయారు. మరో 9712 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.74 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.13 లక్షలమంది చనిపోయారు. మరో 12,179 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.21 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో కరోనాబాధితులు 6.69 కోట్లకుపెరిగారు. వారిలో 13.42 లక్షలమందిచనిపోయారు. మరో 10,344 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంటే రికవరీలు 6.43 కోట్లకుపైగా నమోదుకాగా ఇప్పటికీ 12.14 లక్షలమందికి ఆందోళనకరపరిస్థితిలో ఆరోగ్యం ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,345 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,44,081 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.36 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 23,389 మంది చనిపోయారు. రికవరీలు 1.33కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,66,870 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు.



## పార్లమెంటులో ప్రచండ విశ్వాసపరీక్ష ఈనెల 10న ప్రత్యేక సమావేశం

**ఖాట్మండు,జనవరి 2:** నేపాల్‌ప్రధానమంత్రి ప్రచండ ఈనెల పదవ తేదీ పార్లమెంటులో విశ్వాసపరీక్షను ఎదుర్కొనాల్సి ఉంది. 68 ఏళ్ల సిపిఎన్ మావోయిస్టు కేంద్రనాయకుడు ప్రధానిగా మూడోసారి గతనెల 26వ తేదీ ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. నేపాలి కాంగ్రెస్‌తో ఎన్నికల ముందు జరిగిన అవగాహన పొత్తులనుంచి బైటికి వచ్చి విపక్ష నాయకుడు కెపిశర్మ ఓలితో చేతులు కలిపి ఎన్నికల్లో విజయం సాధించారు. సోమవారం ప్రచండ పార్లమెంటు సెక్రటేరియట్‌కు ఈనెల పదవ తేదీ విశ్వాసపరీక్షకు అజెండా సిద్ధంచేయాలనివిజ్ఞప్తిచేసారు. ప్రధాని ఇందుకు సంబంధించి పార్లమెంటు సచివాలయానికి లేఖను కూడా రాసినట్లు సెక్రటేరియట్ ప్రతినిధి రోజనాథ్‌పాండే తెలిపారు. ప్రధానిగా ప్రమాణంచేసిన నెలరోజులలోపు ఎవ్వరైనా విశ్వాసపరీక్షను ఎదుర్కొనాల్సి ఉంటుంది. అధ్యక్షురాలు బిద్యాదేవి భండారి కొత్తపార్లమెంటు తొలి సమావేశాన్ని ఈనెల 9వ తేదీ నిర్వహించాలని సూచించారు. గడచిన నవంబరు 20వ తేదీ ఎన్నికలు ముగిసాయి. పార్లమెంటు మొట్టమొదటిసమావేశం ప్రచండ నియామకం జరిగిన తర్వాత దవ తేదీ జరుగుతోంది. 275 మంది సభ్యులున్న పార్లమెంటులో 169 మంది మద్దతున్నదని సంతకాలతోకూడిన లేఖను ప్రచండ రాష్ట్రపతికి అందచేయడంతో ఆయన్ను నామినేట్‌చేసారు. సభలో స్పష్టమైన మెజార్టీ రావాలంటే ఆయనకు 138 మంది ఓట్లమద్దతు అవసరం అవుతుంది. అంతేకాకుండా ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏడుపార్టీల మద్దతును కూడగట్టారు. వీటిలో కెపిశర్మ ఓలి కమ్యూనిస్టుపార్టీ ఆఫ్‌నేపాల్ యూనిఫైడ్ మార్క్సిస్టు లెనినిస్ట్, కొత్తగా అవతరించిన రాష్ట్రీయ స్వతంత్రపార్టీల మద్దతు కూడా ఉన్నాయి.



## ఆకాశంలో ఢీకొన్న రెండు హెలికాప్టర్లు, ముగ్గురు మృతి

**బ్రిస్బేన్, జనవరి 2:** ఆకాశంలో ప్రయాణిస్తున్న రెండు హెలికాప్టర్లు ఒకదానినొకటి ఢీకొట్టుకున్న సంఘటన ఆస్ట్రేలియాలో జరిగింది. ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ రాష్ట్రంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ హెలికాప్టర్‌లోని ముగ్గురు ప్రయాణికులు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది. ఓ హెలికాప్టర్ ప్రమాదం నుంచి బయటపడి సురక్షితంగా ల్యాండింగ్ అవడంతో పెను ప్రమాదం తప్పినట్లు పేర్కొంది. రాజధాని బ్రిస్బేన్‌కు 45 కిలోమీటర్ల దూరంలోని గోల్డ్‌కోస్ట్ బీచ్ సమీపంలో రెండు హెలికాప్టర్లు ఢీకొట్టుకున్నట్లు తెలిపింది. ఆ ప్రాంతం అత్యంత ప్రజాదరణ పొందిన పర్యాటక ప్రాంతంగా ఉంది. ఆస్ట్రేలియాలో సెలవు దినాలు కావడంతో జనవరిలో భారీగా జనం తరలి వస్తారు. ప్రమాదం జరిగిన క్రమంలో బీచ్‌లోని సీ-వరల్డ్ డ్రైవ్‌ను మూసివేశారు అధికారులు, వైద్య సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నట్లు క్వీన్స్‌ల్యాండ్ అంబులెన్స్ సర్వీసు తెలిపింది.

## ఢిల్లీ మహిళను ఢీకొట్టి ఈడ్చుకెళ్లిన ఘటన వెలుగులోకి విస్తుపోయే నిజాలు

**న్యూఢిల్లీ, జనవరి 2:** ఢిల్లీలో 20 యేళ్ల యువతిని కారుతో ఢీ కొట్టి ఈడ్చుకెళ్లిన దారుణ ఘటన యావత్తు దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ అమానుష ఘటనపై అధికారులు కూడా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్న ఢిల్లీ పోలీసులు, విచారణలో ప్రత్యక్ష సాక్షి చెబుతున్న విషయాలను విని ఒక్కసారిగా షాక్‌కి గురయ్యారు. అలాగే సిసిఫుటేజీ దృశ్యాలు కూడా నివ్వెరపోయేలా ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ మేరకు ఈ ఘటనని చూసిన ప్రత్యక్ష సాక్షి దీపక్ దహియా మాట్లాడుతూ,ఈ ఘటన తెల్లవారుజామున 3.30 గంటలకు జరిగినట్లు తెలిపాడు. అతను తన మిఠాయి షాపు వద్ద ఉండగా, సుమారు వంద కిలోమీటర్ల దూరంలో పెద్ద శబ్దం వచ్చింది. కారు టైరు పేలిందకున్నా, కానీ కారు కదిలినప్పుడూ ఒక మృతదేహం కనిపించింది. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించాను. తాను పెద్దగా అరుస్తూ వాహనాన్ని ఆపేందుకు మోటారు బైక్‌తో వెంబడించి యత్నించాను, కానీ వారు వాహనాన్ని ఆపలేదు. సుమారు గంటన్నర పాటు ఆ యువతి మృతదేహాన్ని 20 కిలోమీటర్ల దూరం ఈడ్చుకెళ్లారని తెలిపాడు. వారు యూటర్న్ తీసుకుని పదే పదే డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లిపోయినట్లు వెల్లడించాడు. ఇది కేవలం ప్రమాదం కాదని దహియా నొక్కి చెప్పాడు. అంతేకాకుండా సుమారు గంటన్నర తర్వాత, కంఝవాలా రోడ్డులోని జ్యోతి గ్రామ సమీపంలో కారు నుంచి మృతదేహం వెరయ్యిందని, ఆ తర్వాత నిందితులు అక్కడ నుంచి పారిపోయారని చెప్పాడు. ఈ మేరకు ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ హరేంద్ర కుమార్ సింగ్ మాట్లాడుతూ కారు ఢీ కొట్టడంతో యువతి స్కూటీ నుంచి పడిపోయిందని, ఆ తర్వాత చాలా దూరం వరకు ఈడ్చుకెళ్లినట్లు తెలిపారు. వాహనం రిజిస్టర్ నంబర్ ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే వాహనం కిటికీలు మూసి ఉన్నాయి. పైగా సంగీతం బిగ్గరగా వస్తుందున తమకు ఏం జరిగిందో తెలియలేదని నిందితులు చెబుతున్నారు. ఆ తర్వాత అసలు విషయం తెలిసి పరారయ్యినట్లు పోలీసులకు తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 173, మృతులు ఇద్దరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,78,822

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 173కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,78,822కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,45,445మంది కోలుకోగా 2670మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,707కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,679కి చేరగా,79,88,101మంది వరకు కోలుకున్నారు.1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,520కి చేరింది.అందులో 67,55,518మంది కోలుకున్నారు. 71,558మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,074 చేరింది. అందులో 40,31,440మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,444కి చేరింది.అందులో 35,56.309 మంది కోలుకున్నారు.



## స్పోర్ట్స్ స్టేడియంలో ఉద్యోగ పరీక్ష 1167 ఖాళీలకు 32 వేల మంది హాజరు

**ఇస్లామాబాద్, జనవరి 2:** సాకర్ మ్యాచ్ లేదా క్రికెట్ మ్యాచ్ చూడటం కోసం ప్రేక్షకులతో స్టేడియంలు నిండిపోవడం చూశాం..పాకిస్థాన్‌లో మాత్రం ఓ ఉద్యోగ రాతపరీక్ష కోసం ఇస్లామాబాద్‌లోని జిన్నా స్పోర్ట్స్ స్టేడియం నిండిపోయింది. 32 వేలమంది అభ్యర్థులు హాజరు కావడంతో మైదానం నిండిపోయింది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మరోవైపు ఈ పరిస్థితి పాక్‌లో నిరుద్యోగ సమస్యకు అద్దం పడుతుంది. ఇస్లామాబాద్ కానిస్టేబుల్ విభాగంలోని 1167 ఖాళీల భర్తీ కోసం పరీక్ష నిర్వహించారు. గత ఐదేళ్లుగా పోస్టులు భర్తీ చేయకపోవడంతో అభ్యర్థుల సంఖ్య భారీగా పెరిగిపోయింది. పాకిస్థాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ ఎకనామిక్స్ గణాంకాల ప్రకారం ఆ దేశంలో 31 శాతంమంది యువకులు నిరుద్యోగులే. పాకిస్థాన్ జనాభాలో 60 శాతంమంది 30 ఏళ్లలోపువారే. యువతను శ్రామికశక్తిలో భాగం చేయడంలో పాక్ ప్రభుత్వం విఫలమైందనేందుకు ఇది ఓ నిదర్శనం. అంతేగాక మహిళల నిరుద్యోగిత అధికంగా ఉన్నట్లు లెక్కల్లో తేలింది. వృత్తి విద్యలు పూర్తి చేసిన నిరుద్యోగుల్లో 51 శాతం మహిళలు కాగా, 16 శాతం పురుషులు. అంటే..ఆ దేశంలో లింగ వివక్ష ఏస్థాయిలో ఉందో తెలియజేస్తోంది.


పాకిస్థాన్ ద్రవ్యలోటు ఆ దేశ జిడిపిలో 5.3 శాతానికి చేరింది. పాక్‌లో వంటనూనె ధర 130 శాతం పెరిగింది. అలాగే ఇంధన ధరలు 45 శాతం పెరిగాయి. 2021 జులై నుంచి పాక్ రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 12 శాతం నష్టపోయింది.

## సార్వభౌమత్వం డిమాండ్ వదులుకుంటేనే ఉల్ఫా(ఐ)తో చర్చలు అసోం సిఎం హిమంతబిస్వశర్మ

**గౌహతి, జనవరి 2:** యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం ఇండెపెండెంట్ సంస్థతో శాంతి చర్చల విషయంలో అసోం ముఖ్యమంత్రి హిమంతబిస్వశర్మ స్పష్టత ఇచ్చారు. అసోంకు సార్వభౌమత్వం కల్పించాలన్న డిమాండ్‌ను ఆ సంస్థ చీఫ్ పరేశ్‌బరూవా వదులుకుంటేనే చర్చలు సాధ్యమని, లేదంటే ఆ సంస్థతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని హిమంత తేల్చి చెప్పారు. ప్రభుత్వంతో శాంతి చర్చలకు తాను సిద్ధమంటూ పరేశ్ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో హిమంత వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఉంది. 'చర్చలు జరపడమనేది పెద్ద విషయం కాదు. చర్చల టేబుల్ దగ్గరకు వారిని తీసుకురావడమే కష్టమైన పని. సార్వభౌమత్వం డిమాండ్ పట్టుకొని వేలాడుతున్నంతకాలం ఉల్ఫా(ఐ)తో చర్చలు జరపడం అసాధ్యం' అని హిమంత అన్నారు. అయితే, సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడానికి తన ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. అసోంలో జరిగిన ఆందోళనల వల్ల ఇప్పటికే 10వేలమంది చనిపోయారని, వారందరికీ పరేశ్ ద్రోహం చేసినట్లేనని హిమంత విమర్శించారు. పరేశ్ బరూవాకు చైనా మద్దతు ఉన్నట్లు భావిస్తున్నారు. ఆయన చైనా, మయన్మార్ సరిహద్దు నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది.


## పెద్దనోట్ల రద్దు లక్ష్యాలు నెరవేరాయని సుప్రీంకోర్టు చెప్పలేదు : కాంగ్రెస్

**న్యూఢిల్లీ, జనవరి 2:** పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించిందని చెప్పడం తప్పుదోవ పట్టించడమేనని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. నోట్ల రద్దుపై సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన సందర్భంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ మీడియాతో మాట్లాడారు. నోట్లరద్దు సమయంలో ప్రధాని మోడీ ఏ లక్ష్యాల గురించి చెప్పారో, అవి నెరవేరాయని సుప్రీంకోర్టు తన తీర్పులో చెప్పలేదని జైరామ్ రమేశ్ గుర్తు చేశారు. 2016, నవంబర్ 8న కేంద్ర ప్రభుత్వం రూ.1000, రూ.500 నోట్లను రాత్రికి రాత్రే రద్దు చేసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడ్తూ.. నల్లధనం వెలికితీయడం, నకిలీ కరెన్సీని చలామణి కాకుండా చేయడం, ఉగ్రవాదులకు నిధులు అందకుండా చేయడం కోసమే పెద్ద నోట్లను రద్దు చేసినట్లు వివరించారు. నోట్ల రద్దుపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలోని ఐదుగురు సభ్యుల్లో నలుగురు సభ్యులు సమర్థిస్తూ తీర్పు ఇవ్వగా, ఒకరు వ్యతిరేకించారు. ఈ విషయాన్ని గుర్తు చేసిన జైరామ్ రమేశ్..న్యాయమూర్తుల నుంచి భిన్నాభిప్రాయాలు రావడం ప్రభుత్వానికి చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు. ఆకస్మికంగా నోట్ల రద్దు ప్రకటించడంతో ఆర్థిక లావాదేవీలు స్తంభించిపోయాయని, దాంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తీవ్రంగా నష్టపోయాయని జైరామ్ రమేశ్ గుర్తు చేశారు. నోట్ల రద్దు వల్ల ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయిందని, లక్షలాది కుటుంబాలు జీవనోపాధి కోల్పోయాయని ఆయన అన్నారు. అందుకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర మాజీ ఆర్థికమంత్రి చిదంబరం కూడా నోట్ల రద్దుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై వ్యాఖ్యానించారు.



## కాంబోడియాలో 108 మీటర్ల ఎత్తయిన బుద్ధవిగ్రహాం

**నాంపెన్:(కాంబోడియా), జనవరి 2:** ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన బుద్ధవిగ్రహాన్ని కాంబోడియా వాణిజ్య వేత్త ఒకరు నిర్మిస్తున్నారు. 40 మిలియన్ డాలర్ల ఖర్చుతో కూడిన ఈ విగ్రహం ఏర్పాటయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన విగ్రహంగా రూపుదిద్దుకుంటుంది. నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు కానీ పర్యా వరణ మంత్రిత్వశాఖ క్లియరెన్సుల కోసం దరఖాస్తులుచేసింది. కాంబో డియా కళలు సాంస్కృతిక మంత్రిత్వ శాఖతో కలిసి ఈ విగ్రహం ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు కాంబోడియా వ్యాపాం`వేత్త సాక్‌కాంగ్ తెలిపారు. కాంబో డియా శిల్పకళను ఉట్టిపడేలా ఈ విగ్రహాన్ని నిర్మించేందుకు నిర్ణయిం చారు. బుద్ధవిగ్రహాకృతి కూడా కాంబోడియా శిల్పకళా న ఐపుణ్యంతోనే తయారవుతుంది. సోఖా హోటల్‌గ్రూప్ యజమానికగా సాక్‌కాంగ్ కాంబోడియాలో అతిపెద్ద వ్యాపారవేత్తగా ఉన్నారు. ఆయనే స్వయంగా 108 మీటర్ల ఎత్తయిన బుద్ధ విగ్రహాన్ని బోకోర్ పర్వతంపై ఏర్పాటుకు ప్రతిపాదనలుచేసారు. ఈ విగ్రహం మొత్తం 500 వ్యవసాయ క్షేత్రాలను కవర్‌చేస్తుందని అంచనా. విగ్రహనిర్మాణంపూర్తిచేస్తే ప్రపంచంలో మొట్టమొదటి ఎత్తయిన బుద్ధవిగ్రహంగా కాంబోడియా విగ్రహం రికార్డవుతుంది. అయితేఈ విగ్రహ నిర్మాణం ఎప్పటిలోపు పూర్తవు తుందనేది వ్యాపారవేత్త వివరాలను వెల్లడించలేదు. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు మాత్రమే వెల్లడించారు.



## మెక్సికో జైలులో డ్రగ్స్‌ముఠా కాల్పులు 10మంది పోలీసులు, నలుగురు ఖైదీలు మృతి

**మెక్సికన్ సిటీ, జనవరి 2:** మెక్సికోలోని ఓ జైలులోకి చొరబడిన దుండగులు ఆయుధాలతో జరిపిన కాల్పుల్లో 14మంది మృతి చెందారు. వారిలో 10మంది పోలీసులు కాగా, నలుగురు ఖైదీలని అధికారులు తెలిపారు. మరో 13మంది తీవ్రంగా గాయపడగా, 24మంది అక్కడి నుంచి తప్పించుకొని బయటపడ్డారని అధికారులు వెల్లడించారు. మెక్సికోలోని జుయారెజ్ నగరంలో ఈ ఘటన జరిగింది. ఈ దాడికి పాల్పడింది డ్రగ్స్ ముఠాగా అధికారులు భావిస్తున్నారు. ఘటన గురించి తెలియగానే ప్రభుత్వ సాయుధ బలగాలు అక్కడికి చేరుకొని జైలును తమ ఆధీనంలోకి తీసుకున్నాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టామని వారు పేర్కొన్నారు.



## మంత్రి కెటిఆర్‌తో డిజిపి అంజనీకుమార్ భేటీ

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర నూతన డిజిపి అంజనీకుమార్ సోమవారం మంత్రి కెటిఆర్‌ను ప్రగతిభవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్‌కు డిజిపి అంజనీకుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు సిడిపిఒ ఆన్‌లైన్ పరీక్ష

### 17 జిల్లాల్లోని 75 కేంద్రాల్లో నిర్వహణ

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహిళా, శిశు సంక్షేమ శాఖలో ఉన్న సీడీపీవో పోస్టుల భర్తీ కోసం నేడు(మంగళవారం) ఆన్‌లైన్‌లో పరీక్షను తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్వహించనుంది. పరీక్షను 17 జిల్లాల్లో 75 కేంద్రాల్లో పరీక్షను నిర్వ హించనున్నారు. పరీక్షను రెండు పేపర్లుగా నిర్వహిస్తున్నారు. పేపర్-1ను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు పేపర్-2ను నిర్వహించనున్నారు. పరీక్ష కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నట్టు కమిషన్ అధికారులు ప్రకటించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని 75 సీడీపీవో పోస్టుల కోసం కమిషన్ సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ నంబర్ 13-2022ను జారీ చేసింది. ఈ పరీక్ష కోసం 19,812 మంది దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం సాయంత్రం 3 గంటల వరకు దరఖాస్తు చేసుకున్న వారిలో 13,954 మంది హాల్ టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నట్టు కమిషన్ వర్గాలు తెలిపాయి.

## రైతుల ఖాతాల్లో రూ.265.18 కోట్లు

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** రైతు బంధు కింద 265.18 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ఐదవ రోజు సోమవారం రాష్ట్రంలోని 1,51,468 మంది రైతులకు చెందిన 5,30,371.31 ఎకరాలకు సంబంధించి నిధులు విడుదల చేశామన్నారు. రైతుల కళ్లలో ఆనందమే కేసీఆర్ లక్ష్యమని చెప్పారు. ఎనిమిదేళ్లలో రాష్ట్రంలో వ్యవసాయ రంగ స్వరూపమే మారిపోయిందని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ పథకాలు చారిత్రాత్మకమైనవన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు చూసి దేశంలోని యావత్తు రైతాంగం భారతీయ రాష్ట్ర సమతి వైపు చూస్తోందన్నారు.



## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా డాక్టర్ ఈడిగ అంజనేయగౌడ్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా డాక్టర్ ఈడిగ ఆంజనేయగౌడ్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని సోమవారం ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ చేతుల మీదుగా డాక్టర్ ఆంజనేయగౌడ్ అందుకున్నారు. తనను చైర్మన్‌గా నియమించినందుకు ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

### ఢిల్లీ లిక్కర్ స్కాం..

## నిందితుల రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నలుగురు నిందితుల రిమాండును ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టు మ రోమారు పొడిగించింది. ఈ మేరకు సోమవారం నాడు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా వున్న అరబిందో ఫార్మ డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డి, బినోయ్‌బాబు, విజయ్‌నాయర్, బోయినపల్లి అభిషేక్‌రావుల రిమాండు సోమవారంతో ముగియడంతో నలుగురిని ఈడీ అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరు పరచగా ఈ కేసును విచారించిన కోర్టు ఈడీ విజ్ఞప్తి మేరకు నలుగురి రిమాండును ఈ నెల ఐదవ తేదీ వరకు పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ కేసులో జనవరి ఐదవ తేదీన ఇడి మరో ఛార్జిషీట్ దాఖలు చేయనుండడంతో అప్పటి వరకు నిందితులను రిమాండులో వుంచాలని ఈడీ తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ కేసులో ఇడి ఇప్పటికే 181 పేజీలతో కూడిన ఛార్జిషీట్ దాఖలు చేయడం తెలిసిందే. ఇందులో ఇండో స్పిరిట్ నిర్వాహకుడు సమీర్ మహేంద్రు పాత్రపై ఎక్కువ వివరాలను ఇడి పొందుపరిచింది. ఇదే సమయంలో టిఆర్ఎస్ ఎంఎల్ఎ, కెసిఆర్ తనయ కవితతోపాటు ఎపిలోని వైసిపి ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన సమీపబంధువు మాగుంట రాఘవరెడ్డి, హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లై, ఇండియా హెడ్ అధినేత ముత్తా గౌతం, బోయినపల్లి అభిషేక్‌రావుల పేర్లను కూడా పొందుపరిచింది. ఛార్జిషీట్‌లోని 95, 96, 125 పేజీలలో కవిత పేరును ఇడి ప్రస్తావించింది.

## ఎసిబి కోర్టును సమర్థిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ దాఖలు చేసిన మెమోను ఎసిబి కోర్టు కొట్టివేయడాన్ని సమర్థిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ స్వాగతిస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం 10గంల నుంచి 2 గంటల వరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించిన తలపెట్టిన బిజెపి పోలింగ్ బూత్ సభ్యుల సమ్మేళనం సన్నాహకాల కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్సు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్, సునీల్ బన్సాల్‌లు ఢిల్లీ నుంచి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగిస్తూ శ్రేణులకు మార్గనిర్దేశనం చేశారు.

ఈ సమావేశంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, తమిళ నాడు సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపి బూరనర్సయ్య, దుగ్యాల ప్రదీప్‌కుమార్, బంగారు శృతి పాల్గొన్నారు. ఎమ్మెల్యేలకు ఎర కేసులో బిజెపిని బదనాం చేసేందుకు సిఎం కెసిఆర్ పన్నిన కుట్ర ఈ ఎమ్మెల్యేల కేసు మరోసారి నిరూపితమైందన్నారు.

# దిశ ఎన్‌కౌంటర్ కేసుపై హైకోర్టులో విచారణ

- నిందితుల ఎన్‌కౌంటర్ బూటకమని హతుల తరపు న్యాయవాది వాదనలు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన దిశ హత్యాచార కేసులో నిందితుల ఎన్‌కౌంటర్‌పై జస్టిస్ సిర్పూర్కర్ కమిషన్ ఇచ్చిన నివేదిక పై హైకోర్టులో సోమవారం విచారణ సాగింది. ఈ విచారణలో ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన నిందితుల తరపున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ వృందా గ్రోవర్ తన వాదనలు వినిపించారు. నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ బూటకమని ఆమె వాదించారు. ఈ ఎన్‌కౌంటర్ బూటకమని, పోలీసులు కావాలనే కాల్చిచంపి, కట్టుకథ అల్లార ని ఆమె హైకోర్టుకు తెలిపారు. పోలీసు కస్టడీలో వున్న నలుగురు నిందితులను సీన్ రీ కన్‌స్ట్రక్షన్ పేరిట షాద్‌నగర్‌కు సమీపంలోని చటాన్‌పల్లికి తీసుకువెళ్లి అక్కడ కాల్చి చంపారని ఆమె వాదించారు. నిందితుల విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు అభ్యంతకరంగా, అమానవీయంగా వుందని కార్వేల్ తెలిపారు. సిసిటివిలో లారీని చూసిన లారీ యజమాని శ్రీనివాస్ రెడ్డి మొదట నిందితులను గుర్తు పట్టారని పోలీసులు తెలిపారని, కానీ కమిషన్ విచారణ స మయంలో దీనికి విరుద్ధంగా పోలీసు లు వాంగ్మూలం ఇచ్చారని ఆమె హైకోర్టు దృష్టికి తెచ్చారు. కీలకమైన విషయంలో పోలీసులు పరస్పరభిన్నంగా వాంగ్మూలాలు ఇవ్వడం గమనించాలని ఆమె తెలిపారు. నిందితులను పోలీసులు కోర్టుకు అప్పగించాల్సి వుండగా ఏకపక్షంగా అన్యాయంగా కాల్చి చంపడం దారుణమని, ఈ విషయంలో పోలీసులపై చర్యలు తీసుకోవాలని, ఇ ందులో పాల్గొన్న పది మంది పోలీసులపై హత్యానేరం కింద కేసులు నమోదు చేయాలని ఇదే సమయంలో ఎన్ కౌంటర్‌లో మరణించిన నలుగురి కుటుంబాలను ఆదుకోవాలని ఆమె కోరారు. నిందితుల తరపున ఆమె వాదనలు సోమవారం ముగిశాయి. ఈ విషయంలో ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించాల్సి వుంది. ప్రభుత్వం తరపు న్యాయవాది తన వాదనలను ఈ నెల 23వ తేదీన వినిపించ నున్నారు. దీంతో ఈ కేసును హైకోర్టు జనవరి 23వ తేదీకి వాయిదా వేసింది.

# టీచర్లు ఉద్యమంతోనే సమస్యలు పరిష్కరించుకోవాలి

- మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య




**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు తమ సమస్యలను ఉద్యమాలతోనే పరిష్కరించాలని విద్యా వేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య అన్నారు. ఉపాధ్యాయులు వారి సమస్యలతోపాటు.. కార్మికుల సమస్యలపై కూడా స్పందించాలని పిలుపునిచ్చారు. టీఎస్ యూ టీఎఫ్ రూపొందించిన 2023 డైరీ, క్యాలెండర్, అధ్యాపక దర్శినిని మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య సోమవారం సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి మాణిక్‌రెడ్డి, సంఘం నాయకులు గాలయ్య, శారద, వెంకటప్ప, కల్పన, దత్తు తదితరులు పాల్గొన్నారు. ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని.. పైరవీలతో కాదని చుక్కా రామయ్య అన్నారు.
ఉపాధ్యాయులు ఉద్యమస్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. తనకు యూటీఎఫ్‌తో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. కార్యకర్తలతో ఉంటే ఉద్యమ స్ఫూర్తి పెరుగు తుందన్నారు. తాను మరణించే వరకు ఉద్యమ స్ఫూర్తితోనే ఉంటానని రామయ్య స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు సరిగా వెళుతున్నారా? లేకపోతే దారి తప్పారో చూసుకోవాలన్నారు. ప్రైమరీ సభ్యుల్ని చైతన్యవంతం చేసి ఉద్యమ స్ఫూర్తిని నింపాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నో త్యాగాలతో ఉపాధ్యాయ ఉద్యమం నిర్మితమైందన్నారు. డైరీ అంటే కేవలం దినచర్యను వ్రాసుకునేది మాత్రమే కాదన్నారు. సమస్య పరిష్కారానికి ఎలాంటి పంథా ఉపయోగిస్తున్నామనేది అవగాహన చేసుకోవాలన్నారు. పైరవీలతో ఫలితాలు రావని .. పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయి కాబట్టి ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపాలన్నారు. యూటీఎఫ్ మొనగాడి సంఘంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో తాము కోరేవి కోర్కెలు కావని.. వాటిని సమస్యలు భావించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ 1981 నుంచి యూటీఎఫ్ సంఘం డైరీని ప్రతి ఏడాది ఆవిష్కరిస్తోందన్నారు. డైరీ రూపొందించిన మొదటి ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ అని గుర్తు చేశారు. ఈ నెల 13, 14 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్టు చెప్పారు. సభలను విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.

# ఎపి, టిఎస్ మధ్య మరో వివాదం

## సంగమేశ్వరం టూర్‌కు బ్రేక్

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** విద్యుత్ బకాయిలు, పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామా లు, శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి, కృష్ణా జలాల నీటి కేటాయింపులు, ఉమ్మడి ఆస్తుల విభజన తదతర అంశాలపై ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య వివాదాలు నడుస్తుండగా, తాజాగా మరో వివాదం తెరముందుకు వచ్చింది. కృష్ణా నదిలో ప్రయాణీకులను సంగమేశ్వరానికి తరలించే విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన బోటు నిర్వహకుల మధ్య ఈ తాజా వివాదం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూలు జిల్లా సోమశిల దగ్గర కృష్ణా నది మధ్యలోనే ఇరు రాష్ట్రాల బోటు నిర్వహకుల వివాదం చెలరేగి పడవలపై కొట్టుకోవడానికి సిద్ధం కావడంతో ఉద్రిక్త పరిస్థితుల చోటు చేసుకున్నాయి. తెలంగాణ బోట్లను సోమశిల నుండి సిద్ధేశ్వరం వరకే నడపాలని ఆంధ్రప్రదేశ్ బోటు నిర్వహకులు, సంగమేశ్వరం గుడికి రావద్దని తెలంగాణ బోటు నిర్వహకులకు సూచించారు. దీనిపై తెలంగాణ బోటు నిర్వహకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అందుకు ససేమిరా అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. దీంతో ఇరు రాష్ట్రాలకు చెందిన బోట్ల యజమానులు గొడవకు దిగారు. ఈ విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలకు సర్దిచెప్పి అక్కడ నుండి పంపించివేశారు. ఈ వివాదం సమసే వరకూ ఇరు రాష్ట్రాల బోట నిర్వహకులు ఎవరూ పడవలను తిప్పకూడదని పోలీసులు వార్నింగ్ ఇచ్చారు.

### అడవుల రక్షణ, పచ్చదనం

# పెంపునకు మొదటి ప్రాధాన్యత

- అరణ్యభవన్‌లో కొత్త సంవత్సర సంబురాలు
- పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** అడవులు రక్షణ, పచ్చదనం పెంపు మొదటి ప్రాధాన్యత అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పనిచేయాలని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. విధుల్లో క్రమశిక్షణ, వృత్తి పట్ల నిబద్ధతతో వ్యవహరించా లన్నారు. పచ్చ దనం పెంపునకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం, దేశంలో మరే ఇతర రాష్ట్రం ఇవ్వడం లేదని గుర్తించాలన్నారు. ఈ మేరకు కొత్త సంవత్సరంలో అందరూ పున:రంకితం కావాలన్నారు. అటవీశాఖ ప్రధాన కార్యాలయం అరణ్యభవన్‌లో ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ఉన్నతాధికారులతో కేట్‌కట్ చేశారు. అటవీ అధికారుల సంఘం రూపొందించిన కేలండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ జాయింట్ సెక్రటరీ ఎం.ప్రశాంతి, పిసిసిఎఫ్‌లు లోకేష్ జైస్వాల్, ఎలూసింగ్ మేర, ఎంపి పర్గెయిన్, అదనపు పిసిసిఎఫ్‌లు వినయ్, హైదరాబాద్ డిఎఫ్ఓ జోజితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**మంత్రిని కలిసిన అటవీశాఖ అధికారులు**

అటవీ, పర్యావరణ,న్యాయ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని పిసిసిఎఫ్ ఆర్ఎం. డోబ్రియాల్‌తోపాటు పలువురు అధికారులు కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.





సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా

# జమిలీ ఎన్నికలు ఆచరణ యోగ్యం కాదు

- బిజెపిని ఓడించేందుకు అందరూ ఐక్యం కావాలి
- నోట్ల రద్దుపై సుప్రీంకోర్టు ఏకగ్రీవ తీర్పు ఇవ్వలేదు
- దేశంలో గవర్నర్ వ్యవస్థ అవసరం లేదు

### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** రాబోయే సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ(బీజేపీ)ని ఓడించేందుకు దేశంలోని లౌకిక, ప్రజాతంత్ర, వామపక్ష పార్టీలన్నీ ఐక్యం కావల్సిన అవసరం ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. బీజేపీని ఓడించేందుకు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పార్టీలు వాస్తవిక దృక్పథంతో వ్యవహరించాలన్నారు. ఇందుకు అన్ని పార్టీలు సహకరించాలన్నారు. ఫాసిస్టు శక్తుల భారతీయ పరివర్తనా రూపమే బీజేపీ అని అన్నారు. మోడీ నేతృత్వంలోని బీజేపీ తిరిగి కొనసాగితే దేశం వినాశనం కాక తప్పదని హెచ్చరించారు. జాతీయ కార్యదర్శి అజీజ్‌పాష, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయకార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదరిర్శవర్గ సభ్యులు పల్లావెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, ఈటీ నర్సింహాతో కలిసి డి రాజా సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. భారతదేశాన్ని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ప్రజల మధ్య ఐక్యత, సామరస్యతను పరిరక్షించేందుకు 2024లో జరిగే సాధారణ ఎన్నికల్లో బీజేపీని ఓడించాల్సిందేనని రాజా స్పష్టం చేశారు. 2024లో జరిగే ఎన్నికల కంటే ముందు జరిగే తెలంగాణ, తమిళనాడు, త్రిపుర రాష్ట్రాల శాసనసభలకు జరిగే ఎన్నికల్లో కూడా బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలన్నారు. మోడీ పాలనలో ఆర్థికసంక్షోభం తారాస్థాయికి చేరిందని మండిపడ్డారు. ఏడాదిన్నరలో దేశంలో నిరుద్యోగం 8.5 శాతానికిపైగా నమోదయిందన్నారు. దేశంలోని అన్ని రంగాలు సంక్షోభంలోకి నెట్టబడ్డాయన్నారు. దేశంలోని పేదలు మరింత పేదలుగా మారగా.. అదానీ, అంబానీలు మాత్రం సంపద పెరిగి ప్రపంచ కుబేరులతో పోటీ పడుతున్నారని విమర్శించారు. ఇటీవల పార్లమెంటు, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంపై జాతీయ లా కమిషన్ తమ పార్టీ అభిప్రాయం కోరుతూ లేఖ రాసిందని రాజా తెలిపారు. ఒకే ఎన్నికలు అనేది బీజేపీ విధానమని, బహుళ రాజకీయ పార్టీల వ్యవస్థ కలిగిన భారతదేశంలో ఇది అసాధ్యమని, ఆచరణయోగం కాదని స్పష్టం చేశారు. స్థిరమైన ప్రభుత్వం కావాలా? జవాబుదారీ ప్రభుత్వం కావాలా? అని కోరుకుంటే తాను జవాబుదారీ ప్రభుత్వాన్నే కోరుకుంటానని భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో కొనసాగుతున్న మోడీ ప్రభుత్వం జవాబుదారీతనం లేని ప్రభుత్వం అని రాజా మండిపడ్డారు. ఎలక్టోరల్ బాండ్ దావరా దేశంలోనే అత్యధికంగా లబ్ధిపొందుతున్న పార్టీ బీజేపీ అని.. తద్వారా కార్పొరేట్ సంస్థల నుండి భారీగా నగదు పోగుచేసుకున్నదని తెలిపారు. దేశంలో ఎన్నికల సంస్కరణలు అవసరమని, ప్రభుత్వమే పార్టీల ఎన్నికల ఖర్చు భరించాలని సీనియర్ పార్లమెంటేరియన్ ఇంద్రజిత్‌గుప్తా కమిటీ చేసిన ప్రతిపాదనలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. దామాషా ఎన్నికల విధానం అవసరమన్నారు. నోట్లరద్దు విషయంలో సుప్రీంకోర్టు వెలువరించింది ఏకగ్రీవ తీర్పు కాదని, ధర్మాసనంలో మెజారిటీ జడ్జిలు నోట్లరద్దును సమర్థించినప్పటికీ ఒక జడ్జి అందుకు భిన్నంగా వేరే తీర్పును ఇచ్చారని డి రాజా గుర్తు చేశారు. రెండవ తీర్పులో ప్రాథమిక అంశాలను లేవనెత్తారని అన్నారు. నోట్లరద్దుపై పార్లమెంటులో చర్చజరగలేదన్నారు. దేశంలో గవర్నర్ వ్యవస్థ అవసరం లేదనానరు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను నామినేట్ చేసిన గవర్నర్‌లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రజా సమస్యలను వదిలేసి కేవలం డబ్బు, మతం ఎజెండాతో అధికారంలోకి రావాలని భావిస్తోందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మోడీ చేసిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 2022 నాటికి ఒక్కరు కూడా ఇల్లు లేని వారు ఉండరని అన్నారని.. ఎంత మందికి ఇళ్లు ఇచ్చారని ప్రశ్నించారు.

## భారత్ రక్షా మంచ్ రాష్ట్ర అధ్యక్షుడిగా భరత్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** భారత్ రక్షా మంచ్ రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్‌ను నియమించారు. ఈ మేరకు బిఆర్ఎం జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కొత్వాల,జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ ఆచార్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రశాంత్‌కొత్వాల్ మాట్లాడుతూ 2010 నుంచి దేశ వ్యాప్తంగా ఎన్ఆర్‌ఎసి అమలు,యునిఫాం సివిల్ కోడ్ అమలు, ప్రభుత్వ నియంత్రణ లేకుండా ప్రార్థనా స్థలాలు నిర్వాహకులతో నిర్వహణ, బంగ్లాదేశ్ అక్రమ చొరబాటు నియంత్రణ వంటి సమస్యలపై పోరాడుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంస్థను మరింత బలోపేతం సంస్థ ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్తామన్నారు. చర్చిలు,మసీదులు మాదిరిగానే దేశాలు, మఠాలను ప్రభుత్వం కాకుండా ఈ ప్రార్థనా స్థలాల నిర్వాహకులు నిర్వహించాలని భరత్‌కుమార్ తెలిపారు. తనను నియమించిన జాతీయ అధ్యక్షుడు సత్యనారాయణ జటియా, కన్వీనర్ సూర్యకాంత్ కేల్కర్, జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కొత్వాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ ఆచార్యకు దన్యవాదాలు తెలిపారు.

# డ్రగ్స్ కేసులో దూకుడు పెంచిన పోలీసులు

- స్పెషల్ ఆపరేషన్‌లో ఇద్దరు నిందితులు అరెస్ట్
- న్యూ ఇయర్ వేడుకలే లక్ష్యంగా మాదకద్రవ్యాల సరఫరా
- 3 గ్రాముల కొకైన్, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 2, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో డ్రగ్స్ కేసులో ఇప్పటి వరకు పరారీలో ఉన్న ఇద్దరు నిందితులు పట్టుబడ్డారు. రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో గడచిన ఏడాది నవంబరు 3న నమోదైన కేసులో మోహిత్ అగర్వాల్(30)అలియాస్ మైరాన్ మోహిత్,మన్యం కృష్ణ కిషోర్ రెడ్డి(59) నిందితులుగా ఉన్నారు.వీరిద్దరూ కేసు నమోదైనప్పటి నుంచి పరారీలో ఉన్నారు.తాజాగా హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులతో కల్సి రాంగోపాల్‌పేట పోలీసులు ఇద్దరినీ అరెస్ట్ చేసారు.వారి వద్ద నుంచి 3 గ్రాముల కొకైన్,రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు హైదరా బాద్ సిటీ నారో ్కటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ చక్రవర్తి ఆధ్వర్యంలో హెచ్ న్యూ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.రాజేష్,హెచ్ న్యూ ఎస్సై జీఎస్ డానియల్,వారి సిబ్బంది రాంగోపాల్‌పేట ఇన్స్‌పెక్టర్ జి.లింగేశ్వర్ మరియూ వారి సిబ్బంది నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిని అరెస్ట్ చేసారు.నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఆపరేషన్ లో వీరిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేసారు.కవాడీగూడా కు చెందిన మోహిత్ అగర్వాల్ అలియాస్ మైరాన్ మోహిత్ గడచిన 12 సంవత్సరాల క్రితం ముంబైకి వెళ్లాడు.అక్కడ ఓ పబ్‌లో వెయిటర్ గా పనిచేస్తూ డ్రగ్స్ సప్లయర్ గా మారాడు.ఈ క్రమంలో 100మంది డిజేలను తన గుప్పిట్లో పెట్టుకున్నాడు.అంతర్జాతీయ స్థాయి లో డీజే ఈవెంట్లు నిర్వహించే స్థాయికి ఎదిగాడు మోహిత అగర్వాల్.,ది అన్ స్క్రిప్ట్,పేరుతో తన వ్యాపారాన్ని ప్రారంభించాడు.ఇది డిజేలను అందించే ఈవెంట్ మేనేజ్ మెంట్ కంపెనీ.దీని ప్రకారం అతను కొన్ని అంతర్జాతీయ ప్రసిద్ధ డిజే ప్లేయర్ల పరిచయాలను సేకరించాడు. ముంబయ్, గోవా, హైదరాబాద్,బెంగుళూరులో పెద్ద పెద్ద పార్టీలు నిర్వహించడం ప్రారంభించాడు.పబ్ ఓనర్లతో పాటు అంతర్జాతీయ డిజేలకు అతను ప్రోత్సహకాలు ఇవ్వడం ద్వారా వారితో చాలా సన్నిహిత సంబంధాలను పెంచుకున్నాడు.హైదరాబాద్‌లోని పబ్‌లలో సైతం ప్రైవేట్ పార్టీలు నిర్వహించేవాడు.డ్రగ్ పెడ్లర్లు,వినియోగదారులతో 50కి పైగా ఇతను లింకులను కలిగి ఉన్నాడు.క్రమం తప్పకుండా గోవాకి వెళ్లి వచ్చేవాడు.హైదరాబాద్‌లోని వివిధ క్లబ్‌లకు తన సేవలను అందించేవాడు.కొకైన్ వినియోగానికి బానిసయ్యాడు.డ్రగ్స్‌లో కీలక నిందితుడు ఎడ్విన్‌తో కూడా మోహిత్ కు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. నిర్వహిస్తున్నాడు.పార్టీలు నిర్వహిస్తూ కొకైన్‌కు బానిసగా మారిన మోహిత్ పలువురికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.
మరో నిందితుడైన హైదరాబాద్‌లో కేఎంసీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను నడుపుతున్న మన్యం కృష్ణకిషోర్ రెడ్డిని కూడా పోలీసులు అరెస్ట చేసారు.ఇతను పబ్బుల్లో స్నేహితులకు పార్టీలు ఇస్తూ తను కూడా స్నేహితులతో కల్సి డ్రగ్స్ తీసుకోవడం ప్రారంభించాడు.డ్రగ్స్ సేవించేందుకు తరచూ గోవా వెళ్లి వస్తుంటాడని చెప్పారు.ఎడ్విన్‌తో కూడా ఇతనికి పరిచయాలు ఉన్నాయన్నారు.అతనితో పాటు బెంగుళూరు లోని మరో వ్యక్తితో కిషోర్‌కు పరిచయం ఏర్పడింది.బెంగుళూరు నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్‌ను ఆ వ్యక్తి ట్రావెల్స్ బసు ల్లో పంపుతుండగా అతనికి కృష్ణకిషోర్‌రెడ్డి గూగూల్‌పే ద్వారా డబ్బులను పంపి డ్రగ్స్ తీసుకుంటున్నాడని,పోలీసులు వివరించారు.వీరిద్దరూ వాట్సప్ కాల్స్ మాట్లాడుకునే వారన్నారు. ప్రత్యేక ఆపరేషన్ లో ఆదివారం రోజున నిందితుడు మన్యం కృష్ణకిషోర్ రెడ్డి తన నివాసంలో ఉండగా హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ) రాం గోపాల్‌పేట పోలీసులు అతన్ని అరెస్ట్ చేసామన్నారు.నిందితుడు మోహిత్ అగర్వాల్ భార్య సినీనటీ నేహాదేశ్ పాండే పలు తెలుగు సినిమాల్లో నటించారు.

**సామాన్య ప్రజలకు విజ్ఞప్తి**

ఇటీవల కాలంలో అనేకమంది యువకులు, విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడటం,నేరాలు చేయడం, ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం మనం చూస్తున్నామని,ఈ ఘటనలకు అనేక కుటుంబాలు బలి అయ్యాయని పోలీసులు తెలిపారు.యువత,విద్యార్థులు డ్రగ్స్‌కు బారిన పడవద్దని తల్లి దండ్రులు,తమ పిల్లల కార్యకలాపాలపై నిఘా ఉంచాలని,పోలీసులను సంప్రదించాలని,లేదా 8712661601 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని,హైదరాబాద్ సిటీ పోలీసులు యువతకు విజ్ఞప్తి చేసారు.సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టాలని,మాదక ద్రవ్యాల రహిత నగరానికి కృషి చేయాలని వారు కోరారు.

## నోట్ల రద్దు నిర్ణయంపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** నోట్ల రద్దు విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి నిర్ణయం సరైందేనని మరోసారి ఐదుగురు జడ్జీల ధర్మాసనం తీర్పు నిరూపితం చేసిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ దేశంలో సంపద కోసం వ్యక్తుల వద్ద నిక్షిప్తం కాకుండా ప్రతి పది సంవత్సరాలకు ఒకమారు నోట్లు రద్దు చేసి కొత్త నోట్ల ముద్రణ చేయాలని అప్పుడే డా.బి. అంబేద్కర్ సమైన కమిషన్‌కు ప్రతిపాదనలు చేశారు. అంబేద్కర్ ఆశయాన్ని ఆచరణలో చూపెట్టింది ప్రధాని అన్నారు. దేశంలో మితిమీరిని అవినీతిలో అదుపులో పెట్టేందుకు, ఈదేశ సరిహద్దులో ఉగ్రవాద కార్యకలాపాలను నిరోదించేందుకు స్వచ్ఛంద సంస్థల ముసుగులో భారతదేశంలో శాంతి భద్రతలను విఘాతం కల్పించాలని చూసిన పాకిస్థాన్ లాంటి తీవ్రవాద ప్రేరేపిత దేశాల నుంచి వచ్చే నల్లనం, నకిలీ నోట్లను అరికట్టేందుకు మోడి నిర్ణయం తీసుకున్నారని, ఈ నిర్ణయాన్ని సవాలుచేస్తూ 58 పిటిషన్లు దాఖలు చేశారన్నారు. మోడి ఏ నిర్ణయం తీసుకున్న దేశ ప్రజల కోసమేనని మరోసారి తేలిపోయిందన్నారు.

## నా ఐ ఫోన్‌ను హ్యాక్ చేస్తున్నారు

### రాష్ట్ర ప్రభుత్వంపై ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** ప్రభుత్వంపై బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. తన ఐ ఫోన్‌ను ప్రభుత్వం హ్యాక్ చేస్తోందంటూ ట్విట్టర్ వేదికగా ఆరోపించారు. తన ఫోన్ హ్యాక్ అవుతోందంటూ యాపిల్ సంస్థ నుంచి మెయిల్ వచ్చిందని తెలిపారు. ఆ మెయిల్‌ను కూడా ట్విట్టర్‌లో షేర్ చేశారు. ప్రభుత్వ సహకారం లేకుండా ఈ ఫోన్లను హ్యాక్ చేయలేరని యాపిల్ సంస్థ వెల్లడించిందని ఆయన పేర్కొన్నారు. మీలా నా ఐఫోన్‌ను ధ్వంసం చేయను, జాగ్రత్తగా ఉండమని నన్ను యాపిల్ కంపెనీ హెచ్చరించింది. కానీ, మీ దోపిడీ,చీకటి సామ్రాజ్యాలను ధ్వంసం చేసి,మా మహనీయులు కలలు కన్న బహుజన రాజ్యాన్ని నిర్మిస్తా' అని ట్విట్టర్‌లో ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. తమ ఫోన్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వంటి నేతలు ఆరోపించారు.

## జోసెఫ్ గోబెల్స్‌కు పునర్జన్మ రూపమే అమిత్‌షా

### కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి ఎద్దేవా

**బెంగళూర్, జనవరి 2:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతుం డటంతో పార్టీల నేతల మధ్య విమర్శల తూటాలు పేలుతున్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఉద్దేశిస్తూ ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జెడిఎస్ నేత హెచ్‌డి కుమారస్వామి ఘాటు వ్యాఖ్యలు చేశారు. జోసెఫ్ గోబెల్స్‌కు పునర్జన్మ రూపమే అమిత్‌షా అని కుమారస్వామి అన్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కుమారస్వామి విమర్శించారు. గత ఎనిమిదేళ్ల బిజెపి పాలనలో దేశం విధ్వంస మార్గంలోకి పోయిందన్నారు.



రెండో ప్రపంచ యుద్ధానికి పూర్వం జర్మనీలో నాజీ నియంత హిట్లర్‌కు గోబెల్స్ ప్రచారకర్తగా ఉండేవారు. అబద్ధపు ప్రచారాలకు రాజకీయ నేతలు గోబెల్స్‌ను ఉదాహరణగా చూపడం ఆనవాయితీగా వస్తోంది. బిజెపిని కపట పార్టీగా, అమిత్‌షాను రాజకీయ ఊసరవెల్లిగా కుమారస్వామి అభివర్ణించారు. వచ్చే ఎన్నికల్లో జెడిఎస్‌కు ఓటు వేయాలని, జెడిఎస్ కోట్లాది కన్నడిగులకు ఎటిఎంగా మారుతుందని కుమారస్వామి అన్నారు. తాము పేదలు, కూలీలు, రైతులకు ఎటిఎంగా మారుతామని ఆయన తెలిపారు. ఎటిఎం అంటే ఎనీటైం మానవత్వాన్ని చూపేదని కుమారస్వామి అన్నారు. అంతకుముందు కర్నాటకలో పర్యటించిన అమిత్‌షా జెడిఎస్‌పై విమర్శలు గుప్పించారు. జెడిఎస్ తిరిగి అధికారం చేపడ్తే కర్నాటకను ఎటిఎంగా మార్చుకుంటుందని అమిత్‌షా విమర్శించారు. అందుకు ట్విట్టర్ వేదికగా కుమారస్వామి కౌంటరిచ్చారు.

### మహిళలపై నేరాలు..

## 2022లో 31 వేల ఫిర్యాదులు : ఎన్‌సిడబ్ల్యూ

**న్యూఢిల్లీ, జనవరి 2:** మహిళలపై దాడులు, వేధింపులకు సంబంధించి 2022లో 31 వేల ఫిర్యాదులు అందాయని జాతీయ మహిళా కమిషన్(ఎన్‌సిడబ్ల్యూ) తెలిపింది. 2014 తర్వాత ఇదే అత్యధికమని పేర్కొంది. 2021లో 30,864 ఫిర్యాదులు అందగా, 2022లో 30,957 ఫిర్యాదులు అందాయని తెలిపింది. ఈ ఫిర్యాదుల్లో అధికంగా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినవే ఉన్నాయి. అవి 9710 ఫిర్యాదులని తెలిపింది. ఆ తర్వాత గృహ హింసకు సంబంధించినవి 6970, వరకట్నం వేధింపులవి 4600 ఫిర్యాదులున్నాయి. మొత్తం ఫిర్యాదుల్లో ఉత్తర్‌ప్రదేశ్ నుంచి 54.5 శాతం (16,872) ఉన్నాయని పేర్కొంది. ఆ తర్వాత ఢిల్లీలో 3004, మహారాష్ట్రలో 1381, బీహార్‌లో 1368, హర్యానాలో 1362 ఉన్నాయి.

## పదోన్నతులు

≫ స్తున్నారో అక్కడే కొనసాగించాలని పేర్కొంటారని.. వేసవి సెలవుల్లో వారికి బదలీలను ఇచ్చిన పర్మినెంట్‌గా బాధ్యతలు అప్పగిస్తారని చెప్పినట్టు సంఘాల నేతలు చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పేపర్ పదోన్నతులు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వం ఇదే కనుక అమలు చేస్తే సుమారు 11 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. అయితే పదోన్నతులు పొందే వారిలో అప్‌గ్రేడ్ చేసిన పండిట్స్, పీఈటీలు మాత్రం ఇప్పుడు ఉండే అవకాశం లేనట్టు తెలుస్తోంది. ఒకవేళ వారు తమకు పదోన్నతులు ఇవ్వకుండా వారికెలా ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. ప్రస్తుతం కేసు కోర్టులో ఉన్నందున.. దానిపై కోర్టు తీర్పు అనంతరం నిర్ణయం తీసుకుంటామని సర్కార్ సమాధానం చెప్పే అవకాశం ఉన్నట్టు సమాచారం.

పదోన్నతులను యాజమాన్యాల వారీగా ఇచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. స్కూల్ అసిస్టెంట్స్‌గా ఉన్నవారికి గెజిటెడ్ హెడ్మాస్టర్లుగా పదోన్నతులు ఇవ్వడంతోపాటు.. సెకండరీ గ్రేడ్ టీచర్లు(ఎస్‌జీటీ)గా ఉన్న వారికి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్స్(ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్మాస్టర్), స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు ఇచ్చే అవకాశం ఉంది.

ఇందుకు సంబంధించి కొత్త జిల్లాల వారీగా ఇప్పటికే సీనియారిటీ లిస్టును డిఇఒలతో సిద్ధం చేయించింది. అయితే ఇందులో ఏమైనా తప్పులున్నట్టు భావిస్తే.. వాటిని తిరిగి వారం రోజుల్లో సరి చేయించాలని ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది. రాష్ట్రంలో సీనియర్ స్కూల్ అసిస్టెంట్లుగా ఉన్న వారిలో 1970 మందికి గెజిటెడ్ హెడ్మాస్టర్లు (జీహెచ్‌ఎం)గా పదోన్నతులు ఇవ్వడానికి అవకాశం ఉంది. వీరితోపాటు సీనియర్ ఎస్‌జీటీలుగా ఉన్న వారికి స్కూల్ అసిస్టెంట్లుగా, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు ఇవ్వడానికి అవకాశం ఉంది. అలా ఇవ్వాల్సి ఉన్న వాటిలో 2000 ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం పోస్టులుగా ఖాళీగా ఉండటమే కాకుండా.. సుమారు 8 వేల వరకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతుల ద్వారా ఇవ్వాల్సినవి ఉన్నాయి.

మొత్తంగా వివిధ యాజమాన్యాల ద్వారా వీరికి పదోన్నతులు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. దీంతో సుమారు 10,500 నుంచి 11 వేల మందికి పదోన్నతులు పొందే అవకాశం ఉంటుంది.

# రైతులపై కస్టమర్ చార్జీల బాదుడు

- చెల్లించకుంటే పవర్ కట్
- రైతుల ఇళ్లకు కూడా సరఫరా నిలిపివేత
- ఎండిపోతున్న పంట పొలాలు
- విద్యుత్ శాఖ అధికారుల ప్రతాపం

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్ కస్టమర్ సర్వీస్ చార్జీలు రైతాంగం పీకలకు చుట్టుకుంటున్నాయి. కస్టమర్ సర్వీస్ చార్జీలు చెల్లించడం లేదనే పేరుతో వ్యవసాయ పంప్ సెట్లకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) చెందిన అధికారులు కరెంట్ సరఫరాను కట్ చేస్తున్నారు. దీంతో మోటార్లు తిరగక సాగు నీరందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వ్యవసాయ పంప్ సెట్‌ల వివరాలను సంబంధిత రైతుల ఇంటి కనెక్షన్‌ల వివరాతో అనుసంధానం చేస్తున్నారు. వ్యవసాయ పంప్ సెట్లకు సర్వీస్ చార్జీలు పాత బకాయిలతో సహా చెల్లించకపోతే ఇంటి వచ్చే కరెంట్ బిల్లుకు లింక్ చేసి బలవంతంగా వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచితంగా కరెంటును అందిస్తున్నట్లు ప్రకటిస్తున్నా, వివిధ చార్జీల పేరుతో విద్యుత్ శాఖ రైతులపై భారాలు మోపుతోంది. ప్రధానంగా కస్టమర్ సర్వీస్ చార్జీల కింద కేవలం 360 రూపాయల కోసం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. బావుల దగ్గరికి వెళ్లి మోటర్లకు కరెంట్ సరఫరా అయ్యేందుకు అవసరమైన ఫ్యూజులు పీక్కుని పట్టుకుపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు కరెంట్ రాకుండా సబ్ స్టేషన్ల దగ్గరే ఫీడర్లను బంద్ చేస్తుండడం రైతాంగంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. వ్యవసాయ మోటర్ల బిల్లుల వసూళ్ల కోసం చివరకు ఇంటి కరెంట్‌ను కూడా కట్ చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణలోని ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 27.13 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటికి గాను ఏడాదికి ఒక వ్యవసాయ మోటార్ పంప్ సెట్‌పై కస్టమర్ సర్వీసు చార్జీల పేరిట 360 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. లెక్క ప్రకారం 360 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, పలు జిల్లాల్లో ఇష్టారాజ్యంగా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒక మండలంలో 500 రూపాయలు, మరో మండలంలో 600 రూపాయలు, ఇంకొన్ని మండలాల్లో 700 ఇలా లెక్కా పత్రం లేకుండా కొందరు సిబ్బంది సర్వీసు చార్జీలను వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాల్లో వ్యవసాయ బోర్లకు సర్వీసు చార్జీ చెల్లించకుంటే వాటితో పాటు, సంబంధిత ఇంటి కరెంట్‌ను కూడా నిలుపుదల చేస్తున్నట్లు నిజామాబాద్, భూపాలపల్లి తదితర జిల్లాలకు చెందిన పలువురు రైతులు వాపోతున్నారు. వ్యవసాయ కరెంట్ బిల్లు చెల్లిస్తేనే తిరిగి ఇంటి కరెంట్‌ను పునరుద్ధరిస్తుండడం వివాదాస్పదమవుతోంది. మరోపక్క సర్వీస్ చార్జీల కోసం వ్యవసాయ బోర్లకు కరెంట్ సరఫరాను సబ్ స్టేషన్లలోనే బంద్ చేస్తుండటంతో దాని పరిధిలో బిల్లు చెల్లించిన రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. మోటార్లు తిరగక పంట చేలకు సాగు నీరు అందడం లేదని, ఫలితంగా పంటు ఎండిపోతున్నాయని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### సర్పంచ్‌ల నిధుల సమస్యలపై

## ధర్నాను అడ్డుకోవడం సరైంది కాదు

- పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 2, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యబద్ధంగా సర్పంచ్‌ల నిధుల సమస్యల పరిష్కారంపై ధర్నా చేస్తుంటే ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా గృహ నిర్బంధాలు చేస్తూ అరెస్టులు చేయడం దారుణమని టీపిసిసి అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ రెడ్డి తెలిపారు. సర్పంచ్‌ల నిధుల సమస్యలపై సోమవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు భగ్నం చేసేందుకు పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్టు చేసి బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్‌ల నిధుల సమస్యలపై శాంతి యుతంగా ధర్నా చేస్తుంటే తెలంగాణ ముఖ్య మంత్రి కేసిఆర్ తమ ధర్నా కార్యక్రమాలను అడ్డుకోవడం ఎసరైంది కాదన్నారు. సర్పంచ్‌ల నిధుల ఎసమసస్యలపై కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందన్నారు. తమ పోరాటాన్ని అనిచి వేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేయడం సిగ్గుచేటన్నారు. ఈ తను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడం సరైందికాదన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ తన నియోజకవర్గంలో కూడా తిరుగకుండా పోలీసులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు అన్న సమాచారం తెలియగానే కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలి వెళ్లారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## జోగయ్య దీక్ష విరమణ

### పవన్ అభ్యర్థనను ఆమోదించిన జోగయ్య

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** కాపు రిజర్వేషన్లు సాదన కోసం దీక్షకు దిగిన మాజీ మంత్రి చేగోండి హరిరామ జోగయ్యకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఫోన్ చేసారు.ఆయన పక్కనే ఉన్న వైద్యులకు హరిరామ జోగయ్య ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.కాపు రిజర్వేషన్ల కోసం 85 ఏళ్ళ వయస్సులో జోగయ్య దీక్ష చేస్తు న్నారని, ఆయన ఆమరణ దీక్షపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేసారు.ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగా ఉందని అందువలన జోగయ్యతో ప్రభుత్వం చర్చలు చేపట్టాలని సూచించారు.అప్పటికి పాలకొల్లులో జోగయ్య దీక్షను పోలీసులు భగ్నం చేసి ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అయితే జోగయ్య వైద్యులకు సహకరించలేదు.ఆయనకు బలవంతంగా ద్రవాహారం ఇచ్చేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలకు సహకారం లభించలేదు.ఈ పరిణామాల తరువాత పవన్ ఫోన్లో ఇచ్చిన సలహాను అనుసరించి దీక్ష విరమించినట్లు సమాచారం.అయితే ఆయన ఆరోగ్య స్థితి సరిగ్గా లేకపోవడంతో పోలీసుల సమక్షంలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.



### ఎపిలో బిఆర్‌ఎస్‌ను గెలిపిస్తే

## పోలవరం పూర్తిచేస్తాం

**తిరుమలలో సంచలనవ్యాఖ్యలు చేసిన తెలంగాణ మంత్రి మల్లారెడ్డి**



**తిరుమల, జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించలేదని, పోలవరం పూర్తికాలేదని అయితే ఆంధ్రలో బిఆర్ఎస్‌ను గెలి పిస్తే తెలంగాణలో కాళేశ్వరం తరహాలో పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని తెలంగాణ మంత్రి మల్లా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ పార్టీకి దేశవ్యాప్తంగా మంచిస్పందనలభిస్తోందన్నారు. ఎని మిది సంవత్సరాల కాలంలో తెలంగాణలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్‌పార్టీని ఆదరి స్తున్నారని, 2024లో ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్ఎస్ నుంచి 175నియోజకవర్గాలలో పోటీ చేయడం ఖాయమన్నారు. అంతేగాక విజయం సాధించడం కూడా ఖాయమనే నమ్మకాన్ని వ్యక్తంచేశారు మంత్రి మల్లారెడ్డి. ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్ఎస్ విస్తరణపై బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ గురిపెట్టారని, ఇవాళ రాష్ట్రానికి చెందిన పలువురు నేతలు, మాజీమంత్రి రావెల కిశోర్‌బాబుతోబాటు విశ్రాంత ఐఎఎస్ తోట చంద్రశేఖర్ తెలంగాణ భవన్‌లో కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశం ఇప్ప టికీ రాజకీయ పార్టీ లకు అస్తవ్యస్తంగా ఉందని, అయితే ఏపికి ప్రత్యేకహోదా ఇచ్చేదిలేదని పలు సం దర్భాల్లో పార్లమెంట్ వేదికగా కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం స్పష్టంచేసిందన్నారు. అయితే తాము అధికారంలోకి వస్తే ఏపికి ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం పూర్తిచేస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతోందన్నారు. అయితే పోలవరం ప్రాజెక్టు పూర్తి బిఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని మంత్రి మల్లారెడ్డి తిరుమలలో సోమవారం ఉదయం మీడియాతో సంచలన వ్యాఖ్యలు చేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలేశుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్న మంత్రి ఆలయం వెలుపల సం చలన వ్యాఖ్యలు చేయడం రాష్ట్రఅధికార, ప్రతి పక్షపార్టీల్లో కలవర పెట్టేలా మారింది.

## కాశ్మీర్‌లో నిన్న కాల్పులు.. నేడు బాంబు దాడి




**శ్రీనగర్, జనవరి 2:** జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దు జిల్లా రాజౌరిలో మైనారిటీ వర్గం లక్ష్యంగా ఉగ్రవాదులు దారుణానికి ఒడిగట్టారు. రాజౌరికి 8 కిలోమీటర్ల దూరంలోని అప్పర్ డాంగ్రి గ్రామంలో ఆదివారం ఇళ్లల్లోకి చొరబడి కాల్పులు జరిపిన సంఘటన నుంచి తేరుకోకముందే మరోమారు దాడి చేశారు. బాధితుల ఇంటి సమీపంలోనే సోమవారం భారీ పేలుడు జరిగింది. దీంతో ఆ ప్రాంతంలో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం నాటి కాల్పుల్లో మొత్తం నలుగురు మృతి చెందగా, సోమవారం నాటి బాంబు దాడిలో ఓ నాలుగేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయిందిజ ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. 'మొదటి కాల్పుల ఘటన జరిగిన ప్రాంతంలోనే పేలుడు జరిగింది. ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్ర గాయాలతో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పాత్రికేయులు అప్రమత్తంగా ఉండాలి. ఈ ప్రాంతంలోనే మరో ఐఈడిని స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేశాం' అని స్థానిక పోలీసులు తెలిపారు. ఆదివారం నాటి ఘటన బాధ్యుల కోసం గాలింపు చర్యలు చేపట్టిన క్రమంలోనే ఈ భారీ పేలుడు జరగడం తీవ్ర కలకలం రేపింది.

**రూ.10 లక్ష పరిహారం, ప్రభుత్వం ఉద్యోగం..**

ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం, ఇంట్లో అర్హులైన వారికి ప్రభుత్వం ఉద్యోగం ప్రకటించారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, గాయపడిన వారికి రూ.1లక్షల సాయం అందిస్తామని తెలిపారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని, కారకులను చట్టం ముందు నిలబెడతామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు.

## ఎన్నికలకు బిజెపి సమాయత్తం

- 11 రాష్ట్రాల్లో పర్యటనకు వస్తున్న హోంమంత్రి అమిత్‌షా
- బిజెపి ముఖ్యవ్యూహకర్త హోదాలో సమీక్షలు



**న్యూఢిల్లీ, జనవరి 2:** కేంద్ర హోంమంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు అమిత్‌షా ఈ నెలలో 11 రాష్ట్రాల్లో పర్యటించి రానున్న లోక్‌సభ ఎన్నికలకు పార్టీకి దిశానిర్దేశంచేయనున్నారు. లోక్‌సభా ప్రవాస్ కార్యక్రమం కింద ఆయన ఈ రాష్ట్రాల్లో పర్యటించి అన్ని పార్ల మెంటరీ నియోజక వర్గాలను సమీక్షించనున్నారు. 2024లో జరగనున్న సాధారణ ఎన్నికలకు ఇప్పట నుంచే కార్యాచరణ ప్రారంభించ నున్నట్లు తెలుస్తోంది. ఈనెల ఐదో తేదీ త్రిపురలోను, ఆరవ తేదీ మణిపూర్, నాగాలాండ్‌లోను బసచేస్తారు.

అక్కడినుంచిఏడో తేదీ ఛత్తీస్‌ఘర్, జార్ఖండ్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. ఈనెల 8వ తేదీ ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నట్లు పార్టీప్రకటించింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లో 16వ తేదీ పశ్చిమబెంగాల్‌లో 17వ తేదీ, కర్ణాటకలోని హుబ్లీలో 28వ తేదీ బసచేసి పార్టీ కార్యక్రమాలు,నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన పార్టీ కార్యాచరణ వంటివాటిపై సమీక్షచేస్తారు. అలాగే ఇతర పార్టీ ఎంపిల ప్రాతినిధ్యం ఉన్న నియోజకవర్గాలపైనా ఫోకస్ పెడుతున్నారు. అధికార పార్టీకి ముఖ్య వ్యూహకర్తగా ఉన్న అమిత్‌షా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వం 2014నుంచి కూడా కీలకంగాపనిచేసారు. పార్టీ అంతకుముందు 160స్థానాలను గెలిచింది. సామాజికవర్గాలను బేరీజువేసుకుంటూ నియోజకవర్గాల్లో ఉన్న అసమ్మతిని పారద్రోలితే ఈసారి ఎన్నికల్లో మరిన్ని సీట్లు గెలుచుకోగలమన్న వ్యూహంతో అమిత్‌షా ముందుకుపోతున్నారు.

దక్షిణాదిరాష్ట్రాలపై ఫోకస్‌పెట్టిన భారతీయ జనతాపార్టీ ఇప్పటికే రెండు తెలుగురాష్ట్రాల్లోప్రచారాన్ని వేడెక్కి స్తోంది.

అందులోనూ ఆంధ్రప్రదేశ్‌కు తొలిసారి రాజకీయ పరంగా వస్తున్న హోంమంత్రి మొత్తం అన్ని పార్లమెంటు నియోజకవర్గాలపైనా సమీక్షించనున్నట్లు తెలిసింది. రాష్ట్రపార్టీ నాయకత్వానికి ఎదురవుతున్న సమస్యలు, పార్టీ ఇతర మిత్రపక్షాలతో అనుసరించాల్సిన వ్యూహాలపైనా చర్చలు జరుపనున్నట్లు తేలింది.

## హైకోర్టు

≫ కేసు విషయంలో హైకోర్టులో సర్కారుకు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఈ కేసులో ఇప్పటికే సిట్ విచారణను హైకోర్టు కొట్టివేయడం తెలిసిందే. దీంతో పాటు సర్కారు అభిష్టానికి వ్యతిరేకంగా సిబిఐ విచారణకు ఆదేశించడం విదితమే. కాగా ఇదే కేసులో మొదట అనుమానితులుగా వున్న బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్‌తో పాటు కేరళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామి, అదే రాష్ట్రానికి చెందిన తుషార్ వెల్లపల్లి, హైద రాబాద్‌కు చెందిన న్యాయవాది శ్రీనివాస్‌లను సిట్ నిందితులుగా చేరుస్తూ ఎసిబి కోర్టుకు మెమో దాఖలు చేయడం సంచలనం రేపింది. ఈ నలుగురికి సిట్ తాఖీదులు జారీ చేయగా ఇందులో న్యాయవాది శ్రీనివాస్ మాత్రమే సిట్ విచారణకు హాజరుకాగా మిగతా ముగ్గురు హైకోర్టు నుంచి స్టే పొంది దర్యాప్తుకు దూరంగా వుండసాగా రు. ఇదే సమయంలో సంతోష్, జగ్గుస్వామి, తుషార్, శ్రీనివాస్‌లను ఎంఎల్ఎలకు ఎర కేసులో నిందితులుగా చేరుస్తూ సిట్ దాఖలు చేసిన మెమోను సంతోష్ సహా నలుగురు ఎసిబి కోర్టులో సవాల్ చేయగా వీరి పిటిషన్‌ను విచారించిన ఎసిబి కోర్టు ఇదివరకే దీనిని కొట్టివేసింది. అనుమానితులుగా వున్న వారిని ఏకపక్షంగా నిందితు లుగా చేర్చడం సరైనది కాదని ఎసిబి కోర్టు తప్పుపట్టింది. కాగా ఎసిబి కోర్టు నిర్ణయాన్ని సిట్ తరపు న్యాయవాది హైకోర్టులో రివిజన్ పిటిషన్ రూపంలో సవాల్ చేశా రు. దీనిపై హైకోర్టులో సోమవారం నాడు విచారణ జరిగింది. సిట్ రివిజన్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు దానిని కొట్టి వేయడంతో పాటు ఈ కేసుకు సంబంధించి ఎసిబి కోర్టు ఇదివరకే ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఎసిబి కోర్టు ఈ విషయంలో ఇప్పటికే స్పష్టమైన తీర్పు ఇచ్చినందున ఇందులో హైకోర్టు జోక్యం అవసరంలేదని వ్యాఖ్యానించింది. హైకోర్టు తీర్పుతో ఫాం హౌస్ కేసులో నిందితులుగా చేర్చబడ్డ సంతోష్ సహా మిగతా ముగ్గురికి ఊరట లభించింది.

**సంతోష్ సహా నలుగురి విచారణపై స్టే పొడిగింపు**

ఇదిలావుండగా ఎంఎల్ఎలకు ఎర కేసులో సంతోష్, జగ్గుస్వామి, తుషార్, శ్రీనివాస్‌ల విచారణపై వున్న స్టేను ఈ నెల 23వ తేదీ వరకు హైకోర్టు పొడిగిం చింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు విచారణను సిట్ నుంచి తప్పించి సిబిఐకి ఇచ్చినందున సిట్ ఇచ్చిన తాఖీదులపై స్టే పొడిగించడం ఎందుకని ప్రశ్నించింది. దీనిపై డిఫెన్స్ న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ హైకోర్టు తీర్పు కాపీ ప్రభుత్వం తీసుకునే వరకు సస్పెన్షన్ అమల్లో వుంటుంది కాబట్టి స్టే పొడిగించాలని కోరారు. డిఫెన్స్ న్యాయవాది విజ్ఞప్తి మేరకు హైకోర్టు నలుగురివిచారణపై వున్న స్టేను జనవరి 23 వరకు పొడిగించింది.

## ఉక్రెయిన్ భీకర క్షిపణి దాడి

### 400 మంది రష్యా సైనికుల మృతి

### ప్రతీకారంగా కీవ్‌పై రష్యా దాడులు

**కీవ్, జనవరి 2:** రష్యాకు ఉక్రెయిన్ సైన్యం దీటుగా జవాబిచ్చింది. తాజాగా మాస్కో ఆక్రమణలోని డొనెట్స్క్ ప్రాంతంపై ఉక్రె యిన్ సైన్యం విరుచుకుపడింది. అక్కడి మకివ్కా నగరంపై జరిపిన భీకర క్షిపణి దాడుల్లో 400మంది వరకూ రష్యన్ సైనికులు మృతి చెందినట్లు ఉక్రెయిన్ తెలిపింది. మరో 300మంది గాయపడినట్లు పేర్కొంది. రష్యా సేనలు ఆశ్రయం పొందు తున్న ఓ భవనంపై దాడి చేశామని, వారికి భారీ ప్రాణ నష్టం కలిగించామని ఉక్రెయిన్ తెలిపింది. అయితే, తమకు జరిగిన ప్రాణ నష్టం విషయంలో రష్యా వివరణ ఇచ్చింది. దాడి వాస్తవమేనని పేర్కొన్న రష్యా..తమవైపున 63మంది మాత్రమే చనిపోయారని తెలిపింది. నూతన సంవత్సరం మొదటిరోజు అర్ధరాత్రి ఈ దాడి జరిగిందని డొనెట్స్క్‌లోని రష్యా అనుకూల సీనియర్ అధికారి డానిల్ బెజ్సోనోవ్ తెలిపారు. అమెరికా సరఫరా చేసిన ఎంఎల్ఆర్ఎస్ హిమార్స్ క్షిపణులతో ఈ దాడికి పాల్పడినట్లు ఆయన ఆరోపించారు. ఆ ప్రాంతంపై దాదాపు 25 రాకెట్ దాడులు జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనకు ప్రతీకారంగా రష్యా సేనలు ఆదివారం రాత్రి కీవ్‌పై డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. కీలకమైన మౌలిక సదుపాయాలను రష్యా లక్ష్యంగా ఎంచుకున్నట్లు కీవ్ గవర్నర్ తెలిపారు. సోమవారం కూడా దాడులు జరిగే అవకాశమున్నదని కీవ్ నగర ప్రజలను హెచ్చరిస్తూ షెల్టర్లలో దాచుకోవాలని సూచించారు.


తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ

లేఖ నెం.1116/2022/K5, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన** తేది: 28.12.2022

నిర్మల్ జిల్లా, ఖానాపూర్ అటవీ డివిజన్ ఉడ్డుంపూర్ మరియు కడం రేంజిల పరిధిలో యందు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ క్వార్టర్-1 నెంబర్ మరియు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ క్వార్టర్-1 నెంబర్ కట్టుటకు సమోదిత కాంట్రాక్టర్లు/పని అనుభవము గల సంస్థల నుండి ఈ టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ దాఖలు డౌన్‌లోడ్: 18.01.2023, టెండర్లు స్వీకరించే చివరి తేది: 18.01.2023, సాంకేతిక బిడ్ తెరుచు తేది: 18.01.2023 సా.04.30 గం.ల వరకు, వాణిజ్య బిడ్ తెరుచు తేది: 19.01.2023 మ.03.00 గం.లకు. తదుపరి వివరములకై www.eprocurement.gov.in ను దర్శించగలరు. ఫోన్ నం.9441169543.

DIPR.No.2950-DP/CL/Advt/1/2022-23, తేది: 02.01.2023 సం/- అటవీ మండల అధికారి, ఖానాపూర్

# 'శాకుంతలం'...వచ్చేనెల్లో రిలీజ్

అద్భుతమైన విజువల్స్, భారీ బడ్జెట్‌తోసినిమాలను రూపొందించే ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ వెండితెరపై ఆవిష్కరిస్తున్న అద్భుత పౌరాణిక దృశ్యకావ్యం శాకుంతలం.. ఇండియన్ సినీ ప్రేక్షకులు 2023లో చూడాలనుకుని ఆసక్తిగా ఎదురుచూసుతన్న విజువల్ వండర్‌గా ఈచిత్రం తనదైన ప్రత్యేకతను సంపాదించుకుంది.. అందాల సుందరి సమంత ఇందులో టైటిల్ పాత్రలో నటించారు.. ఇండియన్ స్రీన్‌పై ఇప్పటి వరకు రాని విధంగా ఈ పౌరాణిక ప్రేమగాథను భారీ



బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా గుణశేఖర్ రూపొందిస్తున్నారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు సమర్పణలో నీలిమ గుణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కవి కాళిదాసు రచించిన సంస్కృత నాటకం అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా చేసుకుని ,శాకుంతలం చిత్రాన్ని గుణశేఖర్ తెరకెకి ్కంచారు.. శకుంతల, దుష్యంత మహారాజు అజరామరమైన ప్రేమ కథ ఇది.. ఇందులో శకుంతలగా సమంత, దుష్యంతుడిగా దేవ్ మోహన్ నటించారు.. చిత్రీకరణ పూర్తిచేసుకున్న శాకుంతలం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకునే పనిలోఉంది.. ఈచిత్రంఫస్ట్‌లుక్‌కు అద్భుతమైన స ్పందన వచ్చింది. ఇపుడు నిర్మాతలు ఈసినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఈ ఏడాది ఫిబ్రవరి 17న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందించటానికి ఈసినిమాను 3డిలో రూపొందిస్తున్నారు. సమంత టైటిల్ పాత్రధారిగా నటించిన శాకుంతలం చిత్రంలో డాక్టర్ ఎం. మోహన్‌బాబు, ప్రకాష్‌రాజ్, మధుబాల, గౌతమి, ఆదితి బాలన్, అనన్య నాగళ్ల, జిస్సు సేన్ గుప్తా కీలకపాత్రలను పోషించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హా యువరాజు భరతుడి పాత్రలో నటించటం ప్రధాన ఆకర్షణ కానుంది.. ప్రముఖ నిర్మాత దిల్ రాజపు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, గుణ టీమ్ వర్క్ ్స పతాకాలపై నీలిమ గుణ నిర్మాతగా శాకుంతలం సినిమారూపొందుతోంది.. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందించారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు..

# పంజా వైష్ణవ్ చిత్రం రిలీజ్ డేట్



పంజా వైష్ణవ్‌తేజ్ హీరోగా సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్ సంయుక్త నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న చిత్రం షూటింగ్‌కార్య క్రమాలు శరవేగంగా జరుగుతు న్నాయి.. శ్రీకాంత్ ఎన్. రెడ్డి దర్శకుడిగా ఈచిత్రం ద్వారా పరిచయం అవుతున్నారు.. కథానాయిక ్గా శ్రీలీల నటిస్తోంది.. ఈచిత్రాన్ని నిర్మాతలు ఎస్. నాగవ ంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకరస్టూడియోస్ చిత్ర సమర్పకులుగా వ్యవహరిస్తోంది.. ఆంగ్ల సంవత్సరాది శుభవేళ ఈచిత్రానికి సంబం ధించిన ఓ ప్రచార చిత్రాన్ని సోమవారం విడుదలచేశారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్ 29న ఈచిత్రం విడుదల కానుంది.. ఈ ప్రచారచిత్రంలో తీగల కంచె అవతల అస్పష్టంగా కన్పిస్తున్న హీరోనిల్చున్న తీరు, మరోవైపు కంచె తగలబడుతున్న వైనం, ఆసక్తి రేకెత్తిస్తోంది..తొలి చిత్రంతోనే స్టార్‌గా ప్రేక్షక హృదయాల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకున్న వైష్ణవ్‌తేజ్ మాస్ అవతారం ఈచిత్రంలో కన్పిస్తోంది.. ఈ విషయాన్ని గతంలోపౌరుషానికి ప్రతీకగా విడుదల అయిన ప్రచార చిత్రం నిరూపించింది.. అంతే కాదు భారీస్థాయిలో చిత్ర నిర్మాణం జరుగుతోంది. ఇది పూర్తిస్థాయి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అని మేకర్స్ తెలిపారు.. ఇప్పటికే చిత్రం చాలా భాగం షూటింగ్ పూర్తిచేసుకుంది.. టైటిల్, మరిన్ని వివరాలను తెలియజేస్తామని తెలిపారు.



## అందాల ఆరబోత


టాలీవుడ్ ముద్దుగుమ్మ నిక్కీ తంబోలీ.. 'చీకటి గదిలో చితక్కొట్టుడు'మూవీతోప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అందాల ఆరబోత మరో లెవల్ అన్నట్టుగా యువతను ఆకట్టుకుంది.. ఒకవైపు హీరోయిన్‌గా కాంచన 3, తిప్పరా మీసం.. నటిం చింది..అంతేకాదు బిగ్‌బాస్‌లో వరు సగా రెండు సార్లు చాన్స్ దక్కించుకుని హిందీ ప్రేక్షకులకు కూడ చేరువైంది.. బుల్లితెర, వెండితెర, ఓటిటి ఇలా ఏ ప్లాట్‌ఫామ్ అయినా సరే చాన్స్ వస్తే సందడి చేసింది.. సోషల్ మీడియాలో ఆమెషేర్ చేసిన ఫొటోలు కుర్రకారు మతి పోగొడుతూ ఉంటుందనే కామెంట్లు కూడ ఉన్నాయి.. అందాల ఆరబోతలో హద్దులు ఉండవు అనేలా ఆమె ఫొటోషూట్స్ ఉంటాయనే టాక్ తెచ్చుకుంది భామ.,



# వాల్తేరు వీరయ్య..సెన్సార్ కంప్లీట్

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి మూవీ వాల్తేరు వీరయ్య,, అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగాఉంది.. ఈచిత్రంలోరవితేజ నటిస్తున్నారు.. ఇద్దరూ కలిసి అలరించిన పూనకాలు లోడింగ్ సాంగ్‌కుమంచి స్పందన వచ్చింది. ఇక ఆల్బమ్ లోని బాస్ పార్టీ, నువ్వు శ్రీదేవి, నేను చిరంజీవి.. వాల్తేరు వీరయ్య టైటిల్‌ట్రాక్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్స్‌గా నిలిచాయి... ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న వాల్తేరు వీరయ్య తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. పాటలు, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్ సీక్వెన్స్,ఎమోషన్స్ అద్భుతంగా ఉన్నాయని, చిరంజీవి,రవితేజలను కలిసి తెరపూ చూడటం పండగలా ఉందని సెన్సార్ బోర్డుసభ్యులు యూనిట్‌ను అభినందించారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్నిమైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాతగా వ్యహరిస్తున్నారు.. ఈచిత్రం జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా సంక్రాతి పండుగ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'వీరసింహారెడ్డి' విజువల్ ఫీస్ట్‌లా ఉంటుంది



**గాడ్ ఆఫ్ మాసస్ 'నట సింహ' నందమూరి బాలకృష్ణ హీరోగా బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.. ఈనెల 12న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో సినిమాటోగ్రాఫర్ రిషి పంజాబీ మీడియాతో మాట్లాడారు..**

**కెమెరామెన్‌గా సినిమాకు మొదటి ప్రేక్షకుడు మీరు. ఈచిత్రం ఎలా ఉండబోతోంది?**

వీరసింహారెడ్డి లార్జన్ దెన్ లైఫ్ మూవీ.. యాక్షన్, ఎమోషన్స్, విజువల్స్ నెక్ట్స్ లెవల్‌లోఉంటాయి.. ప్రేక్షకులకు సినిమా విజువల్ ఫీస్ట్‌లా ఉంటుంది.. సినిమాచూస్తున్నపుడు చాలా చోట్ల గూస్ బంప్స్ వస్తాయి. వీరసింహారెడ్డి బిగ్ బ్లాస్టింగ్ ఎంటర్‌టైనర్.

**బాలకృష్ణతోపనిచేయటం ఎలా అన్పించింది?**

బాలకృష్ణగారితో పనిచేయటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. టెక్నీషియన్లను చాలా గొప్పగా అర్థంచేసుకుంటారు. చాలా గౌరవిస్తారు. బాలయ్యగారికి ప్రతి డిపార్ట్‌మెంట్‌పై గొప్పఅవగాహన ఉంది.. చాలా ఫ్రీడమ్ ఇస్తూ టెక్నీషియన్లను మంచి కంఫర్ట్‌జోన్‌లో ఉంచుతారు.. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ అవుట్ స్టాండింగ్.

**ఈచిత్రం కోసం ఎన్ని లొకేషన్స్‌లో షూట్ చేశారు. షూటింగ్ పరంగా కష్టమైన లొకేషన్ ఏది?**

ఈచిత్రంకోసం ఏడాది పాటు షూట్ చేశాం.. దాదాపు అన్ని రుతువుల్లో షూటింగ్ జరిగింది. సిరిసిల్లలో షూట్ చేస్తున్నపుడు తీవ్రమైన ఏవడ ఇఉండేది. అలాగే టర్కీ, ఇస్తాంబుల్, అంటాల్యాలో కూడ షూట్‌చేశాం.. అక్కడ కూడ చాలా వేడి ఉంటుంది.ఈసినిమాలో రగ్గడ నెస కావాలి.. దాని కోసం టీం అంతా చాలా హార్డ్‌వర్క్ చేసి దాన్నిఎచీవ్ చేశాం..

**టెక్నికల్‌గా ఈ సినిమా కోసం ఏమైనా ప్రయోగాలుచేశారా?**

బాలకృష్ణగారి పర్సోనా లార్జర్ దెన్ లైఫ్.. దాన్ని తెరపై ఎంత గొప్పగా ఆవిష్కరించాలనే దానిపైప్రత్యేకమైన దృష్టిపెట్టాం.. లండన్ నుంచి తీసుకొచ్చిన న్యూసెటప్ లెన్స్‌లు వాడాం.. కలర్స్ అద్భుతంగా ఉంటాయి.. సినిమా విజువల్‌ఫీస్ట్‌లా ఉంటుంది.


**దర్శకుడు గోపీచంద్ మలినేనితో పనిచేయటం ఎలా అన్పించింది?**

గోపీచంద్ డైనమిక్ వండర్‌ఫుల్ డైరెక్టర్.. తనకి చాలా మంచి భవిష్యత్ ఉంటుంది.. ఆలోచనలు పంచుకోవటం పట్ల చాలా ఓపెన్‌గా ఉంటారు. తనతో పనిచేయటం మంచి అనుభూతి.. తన గతచిత్రం క్రాక్ చూశాను. నిజానికి మేం కలిసి ప్రాజెక్టుచేయాల్సి ఉంది.. వేర్వేరుప్రాజెక్టులు ఉండటం వలన కుదరలేదు.. ఇపుడు తనతో కలిసి పనిచేయటం ఆనందాన్ని ఇచ్చింది.

**మైత్రీ మూవీస్ నిర్మాతల గురించి?**

రవిగారు, నవీన్‌గారు చాలా అద్భుతమైన నిర్మాతలు.. వారి సపోర్ట్‌మర్చిపోలేను.. ఇంత గొప్ప నిర్మాతలను నేను చూడలేదు.. వారికి సినిమా పట్ల గొప ్ప ప్యాషన్ ఉంది.. సినిమాను చాలా చక్కగా అర్థంచేసుకుంటారు. సినిమాకు ఏం కావాలంటే అది సమకూరుస్తారు. మైత్రీమూవీ మేకర్స్‌తోమళ్లీమళ్లీ కలిసి పనిచేయాలని ఉంది.

# మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ 'చక్రవ్యూహం'



సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత శ్రీమతి సావిత్రి నిర్మిస్తున్న చిత్రం చక్రవ్యూ హం.. ఈ చిత్రంలో ఎన్నో సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన విలక్షణ నటుడు అజయ్ ప్రధానపాత్రలోనటిస్తున్నారు.. ఈసినిమాకు చెట్కూరి మధుసూధన్ దర్శకత్వం వహిస్తున్నారు.. తెలుగు సినిమా ఖ్యాతిని, తెలుగు సినిమా స్థాయిని పెంచిన స్వర్గీయ సూపర్‌స్టార్ కృష్ణ గారి చేతులమీదుగా గతంలో ఈసినిమా పోస్టర్‌ను లాంచ్ చేసినట్టు మేకర్స్ గుర్తుచేసుకున్నారు. ఈ పోస్టర్‌ను లాంచ్ చేసిన కృష్ణగారు ఈచిత్రం యూనిట్‌కు ఆశీస్సులు అందజేసినట్టు మేకర్స్ తెలిపారు.. ఈచిత్రం మర్డర్ మిస్టరీ క్రైమ్‌థ్రిల్లర్‌గా ఉంటుందని తెలుస్తోంది.. చెట్కూరి మధుసూధన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని శ్రీమతి సావిత్రి నిర్మాతగా, వెంకటేష్,అనూష సహ నిర్మాతలుగా వ్యహరిస్తున్నారు.భరత్ మంచిరాజు సంగీతం అందిస్తున్నారు..



# 8 ప్యాక్ బాడీకి సోషల్ మీడియా షేక్!



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ పరిచయం అక్కర్లేని పేరు.. తన ఫిజిక్‌తో, లుక్‌తోఅమ్మాయిల కంటిమీద నిద్ర లేకుండా చేశారాయన..50ఏళ్లకు చేరువకాబోతున్న ఈ సూపర్‌స్టార్ తాజాగా తన చిత్రం కోసం ఏకంగా 8 ప్యాక్స్‌బాడీని చూపించటంతో అభిమానులు ఫిదా అవుతున్నారు. యాక్షన్ చిత్రాలను ఇష్టపడే వారి కోసం అన్నట్టుగా తాజాగా సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలోఫైటర్ అనే మూవీ రూపొందు తోంది..ఇందులోదీపికా పడుకొనే హీరోయిన్‌గా నటిస్తున్నట్టు ఇప్పటికే ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే.. ఈమూవీలో హృతిక్ ఎలా కన్పించబో తున్నాడో ఈ ఫొటోలోని ఆయన 8ప్యాక్ బాడీ లుక్ చూస్తే అర్థమైపోతుంది.. కాగా తన అభిమానులకు న్యూఇయర్‌కానుకగా ఈఫొటోను ఆయన పోస్ట్‌చేశారు. కాగా ఫైటర్ చిత్రంలో ఆయన బాడీ లాంగ్వేజ్ మరోస్థాయిలోఉంటుందని

# శ్రీసింహా 'భాగ్ సాలే' పాట



నేటితరం యువతను ఆకట్టుకునే సరికొత్త కథతోదర్శకుడు ప్రణీత్ సాయి నేతృత్వంలో యువ నటుడు శ్రీ సింహా హీరోగా రూపొందుతున్నచిత్రం భాగ్ సాలే.. ఫస్ట్‌లుక్ నుంచే ఈచిత్రం పై ఆసక్తి పెంచుతోంది సినిమా.. ఒక్కో లిరికల్ సాంగ్ రిలీజ్ చేస్తూ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుం టోంది.. ఈచిత్రం నుంచి తాజాగా ప్రేమకోసం.. అనే మాస్ నెంబర్‌ను విడుదల చేశారు.. సెన్సే షనల్ మ్యూజిక్ డైరెక్టర్ కాలభైరవ స్వర కల్పనలో కాసర్లశ్యామ్ సాహిత్యాన్ని అందించిన ఈ పాటను మంగ్లీ ఎనర్జిటిక్‌గా పాడింది.. నందినీ రాయ్ తన డ్యాన్సులతో పాటకుజోష్ తీసుకొచ్చింది.. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్, బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ సినిమా బ్యానర్లపై అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కళ్యాణ్ సింగనమల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. నేహాసోలంకి హీరోయిన్‌గా నటిసోత ంది.. జాన్ విజయ్, నందిని రాయ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఆద్యంతం థ్రిల్ చేసే ఈ కథలో రాజీవ్ కనకాల, వైవా హర్ష, సత్య, సుదర్శన్, వర్షిణి తదితరులు నటిస్తున్నారు. త్వరలో ఈచిత్రం రిలీజ్‌కు సిద్ధమవుతోంది.

# 'ఫలానా అబ్బాయి 'ఫలానా అమ్మాయి'

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్‌గుడ రొమాంటిక్ మూవీ 'ఫలానా అమ్మాయి' . శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్నారు. హిట్ పెయిర్ నాగశౌర్య, మాళవిక నాయర్ జోడీగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 2022లో ధమాకా, కార్తికేయ2 చిత్రాలతో భారీ హిట్స్ అందుకుంది... నటుడు నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస అవసరాల కలిసి గతంలో ఊహలు గుసగుసలాడే., జ్యోఅచ్యుతానంద అనే రెండు గుర్తుండిపోయే చిత్రాను అందించారు. ఈరెండూ వారిలోని ఉత్తమ ప్రతిభను బయటకు తీసుకొచ్చాయి... థియేటర్ల లో ఎంతగానో ఆకట్టుకున్న ఈచిత్రాలు బుల్లితెర, ఓటిటిలో ఇప్పటికీ ఆదరణ పొందుతున్నాయి.. ఇపుడు ఈ కొత్తచిత్రంతో హ్యాట్రిక్ విజయాన్ని అందుకోవటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ మూవీ



ఫస్ట్‌లుక్‌ను సోమవారం విడుదల చేశారు. నాగశౌర్య, మాళవిక నాయర్ ఇద్దరూ ఫార్మల్ వింటర్ వేర్ ధరించి , ప్రయాణంలో ఒకరిపై ఒకరు వాలిపోయి సంగీతం వింటూ కన్పించారు.. పోస్టర్‌లో అందమైన వస్త్రధారణతో, అంతకంటే అందంగా ఉన్న ఆ జంటను చూస్తుంటే ఈ ఫీల్ గుడ్‌ఫిల్మ్ ఎపుడు రిలీజ్ అవుతుందా అనే ఆసక్తి కలుగుతోంది.. ఈచిత్రం ఒక దశాబ్దం పాటు ఓ జంట మధ్య సాగే ప్రేమ ప్రయాణం , హెచ్చుతగ్గులతో కూడిన ఆ ప్రయాణం ఎంతో ఆసక్తికరంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈచిత్రం 18 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల వయసు వరకు సాగే వారి ప్రయాణంలోకి ప్రేక్షకులను తీసుకెళ్తుందన్నారు. ఇందులో ప్రేమసన్నివేశాలు చాలా సహజంగా హృదయాన్ని హత్తుకునేలా ఉంటాయన్నారు. ఈచిత్రంలో ప్రేమను ఇంద్ర ధనుస్సు లాగా ఏడు విభిన్న రంగుల్లో ప్రదర్శించబోతున్నట్టు దర్శకుడు అవసరాల శ్రీనివాస్ తెలిపారు.. ఆయన సంభాషణలు ఈచిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి..కళ్యాణ్ మాలిక్ సంగీతం అందిస్తున్నారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'ప్రత్యర్థి' ఈనెల 6న విడుదల



తెలుగు సినీ ప్రేక్షకుల అభిరుచి మారుతోంది.. రొటీన్ మాస్ మసాలా చిత్రాల ను అంతంగా ఇష్టపడటం లేదు. కొత్త కథలను, ఎగ్జయిటింగ్ అన్పించే కథనంతో వచ్చే చిత్రాలను ఆదరిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యర్థి అంటూ ఓ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించబోతున్నారు.. రవి వర్మ, రోహిత్ బెహల్, అక్షత సోనవానె ప్రముఖ పాత్రల్లో నటించారు. యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ శంకర్ ముడావత్ దర్శకత్వం వహిస్తున్నారు.. గాలు పాలు డ్రీమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సంజయ్ సాహా నిర్మించారు. జవనరి 6న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈచిత్రానికి సంబంధించి ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సానా విడుదల చేసి యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. నగరంలో జరిగిన మిస్సిం గ్ కేసును ఇన్వెస్టిగేట్ చేసే ఎస్ఐ చనిపోవటం, ఆ కేసును పరిష్కరించేందుకు పోలీసులు రంగంలోకి దిగటం వంటివిచూపించటం వల్ల మొదటల్లోనే కట్టిపడే సినట్టు అయింది ట్రైలర్.ట్విస్టులు ఉన్నాయని తెలుస్తోంది.. ట్రైలర్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది..

# మట్టిలోని మాణిక్యాలు

వివక్ష, యుద్ధం, హింస, పరిస్థితులు.. వాళ్లలోని నాయకత్వ లక్షణాలని వెలికితీశాయి. మట్టిలోని మాణిక్యాల్లా మరుగున పడ్డ వాళ్లని సానబెట్టి వజ్రాల్లా తయారుచేశాయి. ప్రపంచం మెచ్చిన మహిళా నాయకురాళ్లలో వీళ్లూ కొందరు..

**అందమైన** బొలివియాకి ఆకర్షణ మల్ల యుద్ధాలే. అక్కడి చోలిటా రెజ్లింగ్'.. గృహహింస నుంచి స్వీయ రక్షణ కోసం మొదలైంది. దీనిలో..ఎంతటి మగాడినైనా మహిళా యోధులు ఎత్తి పారేయగలరు. ఆ ప్రాంత మేయర్‌గా పగ్గాలు చేపట్టి ఆ దేశ రాజకీయాల్లో సంచలనంగా మారి 34 ఏళ్ల **మోనికా ఇవాకోపా యుర్గా.** లింగ వివక్షపై


మోనికా

పోరాడి విద్యార్థి నాయకురాలిగా ఎదిగింది. ఆ తెగువే. ఆమెకి సెనెటర్‌గా, మేయర్‌గా గెలిచే ఆత్మ విశ్వాసాన్ని ఇచ్చింది. అంతర్గత విభేదాల కారణంగా తలెత్తిన హింసని తట్టుకోలేక ఉన్న మేయర్ నగరం విడిచి పారిపోతే మోనీ మాత్రం 'ఆడవాళ్లు వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడాలి. మోకాళ్ల మీద కాదు. నాకు పారిపోవడం చేతకాదు గెలుపైనా ఓటమైనా ఇక్కడే' అంటూ మరింత మంది స్త్రీలు రాజకీయాల్లో రావడానికి స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ ఏడాది టైమ్ గుర్తించిన 100మందిమహిళల్లో మోని ఒకరు.

**ఏడేళ్ల** వయసులో ఇరాక్‌లోని కుర్దిస్థాన్ నుంచి శరణార్థిగా స్కాట్లాండ్ చేరుకుంది. రోజా సలీహ్. అక్కడా వాళ్ల పరిస్థితి బాగాలేదు. శరణార్థులకు ఇచ్చే ఫుడ్ వోచర్స్ తీసుకుని ఆకలితో దుకాణానికి వెళ్తే, అక్కడి వాళ్లు తన తల్లి తానియాని చూసిన తీరుని రోజా ఎప్పటికి మర్చిపోదు. తండ్రికి ఉపాధిలేదు. తన మాతృభాషని మాట్లాడ కూడదు. చేతిలో ఎప్పుడూ రేప్ అలారమ్ పెట్టుకోవాల్సిందే. 'శరణార్థులయితే ఇంత దయనీయంగా బతకాలా?' అంటూ స్నేహితురాళ్లతో కలిసి.. 15 ఏళ్లకే 'గ్లాస్‌గో గర్ల్స్' పేరుతో శరణార్థి


రోజా సలీహ్.

హక్కుతల కోసం పోరాడుతోంది. దాని ఫలితంగానే.. మైనారిటీలు అధికంగా ఉండే పొలాక్ ప్రాంతం నుంచి కౌన్సెలర్‌గా ఎదిగింది. ఇలా ఒక శరణార్థి ఆ దేశంలో కౌన్సెలర్‌గా విజయం సాధించడం ఇదే మెదటిసారి.

**సౌకర్యాలు** అంతంత మాత్రంగా ఉండే బడి అది. కనీసం బోర్డు తుడవడానికి డస్టర్లకూ కొరతే. అది గమనించిన ఓ చిన్నారి. వృథా దుస్తులతో డస్టర్లు చేసి పట్టుకొచ్చింది. మరికొన్నాళ్ల వరకూ ఆ స్కూల్‌కి


ద్రౌపదిముర్ము

డస్టర్ల అవసరం రాలేదు. 'ఆరోపణలు ఎవరైనా చేస్తారు. పరిష్కారం వెతికే వాళ్లే గొప్ప. అది నాకు ఆ చిన్నారిలో కనిపించింది' అంటారు ప్రస్తుతం రాష్ట్రపతిగా పగ్గాలు చేపట్టిన ద్రౌపదిముర్మును తలుచుకున్న ఆమె మాస్టారు వసంత్‌కుమార్ గిరి. ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లా బైడపోసి గ్రామంలో జన్మించిన ముర్ము తర్వాత అధ్యాపక వృత్తిలోనూ కొనసాగారు. 'ఆమె కొట్టి.. తిట్టి చెప్పిన సందర్భంరం ఒక్కటీ

లేదంటారు ఆమె శిష్యులు. రాజకీయాల్లోనూ ఆమె మౌనంగానే ఎదిగారు. ఇద్దరు బిడ్డల్నీ, భర్తనీ కోల్పోయినా.. ధైర్యంగా జీవితాన్ని ఎదురీది దేశ అత్యున్నత స్థానానికి చేరారు. రాష్ట్రపతి అయిన గిరిజన మహిళగా చరిత్ర సృష్టించారు. సౌకర్యాలు అంతంత మాత్రంగా ఉండే బడి అది. కనీసం బోర్డు తుడవడానికి డస్టర్లకూ కొరతే. అది గమనించిన ఓ చిన్నారి. వృథా దుస్తులతో డస్టర్లు చేసి పట్టుకొచ్చింది. మరికొన్నాళ్ల వరకూ ఆ స్కూల్‌కి డస్టర్ల అవసరం రాలేదు. 'ఆరోపణలు ఎవరైనా చేస్తారు. పరిష్కారం వెతికే వాళ్లే గొప్ప. అది నాకు ఆ చిన్నారిలో కనిపించింది' అంటారు ప్రస్తుతం రాష్ట్రపతిగా పగ్గాలు చేపట్టిన ద్రౌపదిముర్మును తలుచుకున్న ఆమె మాస్టారు

వసంత్‌కుమార్ గిరి. ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లా బైడపోసి గ్రామంలో జన్మించిన ముర్ము తర్వాత అధ్యాపక వృత్తిలోనూ కొనసాగారు. 'ఆమె కొట్టి.. తిట్టి చెప్పిన సందర్భంరం ఒక్కటీ లేదంటారు. ఆమె శిష్యులు. రాజకీయాల్లోనూ ఆమె మౌనంగానే ఎదిగారు. ఇద్దరు బిడ్డల్నీ, భర్తనీ కోల్పోయినా. ధైర్యంగా జీవితాన్ని ఎదురీది దేశ అత్యున్నత స్థానానికి చేరారు. రాష్ట్రపతి అయిన గిరిజన మహిళగా చరిత్ర సృష్టించారు.

**యానాజికోవిచ్** మెడికల్ విద్యార్థిని. తన మాతృభూమి ఉక్రెయిన్ కోసం పోరాడుతున్న సైనికులకు వైద్యసాయం చేయడం కోసం 19 ఏళ్లకే యుద్ధభూమిలో అడుగుపెట్టింది. 'హాస్పిటలర్స్ బెటాలియన్' పేరుతో మెడికల్ వాలంటీర్లని అందించే స్వచ్ఛంద సంస్థను స్థాపించి వందలమంది సైనికులని కాపాడింది. ఈ క్రమంలోనే యాక్సిడెంట్‌కి గురై ఆరునెల్లు మంచానికే పరిమితం అయ్యింది. ఆ సమయంలో ఆమె గర్భవతి. వైద్యులు ప్రమాదం అని వారించినా ధైర్యంగా బిడ్డకు జన్మనిచ్చింది. ఆర్డర్ ఆఫ్ మెరిట్ సహా ఉక్రెయిన్ ప్రభుత్వం ఇచ్చే నాలుగు పురస్కారాలు అందుకుని.. ఉక్రెయిన్ పార్లమెంట్‌లో ఎంపిగా అడుగుపెట్టింది. రణరంగంలో ఏ సైనికుడూ గాయాల కారణంగా మరణించకూడదని ఈ ఏడాది తన సేవని మరింత విస్తృతం చేసి ఉత్త నాయకురాలిగా అందరి ప్రశంసలు అందుకుంది.


యానాజికోవిచ్

**అమెరికాలో** విచ్చలవిడి ఆయుధ వినియోగంపై నియంత్రణ, పర్యావరణ పాలసీలకోసం పోరాడిన కాట్రగడ్డ అరుణామిల్లర్.. ఇంజినీర్‌గా కెరియర్‌ని మొదలుపెట్టారు. సామాజిక సేవపై ఆసక్తికొద్దీ రాజకీయాల బాట పట్టారు. పాఠశాలలు, ఉపాధి, కమ్యూనిటీ కేంద్రాలు అందరికీ అందుబాటులో ఉండేలా చూశారు. పాదచారులు, సైకిల్ నడిపేవారు. వికలాంగు


అరుణామిల్లర్..

లకు అనువుగా కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందిన అరుణ మేరీల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా గెలిచి భారతకీర్తిని విస్తరింపచేశారు.

**చెన్నైకి చెందిన ప్రమీలా జయపాల్, డాక్టర్ వందనాస్లాటర్, నబీలాసయ్యద్, మేఘన్‌శ్రీనివాస్ వంటివారు తమ నాయకత్వ లక్షణాలతో ఈ సారిత అమెరికా రాజకీయాల్లో మెరిశారు.** ❑

# 19వ పాశురం

కుత్తువిళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిన్మేల్
మెత్తెన్ఱ పఞ్చశయనత్తిన్ మేలేఱి,
కొత్తలర్ పూంగుళల్ నప్పిన్నై కొంగైమేల్
వైత్తుక్కిడన్ద మలర్‌మార్ పా! వాయ్ తిరవాయ్!
మైత్తడం కణ్ణినాయ్! నీ ఉన్ మణాళనై
ఎత్తనైపోదుమ్ తుయిలెళ వొట్టాయ్‌కాణ్,
ఎత్తనై యేలుమ్ పిరివాత్త కిల్లాయాల్,
తత్తువమన్రు తగవేలో రెమ్బావాయ్॥

పంతొమ్మిదవ పాట



## తిరుప్పావై

నలుదెసల దీపములు వెలుగుచుండ
దంత నిర్మితమైన ధవళ మంచముపైన
ఎత్తైన ఒత్తైన పట్టుపరుపుపైన
శేషతల్పము పోలు శయ్యపైన
నీలలోచన హృదయాన నిదురించు స్వామి
నీల సుమ కురులతో మునిగినావేమి?
పరవశమ్మున సోలి పలుకవా ఏమి?
కల్కి! కాటుక కంట బంధింతువా ఏమి?
ఒక్క క్షణము మాధవుని వదలవా ఏమి?
సర్వజనులకు స్వామి ఐన వాని
కట్టి ఉంచుట నీకు తగదు గాని
కరుణించి, స్వామి కృప కలుగచేయుమమ్మ!

**భావం:** ఆ గదిలో గుత్తిదీపములు వెలుగుచున్నవి. అందులో దంతకోళ్లు గల మంచము. వేసవిలో చల్లదనము శీతాకాలములో వెచ్చదనము ఇవ్వగల, తెల్లదనము, మెత్తదనము, పరిమళము గల విశాలమైన పడక ఉన్నది. కాటుకను విశాలమైన కనులకు అలంకరించుకొన్న నీలాదేవి పడుకొని యున్నది. ఆమె స్థనములపై, విశాల వక్షము గల కృష్ణుడు తన శరీరమును ఆనించినాడు. ఒక క్షణమైన కృష్ణుని నీ నుండి ఎడ బాటు చేయనా? అది నీ స్వభావమునకు తగదమ్మా! అని నీలాదేవితోను, ఒక మారైనా పలకవా అని కృష్ణునితోను, వెలుపలి గోపికలు అంటున్నారు **ఫలం:** పరమాత్మతత్వం. ❑

## చెలి చిట్కా

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.



# ఈ గింజలతో వెచ్చదనం

ఈ కాలంలో శరీరానికి వెచ్చ దనాన్ని అందించడానికి ఎన్నో జాగ్రత్తలు తీసు కుంటుంటాం కదా! ఆ జాబితాలోకి కొన్ని రకాల గింజలనూ చేర్చేయుండి. వీటిల్లోని ఆరోగ్యకర ఫ్యాట్, ప్రొటీన్లు, ఫైబర్ వంటివి.. ఒంట్లో ఉష్ణోగ్రతను ఉత్పత్తి చేస్తాయుట. ఇంకా బోలెడు ప్రయోజనాలూ ఇస్తాయి.

**నువ్వుల్లో..** జింక్, కాపర్ క్యాల్షియం, విటమిన్లు, మినరల్స్ ఎక్కువ. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఈ కాలంలో జలుబు సహా అనేక ఇబ్బందులను దూరం చేస్తాయి.

**ఊసుపోక:** ఏదైనా తినాలని పిస్తే చియా విత్తనాలు ప్రయత్నించండి. ఆరోగ్యానికి మేలు చేసే న్యూట్రియెంట్లు దీనిలో ఎక్కువ పైగా బరువునీ తగ్గిస్తాయి.



**అవిసెలోనూ** క్యాల్షియం, ఐరన్, ఒమెగా 3 ఫ్యాటీ ఆసిడ్లు ఉంటాయి. ఇవి మధు మేహం, కొన్ని రకాల క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా పనిచేస్తాయి. ❑



**వేరుశెనగ** విత్తనాలు శరీరానికి ఫ్యూయల్‌లా పనిచేస్తాయి. దీనిలో జింక్, ఫైబర్ ప్రొటీన్‌తో పాటు మిన రల్స్ ఎక్కువ. బరువు తగ్గడానికే కాకుండా హృద్రోగాలనూ దూరంగా ఉంచు తాయి.

**బాదంలో** విటమిన్ ఇ, మెగ్నీ షియం, ఫాస్ఫ రస్, మోనో శాచ్చు రేటెడ్ ఫ్యాటీ ఆసిడ్లుఉం టాయి. ఇవి గుండె ఆరోగ్యా నికి మంచిది.

# మనస్సు తెలుసుకోని వ్యవహారించాలి!

అన్నం తిన మన్నా టైమ్‌కు పాలు తాగమన్నా కూడా ఏడుపు వచ్చే స్తుంది. అర్థంపర్థం లేనట్లు అనిపించే వాళ్ల ఏడుపు చూసి పెద్దవాళ్లకు అసహనం, ఆగ్రహం పెరిగిపోతుంది. తల్లితండ్రుల కసుర్లూ, విసుర్లూ ఎక్కువై పోతాయి. ఈ చర్యతో పిల్లలు మానసికంగా మరింత కుంగిపోయేలా చేస్తాయి. దీనికంతా పిల్లల నాడీ వ్యవస్థ మరీ సున్నితంగా మారడమే ప్రధాన కారణం. ఒకసారి చిన్ని చిన్న విషయాలకే అసహనానికి, ఆవేదనకూ గురయ్యే స్థితి ఏర్పడిందీ అంటే, ఆ తర్వాత పుస్తకాల పైకి మనసు పోదు. రోజులు గడుస్తూ, పరీక్షలు దగ్గరయ్యే కొద్దీ పిల్లల్లో ఈ తత్వం పెరిగిపోతుంది. ఆకారణంగా ప్రతి దానికీ వారి మనసు కల్లోలమై, అయిదానికీ కానిదానికీ

ఏ ఒత్తిళ్ల యినా ఎక్కువ కాలం కొనసాగితే మనసు సున్నితంగా మారి పోతుంది. సున్నితంగ మార డం అంటే, ఒకరకంగా చిన్న చిన్న విషయానికే అతిగా స్పందించే స్థితికి చేరుకోవడం. పెద్దవాళ్ల విషయంలోనే ఇలా ఉంటే, ఇక చిన్న పిల్లల పరిస్థితి ఏమిటి? వార్షిక పరీక్షల సమయంలో దాదాపు రెండు మాసాల పాటు పిల్లలు విపరీతమైన ఒత్తిడికి గురికావడం చూసున్నాం. ఆ ఒత్తిళ్లతో సహజంగానే వారి మనసు బాగా సున్నితంగా మారిపోతుంది. ఫలితంగా పిల్లలు చిన్న చిన్న విషయాలకే అతిగా స్పందిస్తుం టారు. ఏ కాస్త కోపగించుకున్నా ఏడుస్తారు.. లేదా అసహనానికి గురవుతుంటారు. ఒక దశలో టైమ్‌కు



కంటతడ పెడుతుంటారు. వాస్తవానికి, ఈ పరిస్థితులు తల్లి దండ్రులకు కూడా పరీక్షల్లాంటివే అందుకే తల్లిదండ్రులు కోపతాపాలకు గురి కాకుండా జాగ్రత్త పడాలి. పరీక్షల వేళ పిల్లల మనసెరిగి వ్యవహరిస్తూ వాళ్లు నిశ్చలంగా ఉండేలా చూడాలి. ❑

# జిడ్డులేని ముఖం కోసం

సౌమ్యమైన సబ్బుతో 4-5 సార్లు కడుక్కోండి. ఒక చెమ్చాడు చౌటమన్ను, చిటికెడు పసుపు కావలసిన నీళ్లతో ముద్దగా నూరండి. దీన్ని ముఖంపైన సమంగా పట్టించండి. 20 నిమిషాల తర్వాత కడిగేయండి.

◗ గోరింటాకు పువ్వులను స్నానం నీటిలో వేసి స్నానం చేస్తే మంచి నిద్ర పట్టుంది. ◗ గోరింటాకులో తెల్లగుగ్గిలం నూనె కలిపి నుదుటికి పట్టిస్తే ఎప్పటి తలపోటు అయినా ఇట్టే పోతుంది. చర్మరోగాలు మాయం చేసే శక్తి గోరింటాకు లో ఉంది. ◗ నిమ్మరసం వల్ల అయిన తెల్లమరకలను, దోసకాయ లేక గుమ్మడి ముక్కల తో




అయినా రుద్దితే పోతాయి. ◗ ఏవైనాసరే కాయ కూరలు కోయ గానే వం డాలి. పళ్లరసాలు పిండగానే తాగాలి.


◗ బిస్కెట్స్ బియ్యం డబ్బాలో ఉంచితే మెత్త పడవు ◗ ఆలుగడ్డలు తొడిమలు తీసి సీసాలో పెట్టి గట్టిగా మూతపెట్టే గారెల మూకుడు నూనెలో కొంచెం ఉప్పు వేస్తే గారెలు నూనె పీల్చవు. ఆలుగడ్డలు మెత్తగా అయితే ఓ అరగంట ఫ్రిజ్‌లో పెట్టే గట్టిగా అవు తాయి. ◗ పచ్చి మిర్చి తొడమలు తీసి సీసాలోపెట్టి గట్టిగా మూత పెడితే పాడవవు. ◗ డైనింగ్ టేబుల్‌మీద పుదీనా ఉంచితే ఈగలు దోమలు రావు. ◗ రాత్రి తులసి ఆకులు వేసి పెట్టిన నీరు పొద్దున పరగడుపున తాగితే మలబద్ధకం ఉండదు. ❑

# సెల్ఫీకేకులు ఆమె ప్రత్యేకం

కేకుల్ని భిన్నంగా తయారుచేస్తూ వాహ్ అనిపించుకుం టున్నవాళ్లు చాలామందే ఉన్నారు. అయితే నటాలీ మారి సైడ్‌సెర్ఫ్ వీళ్లదరిలోనూ మరికాస్త భిన్నం. ఎందుకంటే సెల్ఫీణ కేకులని తయారుచేయడంలో నటాలీని మించిన వాళ్లు లేరు కాబట్టి. ఆమె తయారుచేసిన సెల్ఫీకేకుని, సెల్ఫీని పక్కపక్కన పెడితే ఏది కేకో ఏది కాదో తెల్చుకోవడానికి మనకైతే కొన్ని క్షణాలు పడుతుంది. ఇలా సెల్ఫీకేకుల తయారీతో సోషల్‌మీడియాలో లక్షలాదిమంది అభిమానులని సంపాదించుకంఉటూ శెభాష్ అనిపించుకుంటోంది నటాలీ. ❑



# ముత్యాల ముగ్గు



11 చుక్కలు
6 వచ్చే వరకు
మధ్య చుక్కలు



అడపాల మహాలక్ష్మి
టాటానగర్
బెంగుళూరు



9 చుక్కలు
మధ్య చుక్క
3 వచ్చే వరకు

పి.ఎస్. లక్ష్మి
యూసుఫ్‌గూడ
హైదరాబాద్

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# నేటినుంచి భారత్ శ్రీలంక సిరీస్ షురూ




## వాంఖడే వేదికగా తొలి టి20 మ్యాచ్

**ముంబయి:** స్వదేశంలో శ్రీలంకతోజరిగే టి20 సిరీస్‌తో టీమిండియా కొత్త ఏడాదిలో బిజీ అవుతోంది. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా మంగళ వారం వాంఖడే వేదికగా తొలిమ్యాచ్ ప్రారంభం అవుతోంది. శ్రీలంకతో ఈ మ్యాచ్‌తోనే అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం అవుతోంది. సీనియర్ ఆటగాళ్ల రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్; విరాట్‌కోహ్లీ ఈసిరీస్‌కు దూరంగా ఉండగా హార్ధిక్ పాండ్యా సారథ్యంలో యువజట్టు ఈమ్యాచ్‌బరిలోకి దిగనుంది. టి20 ప్రపంచకప్ 2024కోసం ఈ సిరీస్‌తోనే సన్నాహకాలు మొదలుపెట్టింది. సీనియర్ల గైర్హాజరీలో యువ ఆటగాళ్లకు ఛాన్స్‌లు వస్తున్నాయి.

పర్యటనలో శ్రీలంక భారత్‌తోమొత్తం మూడు టి20లు, మూడు వన్డేలు ఆడుతుంది. వన్డేసిరీస్‌తో రోహిత్,కోహ్లీ, కెఎల్‌రాహుల్‌లు రీఎంట్రీ ఇస్తారు. మూడు టి20ల సిరీస్ మంగళవారంనుంచి ఏడో తేదీవరకూ జరుగుతాయి. పూణెవేదికగా గురువారం ఒకటి, శనివారం రాజ్‌కోట్‌లో మూడోటి20 జరుగుతుంది. రాత్రి ఏడు గంటలకే ప్రారంభం అవుతాయి. ఆ తర్వాత జనవరి 10నుంచి 15 వరకూ మూడు వన్డేలసిరీస్ ఉంటుంది. పదిన గువాహతి, 12నకోల్‌కత్తా ఈడెన్‌గార్డెన్స్, తిరువనంతపురంలో 15న మూడో వన్డేలు జరుగతాయి. వన్డేలు మధ్యాహ్నం 1.30గంటలకే ప్రారంభం అవుతాయి. భారత్‌జట్టులో టి20కి కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా, సూర్యకుమార్‌యాదవ్ వైస్‌గా ఉంటారు. ఇషాన్ కిషన్, రుతురాజ్ గైక్వాడ్, గిల్, దీపక్‌హుడా, రాహుల్‌త్రిపాఠి, సంజుశాంసన్, వాషింగ్టన్‌సుందర్, యుజువేంద్ర చాహల్, లక్షర్‌పటేల్, అర్షదీప్‌సింగ్, హర్షల్‌పటేల్, ఉమ్రాన్‌మాలిక్, శివమ్‌మావి, ముకేష్‌కుమార్‌లుంటారు.

వన్డేటీమ్‌లో రోహిత్‌శర్మ హార్ధిక్ పాండ్యా, శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, శ్రేయస్ అయ్యర్, రాహుల్ ఇషాన్‌కిషన్, సుందర్, చాహల్, కుల్దీప్ అక్షర్‌షమీ, సిరాజ్, ఉమ్రాన్, అర్ష్ దీప్‌సింగ్‌లుంటారు. ఇక శ్రీంక జట్టులో కెప్టెన్‌గా దసున్‌షనక, పాతుమ్‌నిసాంక, అవిష్కఫెర్నాండో, సదీర సమరవిక్రమ, కుశాల్‌మెండిస్, చరిత్ అసలంక, ధనంజయ డిసిల్వా, వనిందు హసరంగా, ఆషేన్ బండార, మహీశ్‌తీక్షణ, జెఫ్రీ వాండర్సే, చమికా కరుణరత్నే, దిల్షాన్ మధుశంక, కసున్ రజిత, నువానీదు ఫెర్నాండో, దునిత్ వెల్లలగే, ప్రమోద్ మధుషన్, లాహిరుకుమార, నువాన్ తుషారలు ఉంటారు. వీరిలో కొందరు టి20లకు మరికొందరు వన్డేలకు ప్రాతినిధ్యం వహిస్తారు.




## వన్డే వరల్డ్‌కప్‌కోసం 20మందితో జాబితా

### ఇప్పటినుంచే కసరత్తు ప్రారంభించిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** గతసిరీస్‌లలో ఆటగాళ్ల ఎంపికలో చోటుచేసుకున్న తప్పిదాలు, లోపాలు పునరావృతం కాకుండా ఈసారి రోజర్‌బిన్నీ నేతృత్వంలోని బిసిసిఐ ఖచ్చితమైన విధానాలను అవలంభిస్తోంది ఈ ఏడాది చివరిలోజరిగే వన్డే వరల్డ్ కప్‌కోసం ఇపుడే ఒక జట్టును ఎంపికచేసింది. మొత్తం 20 మంది ప్రాబబుల్స్‌ను ఎంపికచేసి వారిని వన్డే వరల్డ్‌కప్‌నాటికి సిద్దంగా ఉంచాలనినిర్ణయించింది. ప్రపంచకప్ కోసం ప్రకటించే జట్టు వీరినుంచే ఉంటుందని దాదాపుగా నిర్ధారించింది. వీరికోసం ఐపిఎల్ ఫ్రాంచాయిజీలతో కూడా మాట్లాడి సదరు ఆటగాళ్లవర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ పరంగా కలుగచేసుకోవాలని నిర్ణయించింది. ఇక బిసిసిఐ ఎంపికచేసిన ఆ 20 మందిగురించే ఇపుడు చర్చ జరుగుతోంది. కెప్టెన్ రోహిత్‌శర్మ, వైస్‌కెప్టెన్ హార్ధిక్‌పాండ్యా ఈజట్టులో ఖరారయ్యారు. ఆలాగే ఓపెనర్లుగా ఇషాన్‌కిషన్, బ్యాటకప్‌గా శుభమన్‌గిల్ లేదా శిఖర్‌ధావన్‌ను తీసుకున్నట్లు చెపుతున్నారు. విరాట్‌కోహ్లీతోపాటు మిడిలార్డర్‌కోసం కెఎల్‌రాహుల్, సూర్యకుమార్‌యాదవ్, శ్రేయస్ అయ్యర్, సంజూశాంసన్, రిషబ్ పంత్ లున్నారు. ఆల్‌రౌండర్లకోటాలో రవీంద్రజడేజా, వాషింగ్టన్‌సుందర్‌లు ఎంపికయ్యారు. పేస్‌బౌలింగ్ యూనిట్‌లో జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, భువనేశ్వర్‌కుమార్, అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్‌పై ఫోకస్‌పెట్టారు. స్పిన్నర్లుగా కుల్దీప్‌యాదవ్, యుజ్వేంద్రచాహల్‌ను తీసుకున్నట్లు సమాచారం. వీరిని వన్డే వరల్డ్‌కోసం సిద్ధంచేయాలని, చివరిలో ఆటతీరును బట్టి జట్టునుప్రకటిస్తారని చెపుతున్నారు.

## టీమిండియా హెడ్‌కోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్!



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి క్రికెట్ రంగంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్‌స్థానంలో కొత్త కోచ్‌ను ఎంపికచేయనున్నది. చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మను కూడా తప్పించనున్నది. 2022లో చేదు అనుభవాల నేపథ్యంలో ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. ద్రవిడ్‌స్థానంలో వివిఎస్ లక్ష్మణ్‌ను హెడ్‌కోచ్‌గా నియ మించే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబరులో వన్డేప్రపంచకప్ తర్వాత రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్టు ముగుస్తుంది. ద్రవిడ్ పదవీకాలాన్ని పొడిగించకూడ దని బిసిసిఐ భావిస్తే ఆయన స్థానంలో మాజీక్రికెటర్, ప్రస్తుత ఎన్‌సిఎ డైరెక్టర్ వివిఎస్ లక్ష్మణ్ బాధ్యతలు స్వీకరిస్తారనిఅంచనా. గతంలో కూడా ద్రావిడ్ ఎన్‌సిఎ డైరెక్టర్‌గా ఉంటూనే హెడ్‌కోచ్‌గా వచ్చారు. అదేక్ర మంలో ఇపుడు లక్ష్మణ్‌పేరు పరిశీలనకు వచ్చినట్లు చెపుతున్నారు. ఒకటవ తేదీ జరిగిన సమీక్షకు హెడ్‌కోచ్ ద్రవిడ్, చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మలను పిలవలేదు. 2023 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని భారత క్రికెట్‌కు సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను ఈసమావేశంలో చర్చించారు. ద్రావిడ్ లేనిసమయంలో లక్ష్మణ్ ఇప్ప టికే టీమ్ ఇండియాతో పలుకోచింగ్ అసైన్‌మెంట్లు నిర్వహించారు. ఆసియాకప్ 2022 సమయంలో ద్రవిడ్‌కు కొవిడ్ పాజిటివ్‌గా రావడంతో వివిఎస్ లక్ష్మణ్ కోచ్ బాధ్యతలునిర్వహించారు. ద్రావిడ్‌కోలుకుని జట్టుతో కలవడంతో తర్వాత తిరిగి ఇండియాకు వచ్చేసారు. జింబాబ్వేతోజరిగిన మూడు వన్డేలసిరీస్‌కు పూర్తిస్థాయికోచ్‌గా పనిచేసారు. ఐర్లాండ్‌లోని రెండుమ్యాచ్‌ల టి20 సిరీస్‌లో లక్ష్మణ్ తొలిసారిగా టీమిండియా కోచ్‌గా పనిచేసారు. తర్వాత ఇంగ్లండ్‌తోజరిగిన తొలి టి20కి కూడా ఇన్‌ఛార్జికోచ్‌గా వ్యవహరించారు.

## పంత్‌కు రెస్ట్ ముఖ్యం

### ప్లీజ్ అర్థంచేసుకోండి.. ఫ్యామిలీ విజ్ఞప్తి




**డెహ్రాడూన్:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన భారత క్రికెటర్ రిషబ్‌పంత్ మాక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నసంగతి తెలిసిందే. పంత్‌ను పరామర్శించేందుకుభారీ సంఖ్యలో ఆసుపత్రికి సందర్శకులు వస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, అధికారులు, సినీయాక్టర్లు ఇలా ఒకరితర్వాత మరొకరు ఆసుపత్రికి వస్తున్నారు. సందర్శకుల సమయానికి మించి వస్తున్నారని, దీనివలన పంత్‌కు విశ్రాంతి ఉండటంలేదని కుటుంబసభ్యులు వాపోతున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకూ తిరిగి సాయంత్రం నాలుగునుంచి ఐదు గంటలవరకూ ఆసుపత్రి విజిటింగ్ అవర్స్‌లోనే రావాలని ఒక్కొక్కరుమాత్రమే పేషెంట్‌ను కలవాలని రిషబ్‌పంత్ హైప్రొఫైల్ వ్యక్తి కావడంతో మరిన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని, ప్రస్తుతం పంత్‌కు విశ్రాంతి అవసరమని అందుకు అందరూ సహకరించాలని కుటుంబసభ్యులు విజ్ఞప్తిచేసారు. ఇప్పటికే నటులు అనుపమ్‌ఖర్, అనిల్‌కపూర్, క్రికెటర్ నితీష్‌రాణా, ఖాన్పూర్ ఎమ్మెల్యే ఉమేశ్‌ఖుమార్, స్థానిక అధికారులు ఐసియువార్డులో ఉన్న పంత్‌ను కలిసారు. ఢిల్లీడిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ శామ్‌శర్మ అధ్వర్యంలోని టీమ్ పంత్‌ఖను కలిసిందిజ. ఆదివారం రాత్రే పంత్‌నైసియునుంచి ప్రైవేటువార్డు తరలించినట్లు ఆసుపత్రి ప్రకటించింది.

## అక్తర్ రికార్డు బ్రేక్‌చేస్తా!


### కశ్మీర్ ఎక్స్‌ప్రెస్ పేసర్ ఉమ్రాన్ మాలిక్



**ముంబయి:** రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్‌పేరిట ఉన్న రికార్డును బ్రేక్‌చేస్తానని టీమిండియా యువపేసర్ ఉమ్రాన్‌మాలిక్ అన్నాడు. అత్యంత వేగంతో బంతిని విసిరి అక్తర్‌ను అధిగమిస్తానని ఈ కశ్మీర్‌ఎక్స్‌ప్రెస్ ధీమాగా ఉన్నాడు. వ్యక్తిగత రికార్డులకంటే జట్టుప్రయోజనాలే తనకు మరింత ముఖ్యమని చెప్పాడు. శ్రీలంకతో స్వదేశంలో సిరీస్‌ల నేపథ్యంలో ఉమ్రాన్‌మాలిక్ టి20, వన్డేజట్లకు ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో మాట్లాడిన 23 ఏళ్ల ఫాస్ట్ బైలర్‌కు అక్తర్ రికార్డుగురించి ఎదురయిన ప్రశ్నలపై స్పందించాడు. నాప్రదర్శన అంతా బాగుంటే షోయబ్ అక్తర్‌పేరిట ఉన్న రికార్డు బద్దలు కొడతాను. అయితే రికార్డుగురించి ఆలోచించడంలేదు. జట్టుప్రయోజనాలే నాకు మొదటి ప్రాధాన్యం. దేశం కోసం ఆడటమే. నిజానికి మ్యాచ్ జరుగుతున్న సమయంలో మనమెంతవేగంగా బంతిని విసిరామన్న సంగతి కూడా తెలియదన్నాడు. మ్యాచ్ తర్వాతనే ఈ విషయాలు తెలుస్తాయని సరైన ఏరియాలో బంతి పడుతుందాలేదా అంచనావేసి విసరడం మీదనే నాధ్యాస అంతా ఉంటుందని ఉమ్రాన్ చెప్పాడు. అత్యంత వేగంగా బంతిని విసిరిన రికార్డు పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్‌పేరిట ఉంది. 2003 ప్రపంచకప్ టోర్నీల్లో ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఆతడు గంటకు 161.3 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసాడు. ఇక ఉమ్రాన్‌సాధారణంగా సుమారుగంటకు 150 కిలోమీటర్లకుపైబడిన వేగంతో బంతిని విసరుగుతున్న సంగతి తెలిసిందే.

## భారత్‌లోనే ఆపిల్ మాక్ బుక్స్ తయారీ !

**న్యూఢిల్లీ, జనవరి 2:** ప్రపంచ ప్రఖ్యాత ఐఫోన్ తయారీ చైనా నుంచి ఇండియాకు మారిన విషయం విదితమే. తమిళనాడు కేంద్రంగా ఉత్పత్తికి కసరత్తు జరుగుతున్న వేళ త్వరలోనే మరిన్ని ఆపిల్ ఉత్పత్తులు ఇండియాలో తయారయ్యేలా చూడాలని కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఐటి హార్డ్‌వేర్ కోసం ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం పరిధిని పెంచాలని కేంద్రం యోచిస్తోంది. గతంలో ఉన్న ప్రోత్సహకాలను రూ.7,380 కోట్ల నుంచి దాదాపు రూ.20వేల కోట్లకు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఆపిల్ తన మాక్ బుక్స్, ఐప్యాడ్ తయారీని భారత్ కేంద్రంగా నిర్వహించవచ్చని తెలుస్తోంది.' చైనా ప్లస్ వన్ స్ట్రాటజీ'ని దృష్టిలో పెట్టుకుని భారత్‌లో ఆపిల్ తన తయారీ పర్యావరణ వ్యవస్థను పెంచాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఫాక్స్‌కాన్, విస్ట్రాన్, పెగాట్రాన్ కంపెనీలు ప్రస్తుతం దేశంలో బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఆపిల్‌కు చెందిన మాక్ బుక్స్, ఐప్యాడ్ వంటి ఇతర ఉత్పత్తులను రెండవ దశలో దేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం పిఎల్‌ఐ పథకాన్ని మెరుగుపరచాలని కేంద్ర ఐటి



మంత్రిత్వ శాఖ ఇప్పటికే ప్రతిపాదనను పంపింది. 2021లో స్మార్ట్‌ఫోన్ల కోసం పిఎల్‌ఐ పథకాన్ని నాలుగేళ్ల కాలానికి తీసుకొచ్చిన విషయంవిదితమే. చైనా ఇండియాకు సరిహద్దువివాదాలు ఉన్నాయి. అయితే ఈ క్రమంలో పూర్తిగా ఆపిల్ ఉత్పత్తుల తయారీని ఇండియాకు మార్చడానికి ఇబ్బందులు ఉన్నాయి. ఎందుకంటే తయారీకి అవసరమైన విడిభాగాల కోసం కంపెనీ ఎక్కువగా చైనాపై ఆధారపడి ఉండడమే కారణం. దీనికి తోడు ఆపిల్ ఉత్పత్తుల విక్రయానికి చైనా పెద్ద మార్కెట్లలో ఒకటి కావడంతో టెక్ దిగ్గజానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. పైగా భారత్‌లో చైనా పెట్టుబడులను అనుమతించడం కోసం తనిఖీలను సులభతరం చేయాలని టెక్ కంపెనీలు నిరంతరం ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నాయి.

## నోట్ల రద్దు తర్వాత పెరిగిన నగదు చలామణి

**న్యూఢిల్లీ, జనవరి 2:** దేశంలో చలామణిలో ఉన్న నగదుపై పెద్దనోట్ల రద్దు ఎలాంటి స్పష్టమైన ప్రభావం చూపలేదని ఆర్‌బిఐ గణాంకాల ద్వారా తెలుస్తోంది. 2016, నవంబరు 8న కేంద్ర ప్రభుత్వం అప్పటి రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసిన విషయం విదితమే.



అప్పటి నుంచి డిసెంబరు 23, 2022 నాటికి చలామణిలో ఉన్న నగదు విలువ 83శాతం పెరగడం విశేషం. నోట్ల రద్దు సమయానికి ప్రజల వద్ద చలామణిలో ఉన్న నగదు విలువ రూ.17.7 లక్షల కోట్లు. రద్దు ప్రభావంతో 2017 జనవరి 6 నాటికి అది గణనీయంగా తగ్గి రూ.9 లక్షల కోట్లకు చేరింది. తిరిగి 2022 డిసెంబరు 22 నాటికి ఆ విలువ రూ.32.42 లక్షల కోట్లకు పెరిగింది. 2017 జనవరి 6 నాటితో పోలిస్తే 260 శాతం, 2016 నవంబరు 4తో పోలిస్తే చలామణిలో ఉన్న నగదు విలువ 83శాతం పెరిగింది. రద్దు వెంటనే 2017 జనవరి 6 నాటికి చలామణిలో ఉన్న నగదు విలువ రూ.8,99,700 కోట్ల మేర తగ్గింది. దీంతో బ్యాంకుల్లో ద్రవ్య లభ్యత, 'క్యాష్ రిజర్వ్ రేషియో' 9శాతానికి తగ్గించడం వల్ల వచ్చే నగదుకు సమానంగా పెరిగింది. ఇది రిజర్వ్ ద్యాంకు ద్రవ్య నిర్వహణ కార్యలాపాలకు సవాల్‌గా నిలిచింది. బ్యాంకింగ్ వ్యవస్థలో ఉన్న మిగులు వల్ల తలెత్తే ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడం కోసం ఆర్‌బిఐ రివర్స్ రెపో ఆక్షన్స్ వంటి ద్రవ్య సర్దుబాటు సదుపాయాలను అమలుచేసింది. 2016 నుంచి ఒక్క నోట్లు రద్దయిన ఆ సంవత్సరం తప్ప చలామణిలో ఉన్న నగదు విలువ యేటా పెరుగుతూనే ఉంది. 2016లో సిఐసి 20.18 శాతం తగ్గి రూ.13.10 లక్షల కోట్లకు చేరింది. 2017లో 37.67 శాతం పెరిగి రూ.18.03 లక్షల కోట్లుగా నమోదైంది. అది 2019 చివరి నాటికి రూ.24.20 లక్షల కోట్లకు పెరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సుప్రీం కోర్టు సోమవారం సమర్థించిన విషయం విదితమే. ఐదుగురు సభ్యుల ధర్మాసనం 4:1 మెజార్టీతో ఈ తీర్పును వెలువరించింది.

## కొత్త యేడాదిలో లాభాల బోణి

**ముంబై, జనవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు కొత్త సంవత్సరంలో తొలి ట్రేడింగ్ సెషన్‌ను లాభాలతో ముగించాయి.



ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు ఇంట్రాడేలో గరిష్టానికి చేరుకున్నాయి. మెటల్, మౌలిక రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు జిఎస్‌టి వసూళ్ల పెరగడం, 2022లో వాహనవిక్రయాలు రికార్డుస్థాయికి చేరడం, అదేవిధంగా పిఎంఐ 13 నెలల గరిష్టానికి చేరడం వంటి అంశాలు కూడా మార్కెట్లకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 327.05 పాయింట్లు పెరిగి 61,167.79 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 92.15 పాయింట్లు పెరిగి 18,197.45 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకం రూపాయి విలువ రూ.82.75 వద్ద స్థిరపడింది. టాటాస్టీల్, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టైటాన్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, నెస్లే ఇండియా, హిందుస్థాన్‌యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా స్టీల్ షేర్లు సోమారం 5.73శాతం పెరిగి 119.10 రూపాయల వద్ద నిలిచింది. వార్షిక ప్రాతిపదికన 2022లో టాటా మోటార్స్ విక్రయాల్లో 10 శాతం వృద్ధి నమోదైంది. ఈ నేపథ్యంలో సంస్థ షేర్లు లాభపడ్డాయి.

## పెరిగిన యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, జనవరి 2:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ)లావాదేవీలు గత నెల రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. 2022 యేడాదికి చివరి డిసెంబర్ నెలలో మొత్తం 782 కోట్ల లావాదేవీలు జరిగాయని, వాటి విలువ రూ.12.82 లక్షల కోట్లుగా ఉన్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఒక ప్రకటనలో వెల్లడించింది. అంతకుముందు నవంబర్ కంటే గత నెల లావాదేవీలు 7.12 శాతం, విలువపరంగా 7.73శాతం పెరిగాయని ఎన్‌పిసిఐ తెలిపింది. వార్షిక ప్రాతిపదికన లావాదేవీల సంఖ్యలో 71శాతం, విలువ 55శాతం పెరిగింది. గతరెండేళ్ల నుంచి యుపిఐ లావాదేవీలు గణనీయంగా పెరుగుతున్నాయి. కరోనా మహమ్మారి కారణంగా మధ్యలో కొన్ని నెలలు మినహాయిస్తే




ప్రతినెలా వృద్ధి నమోదవుతూనే ఉంది. 2022 కేలండర్ యేడాదిలో మొత్తం 7,400 కోట్ల యుపిఐ లావాదేవీలు జరగ్గా, వాటి విలువ రూ.125.94 లక్షల కోట్లని ఎన్‌పిసిఐ పేర్కొంది. అంతకుముందు 2021లో 3800 కోట్ల లావాదేవీలు నమోదవగా, విలువపరంగా రూ.71.54 లక్షల కోట్లు. అంటే ఒక యేడాది యుపిఐ లావాదేవీలు 90శాతానికిపైగా పెరిగాయి. విలువపరంగా 76శాతం పెరగడం విశేషం.

## ఝున్‌ఝున్‌వాలా షేర్లు రికార్డుల మోత

**ముంబై, జనవరి 2:** దివంగత ప్రఖ్యాత ఇన్వెస్టర్ల రాకేష్ ఝున్‌ఝున్‌వాలా షేర్లు ఆయన లేకున్నా సంచలనాలను సృష్టిస్తూనే ఉన్నాయి. గడచిన కొన్ని త్రైమాసికాలుగా దేశంలోని ప్రభుత్వ బ్యాంకులు మంచి లాభాలను ఆర్జించాయి దీంతో వాటా షేర్లు విలువ పెరిగి ఇన్వెస్టర్లకు సంపదను అందించాయి. ఈ క్రమంలోనే కెనరా బ్యాంకు కూడా మంచి రాబడులను అందించింది. 6 నెలలుగా 80శాతం పెరిగిన స్టాక్ సోమవారం సరికొత్త గరిష్టానికి చేరి దాదాపు 2శాతం పెరిగి రూ.340.40కి చేరింది. కెనరా బ్యాంకు షేర్లు దాదాపు 5యేళ్ల గరిష్టానికి చేరింది. ప్రస్తుతం బ్యాంకు యేడాది కనిష్ట ధర రూ.171.75వద్ద ఉంది. కెనరా



బ్యాంకు షేర్లు రానున్న కాలంలో రూ.380 వరకు పెరగవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. రూ.315 స్థాయి షేర్ల కొనుగోలుకు ఉత్తమమైనదని వారు అభిప్రాయపడుతున్నారు. స్టాక్ ధర రూ.370-380 స్థాయికి వెల్లడవచ్చని జిసిఎల్ సెక్యూరిటీస్‌కు చెందిన రవిసింఘాల్ తెలిపారు. ఇది మార్చి 2023 చివరి నాటికి ఇన్వెస్టర్లకు రెండంకెల రాబడిని అందించగలదని ఆయన అన్నారు. పైగా రూ.297 ను స్టాప్ లాస్‌గా ఉంచుకోవాలని సూచించారు. జులై-సెప్టెంబరు 2022 త్రైమాసికానికి సంబంధించిన షేర్‌హోల్డింగ్ సరళి ప్రకారం, వెటరన్ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా కెనరా బ్యాంకులో 2,68,47,400 షేర్లు లేదా 1.48శాతం వాటాను కలిగి ఉన్నారు. అక్టోబరు-డిసెంబరు 2022 త్రైమాసికానికి సంబంధించి కెనరా బ్యాంకు షేర్ హోల్డింగ్ విధానం ఇంకా రాలేదు.

## వాణిజ్యం

### 13 నెలల గరిష్టానికి తయారీ రంగం

**న్యూఢిల్లీ, జనవరి 2:** డిసెంబరులో తయారీ రంగ కార్యకలాపాలు 13నెలల గరిష్టానికి చేరాయి. అధిక గిరాకీ, కొత్త వ్యాపారాల రాక అందుకు దోహదం చేసినట్లు ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా నెలవారీ నివేదికలో తెలిపింది. తయారీ కార్యకలాపాలను సూచించే పిఎంఐ సూచి గత నెలలో 57.8గా నమోదైంది. క్రితం నెల ఇది 55.7 శాతంగా ఉంది. గత రెండేళ్ల వ్యాపార కార్యకలాపాలు గణనీయంగా పుంజు కున్నాయని తెలిపింది. పిఎంఐ సూచి 50 కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగా, అంతకంటే తక్కువగా నమో దైతే క్షీణత కింత పరిగణిస్తారు. 2022ని ఆశాజన కంగా ప్రారంభించిన తయారీ రంగం ఏడాదంతా బల మైన ఫలితాలను కనబర్చింది. 2021 నవంబరు నుంచి ప్రారంభమైన తయారీ కార్యకలాపాల విస్తరణ సంవత్సరం పొడవునా కొనసాగించి అంతే బలంగా యేడాదిని ముగించింది అని ఎస్‌అండ్‌పి ప్రతినిధి తెలిపారు. డిసెంబరులోనూ తయారీరంగంలో ఉద్యోగ నియామకాలు పెరిగాయని పేర్కొన్నారు. ఉత్పత్తిని పెంచిన కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. గిరాకీ పుంజకోవడంతో విక్రయాలు కూడా పెరిగాయని తెలిపారు.

### 11వేల కోట్ల ఎఫ్‌పిఐ పెట్టుబడులు

**ముంబై, జనవరి 2:** మరోసారి అంతర్జాతీయంగా కరోనా ఆందోళనలు మొదలవడంతో విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు సానుకూలంగా మారుతున్నారు. దీంతో గతేడాది డిసెంబరు నెలలో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు రూ.11,119కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. ఇది వరుసగా రెండవనెల ఎఫ్‌పిఐల సానుకూల పెట్టుబడులు నమోదయ్యాయని గణాంకాలు పేర్కొన్నాయి. స్టాక్ మార్కెట్లు ఒత్తిడిలో ఉండడం, అంతర్జాతీయ మరోసారి కరోనా భయాలు ఉన్నప్పటికీ ఎఫ్‌పిఐలు భారీ మార్కెట్లపైవిశ్వాసాన్ని కొనసాగించారని మార్నింగ్ స్టార్ ఇండియా రీ సెర్చ్ మేనేజర్ హిమాన్షు శ్రీవాస్తవ అన్నారు. ఇదే సమయంలో భారత మార్కెట్లు జీవితకాల గరిష్టాలను తాకడంతో చాలా మంది ఇన్వెస్టరులన లాభాల స్వీకరణకు మొగ్గుచూపారని, దాని వల్ల పెట్టుబడులు తగ్గాయని హిమాన్షు అభిప్రాయపడ్డారు. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, 2022 యేడాది మొత్తం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ముడి చమురు ధరలు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల వడ్డీరేట్ల పెంపు వంటి పరిణామాల మధ్య ఎఫ్‌పిఐలు భారత ఈక్విటీ మార్కెట్లలో రూ.1.21 లక్షల కోట్ల విలువైన నిధులను వెనక్కి తీసుకెళ్లారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.